





www.voodayam.com

Estd :1999

# వుదయం

శనివారం, నవంబర్ 29 , 2025 | గుంటూరు | సంపుటి : 12 | సంచిక : 279 | వెల : రూ. 3.00 | పేజీలు : 12 | VOODAYAM TELUGU DAILY

/VOODAYAM   Simultaneously published from Guntur, Hyderabad, Adilabad, Khammam, Karimnagar & Warangal







## అమరావతిలో బ్యాంకుల కార్యాలయాల నిర్మాణాలకు శంకుస్థాపన

వుదయం, గుంటూరు



అమరావతిలో 25 బ్యాంకులు, ప్రభుత్వరంగ సంస్థల ప్రధాన కార్యాలయాల నిర్మాణానికి కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ శంకుస్థాపన చేశారు. కార్యక్రమానికి ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉపముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్, మంత్రులు లోకేశ్, నారాయణ హాజరయ్యారు. రాజధాని సీడ్ యాక్సెస్ రహదారి పక్కన సీఆర్డీఏ ప్రాజెక్ట్ కార్యాలయం వద్ద మొదటి బ్లాక్‌లో ఈ కార్యక్రమం నిర్వహించారు. రాజధాని రైతులు, వ్యవసాయ కూలీలు, మహిళలు, స్థానికులు పాల్గొన్నారు.

## శ్రీలంకలో వరదల బీభత్సం

### 56 మంది మృతి



**కొలంబో:** శ్రీలంకలోని పలు ప్రాంతాల్లో గత కొన్నిరోజులుగా భారీ వర్షాలు కురుస్తున్నాయి. దిత్వా తుపాను కారణంగా ఆకస్మిక వరదలు , కొండచరియలు విరిగిపడడంతో 56 మంది మరణించినట్లు ప్రభుత్వ విపత్తు నిర్వహణ కేంద్రం అధికారులు వెల్లడించారు. మరో 21 మంది గల్లంతయినట్లు తెలిపారు. వరద ధాటికి 600కి పైగా ఇళ్లు, పాఠశాలలు దెబ్బతిన్నాయి. పలు వంతెనలు కొట్టుకుపోయాయి. అనేక రహదారులు, పొలాలు జల దిగ్బంధమయ్యాయి.

వరదల్లో గల్లంతైన వారికోసం ముమ్మర గాలింపు చర్యలు చేపట్టారు. శిథిలాల కింద చిక్కుకున్న వారిని వెలికితీసేందుకు ఆపరేషన్ కొనసాగుతున్నట్లు అధికారులు వెల్లడించారు. దేశంలోని అనేక నగరాలు వరదలో చిక్కుకుపోవడంతో శ్రీలంక ప్రభుత్వం అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలను మూసివేసింది. రైలు సర్వీసులు నిలిపివేసింది. వరద ప్రభావిత ప్రాంతాల్లో భద్రతా బలగాలు, విపత్తు నిర్వహణ బృందాలు సహాయక చర్యలు చేపట్టాయి. దేశంలోని మరిన్ని ప్రాంతాలకు భారీ వర్ష ముప్పు ఉన్నట్లు స్థానిక వాతావరణ విభాగం హెచ్చరికలు జారీ చేసింది.

## నకిలీ మద్యం కేసులో మూడో రోజు కస్టడీకి జోగి రమేశ్ సోదరులు

వుదయం, విజయవాడ

నకిలీ మద్యం కేసులో నిందితులైన మాజీ మంత్రి జోగి రమేష్, ఆయన సోదరుడు రామును ఎక్సైజ్ అధికారులు మూడో రోజు కస్టడీకి తీసుకున్నారు. వైద్య పరీక్షల అనంతరం విజయవాడ గురునానక్ కాలనీలోని ఎక్సైజ్ కార్యాలయంలో నిందితులను ప్రశ్నించనున్నారు. సాయంత్రం వరకు విచారణ కొనసాగే అవకాశం ఉంది. ప్రస్తుతం వీరిద్దరూ విజయవాడ జిల్లా జైలులో రిమాండ్ ఖైదీలుగా ఉన్నారు. నకిలీ మద్యం కేసులో ప్రధాన నిందితులు జనార్థన్‌రావు, జగన్మోహన్‌రావు సోదరులకు జోగి సోదరులు అండగా ఉండి సహాయసహకారాలు అందించినట్లు ఆరోపణలు ఉన్నాయి. దీనికి సంబంధించిన ప్రాథమిక ఆధారాలను కూడా ఎక్సైజ్‌శాఖ అధికారులు సేకరించారు. ఈ క్రమంలోనే వారిద్దర్నీ ఇటీవల అరెస్టు చేశారు.

## లొంగిపోయే వరకు సంయమనం పాటించాలి

**జనవరి 1న ఆయుధాలు విడిచి లొంగిపోతాం: మావోయిస్టులు**

**మావోయిస్టు అగ్రనేతలు మల్లోజుల, ఆశన్న లొంగుబాటు, హిడ్మా ఎన్‌కౌంటర్‌తో పార్టీ బలహీనం 2026 జనవరి 1న సాయుధ పోరాటాన్ని విరమించుకుంటున్నాం**

**యుధాలు అప్పగించి ప్రభుత్వ పునరావాసాన్ని అంగీకరిస్తామని కీలక ప్రకటన**

**తమకు సహకరించే రాష్ట్రంలో లొంగిపోవడానికి సిద్ధం**

**అందరూ లొంగిపోయే వరకు మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాల ప్రభుత్వాలు సంయమనం పాటించాలి**

వుదయం, భద్రాచలం



మావోయిస్టులు కీలక ప్రకటన చేశారు. ఎంఎంసీ(మహారాష్ట్ర – మధ్యప్రదేశ్ – ఛత్తీస్‌గఢ్) జోన్ ప్రతినిధి అనంత్ పేరుతో లేఖను విడుదల చేశారు. జనవరి 1న ఆయుధాలను విడిచి లొంగిపోతామని అందులో పేర్కొన్నారు. ఒక్కొక్కరు బదులుగా అందరం ఒకేసారి లొంగిపోతామని తెలిపారు. మావోయిస్టు అగ్రనేతలు మల్లోజుల, ఆశన్న లొంగుబాటు, హిడ్మా ఎన్‌కౌంటర్‌తో పార్టీ బలహీనమైందని పేర్కొన్నారు. మిగతావారు లొంగిపోవాలన్న కేంద్రం విజ్ఞప్తితో ఈ నిర్ణయం తీసుకున్నట్లు వివరించారు. 2026 జనవరి 1న సాయుధ పోరాటాన్ని విరమించుకుంటామన్నారు. ఆయుధాలు అప్పగించి ప్రభుత్వ పునరావాసాన్ని అంగీకరిస్తామని చెప్పారు. తమకు సహకరించే రాష్ట్రంలో లొంగిపోవడానికి సిద్ధమని పేర్కొన్నారు. అందరూ లొంగిపోయే వరకు మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాల ప్రభుత్వాలు సంయమనం పాటించాలని కోరారు. జనజీవన స్రవంతిలో కలిసేందుకు తమకు కొంత సమయం కావాలని గతవారం మావోయిస్టులు లేఖ రాసిన సంగతి తెలిసిందే.

## భారతదేశం గర్వపడేలా అమరావతి

**దేశం గర్వపడేలా రూపుదిద్దుకోవడం ఖాయం: చంద్రబాబు**

**ప్రపంచంలోనే స్ఫూర్తిదాయక ల్యాండ్‌పూలింగ్ జరిగిన ఏకైక ప్రాంతం అమరావతి**

**నిర్మలా సీతారామన్. రాజధాని నిర్మాణానికి మాకంటే వేగంగా రూ.15వేల కోట్ల నిధులిచ్చారు**

**నిర్మలాసీతారామన్ చాలా త్వరగా నిర్ణయాలు తీసుకుంటారంటూ ప్రశంస**

**ఏడు జాతీయ రహదారులు అమరావతికి అనుసంధానం**

వుదయం, అమరావతి



రాజధాని నిర్మాణానికి రైతులు స్వచ్ఛందంగా ముందుకొచ్చారని సీఎం చంద్రబాబు అన్నారు. 34 వేల ఎకరాలు ఇచ్చిన రైతులకు మనస్ఫూర్తిగా ధన్యవాదాలు తెలిపారు. అమరావతిలో 15 బ్యాంకులకు, ప్రభుత్వరంగ సంస్థల ప్రధాన కార్యాలయాల నిర్మాణానికి కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ శంకుస్థాపన చేశారు. అనంతరం ఏర్పాటుచేసిన సమావేశంలో చంద్రబాబు మాట్లాడారు. ప్రపంచంలోనే స్ఫూర్తిదాయక ల్యాండ్‌పూలింగ్ జరిగిన ఏకైక ప్రాంతం అమరావతి అని అన్నారు.'' ప్రధాని మోదీ రాజధాని పనులను పునఃప్రారంభం చేశారు. 2028 మార్చి నాటికి పూర్తయ్యేలా అమరావతి పనులు వేగంగా జరుగుతున్నాయి. అందుకు ముఖ్య కారణం నిర్మలా సీతారామన్. రాజధాని నిర్మాణానికి మాకంటే వేగంగా రూ.15వేల కోట్ల నిధులిచ్చారు. రూ.1,334 కోట్లతో వివిధ బ్యాంకులు, బీమా సంస్థల భవనాలకు శంకుస్థాపనలు జరిగాయి. ఒకేచోట అన్ని కార్యాలయాలు ఏర్పాటుచేయడం ముఖ్యమైన అంశం. దీనివల్ల 6,576 మందికి ఉపాధి అవకాశాలు వస్తాయి. నిర్మలాసీతారామన్ చాలా త్వరగా నిర్ణయాలు తీసుకుంటారు. జీఎస్టీ సంస్కరణలు గేమ్‌ఛేంజర్‌గా మారాయి. సూపర్ జీఎస్టీ సంస్కరణలతో ఆర్థిక వృద్ధి జరిగేందుకు సీతారామన్ ఎంతో కృషి చేశారు. అమరావతి పనులు ఊపందుకున్న సమయంలో ప్రభుత్వం పడిపోయింది. వైకాపా ఐదేళ్ల పాలనలో రాష్ట్రంలో విధ్వంసం జరిగింది. వెంటిలేటర్‌పై ఉన్న రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను బయటకు తీసుకొచ్చిన ఘనత కేంద్రానిదే. రాష్ట్ర ఆర్థికస్థితి ఇంకా ఎంతో కోలుకోవాల్సి ఉంది. అందుకు అనుగుణంగా వివిధ రంగాల్లో పెట్టుబడులు ఆకర్షిస్తున్నాం. అమరావతిని నెక్స్ట్ లెవల్‌కు తీసుకెళ్లేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నాం. భారతదేశం గర్వపడేలా అమరావతి రూపుదిద్దుకోవడం ఖాయం. సాంకేతికతను అందిపుచ్చుకునే హబ్‌గా అమరావతి తయారవుతుంది. దేశాన్ని అగ్రస్థానంలో నిలబెట్టే ప్రక్రియలో ఏపీ కీలక పాత్ర పోషిస్తుంది. ఏడు జాతీయ రహదారులు అమరావతికి అనుసంధానమవుతాయి'' అని చంద్రబాబు అన్నారు.

### రైతుల నమ్మకమే రాజధాని

**నిర్మాణానికి పునాది : పవన్ కల్యాణ్**



రాష్ట్రాభివృద్ధికి కేంద్రం ఎంతగానో సహకరిస్తోందని ఏపీ ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ అన్నారు. కూటమి ప్రభుత్వం జవాబుదారీతనంతో పని చేస్తోందన్నారు. బ్యాంకులన్నీ ఒకేచోట ఉండటం వల్ల వ్యాపార లావాదేవీలు, ఆర్థిక కార్యకలాపాలు పెద్దఎత్తున జరుగుతాయన్నారు. ''రైతుల నమ్మకమే రాజధాని నిర్మాణానికి పునాది. ఇవాళ పునాదులు పడింది భవనాలకే కాదు. ఏపీ భవిష్యత్‌కు పడిన పునాదులు'' అని పవన్ అన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా అమరావతిలో సైంటిఫిక్ ప్లానిటోరియం ఏర్పాటుకు ఐబీవీ-సీఆర్డీఏ మధ్య అవగాహన ఒప్పందం కుదిరింది. కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్, సీఎం చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ సమక్షంలో ఈ ఒప్పందం కుదుర్చుకున్నారు.

## తహసీల్దార్ కార్యాలయంలో తారా స్థాయికి చేరిన వర్గ విభేదాలు..!?

వర్గ విభేదాలతో అస్తవ్యస్తంగా మారిన కార్యాలయం...!?

అధికారులు, సిబ్బంది వ్యవహార శైలిపై పెదవి విరుస్తున్న ప్రజానీకం

2

## రైతులది పెద్ద త్యాగమే

**నూతన రాజధాని నిర్మాణం అంటే సామాన్యమైన విషయం కాదు**

**కేంద్రమంత్రి నిర్మలా సీతారామన్**

వుదయం, అమరావతి



రాజధాని నిర్మాణ పనులు మళ్లీ ప్రారంభించడం ఒక యజ్ఞం లాంటిదని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలాసీతారామన్ అన్నారు. ఒక ప్రణాళిక ప్రకారం నూతన రాజధాని నిర్మాణం అంటే సామాన్యం కాదని తెలిపారు. అమరావతిలో 15 బ్యాంకులు, బీమా సంస్థల ప్రధాన కార్యాలయాల నిర్మాణాలకు మంత్రి శంకుస్థాపనలు చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ.. ఒకేచోట ప్రభుత్వరంగ బ్యాంకులు, బీమా కంపెనీలు ఉండటం చాలా అరుదు అని చెప్పారు. భవిష్యత్‌లో రాజధాని నిర్మాణమంటే అమరావతిని స్ఫూర్తిగా తీసుకుంటారని అన్నారు.'' అమరావతి రాజధాని నిర్మాణ పనులు వేగం అందుకున్నాయి. రాజధాని నిర్మాణానికి భూములిచ్చి రైతులు పెద్ద త్యాగం చేశారు. అలాంటి వారికి సమస్యలు రాకుండా సేవలందించడం బ్యాంకుల ప్రథమ బాధ్యత. రైతుల పంట రవాణాకు ప్రత్యేక రైళ్లు వెళ్తున్నాయి. మహారాష్ట్ర నుంచి అరటికాయలు, తమిళనాడు నుంచి కొబ్బరి రవాణా అవుతున్నాయి. కూరగాయలు, పండ్లకు ఏపీని హబ్‌గా చేసి, ఉత్పత్తుల రవాణాకు సీఎం ఆలోచిస్తున్నారు. అందుకు బ్యాంకులు సహకరించాలి. ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ల ఏర్పాటుకు బ్యాంకర్లు తోడ్పాటు ఇవ్వాలి. అమరావతి నిర్మాణాన్ని భుజాలపై మోస్తున్న సీఎంను చూసి అంతా గర్వపడాలి. అనుకున్నట్లే అమరావతి అభివృద్ధి చెందాలని ఆకాంక్షిస్తున్నా.'' అని నిర్మలా సీతారామన్ అన్నారు.

## అసలు తెరవెనక ఏం జరిగింది ?

**పరకామణి కేసు విచారణకు హాజరైన వైవీ సుబ్బారెడ్డి**

**తెరవెనక ఏం జరిగిందనే కోణంలో సీఐడీ అధికారుల విచారణ**

**కేసు డాక్యుమెంట్స్‌ను అధికారులు ఆఫీస్‌కు తెప్పించుకున్న అధికారులు**

వుదయం, విజయవాడ



తితిదే పరకామణి కేసులో రాజ్యసభ సభ్యుడు, తితిదే మాజీ ఛైర్మన్ వైవీ సుబ్బారెడ్డి విచారణకు హాజరయ్యారు. విజయవాడలోని సీఐడీ కార్యాలయంలో అడిషనల్ డీజీ అయ్యన్నార్ ఆయన్ను ప్రశ్నిస్తున్నారు. కేసు డాక్యుమెంట్స్‌ను అధికారులు ఆఫీస్‌కు తెప్పించుకున్నారు. ఇటీవల ధర్మారెడ్డి, నరసింహ కిషోర్‌ను సీఐడీ అధికారులు విచారించారు. తితిదే పరకామణిలో విధులు నిర్వహిస్తున్న సీవీ రవికుమార్ పెద్దఎత్తున డాలర్లు, బంగారం అపహరించారంటూ అప్పట్లో ఏవీఎస్‌ఓగా పనిచేసిన సతీష్‌కుమార్ 2023 ఏప్రిల్ 29న తిరుమల ఒకటో పట్టణ పోలీసులకు ఫిర్యాదుచేశారు. ఆ కేసులో మే 30న అభియోగపత్రం దాఖలు చేశారు. అనంతరం మూడున్నర నెలలకే సెప్టెంబరు 9న రవికుమార్‌తో లోక్ అదాలత్‌లో చోరీ కేసు రాజీ చేసుకున్నారు. ఈ క్రమంలో రవికుమార్ తన ఆస్తుల్లో ఏడు ఆస్తులను తితిదేకు గిఫ్ట్‌డీడ్‌గా ఇవ్వగా.. వైవీ సుబ్బారెడ్డి ఛైర్మన్‌గా, ధర్మారెడ్డి ఈవోగా ఉన్నప్పుడు పాలకమండలి వాటిని తీసుకుంది. దీనికి తెరవెనక ఏం జరిగిందనే కోణంలో సీఐడీ అధికారులు ప్రధానంగా విచారిస్తున్నారు.

## సాక్షులను బెదిరించారు

- జంట హత్యల కేసులో పిన్నెల్లి సోదరులకు సుప్రీం కోర్టులో ఎదురుదెబ్బ
- దాఖలు చేసిన రెండు పిటిషన్లను కొట్టివేసిన కోర్టు
- విచారణకు సహకరించాలని సుప్రీం కోర్టు చెప్పినా.. సహకరించలేదు
- సాక్షులను బెదిరించారని పేర్కొన్న కోర్టు

వుదయం, ఢిల్లీ



పల్నాడు జంట హత్యల కేసులో వైకాపా మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి సోదరులకు సుప్రీం కోర్టులో ఎదురుదెబ్బ తగిలింది. వారు దాఖలు చేసిన రెండు పిటిషన్లను కొట్టివేసింది. అంతేకాకుండా మధ్యంతర బెయిల్‌ను మంజూరు చేస్తూ గతంలో ఇచ్చిన ఉత్తర్వులను అత్యున్నత న్యాయస్థానం రద్దు చేసింది. ఈ మేరకు జస్టిస్ విక్రమ్‌నాథ్, జస్టిస్ సందీప్ మెహతా ఆదేశాలు జారీ చేశారు. హత్య కేసులో పిన్నెల్లి సోదరులకు ముందస్తు బెయిల్‌కు అర్హత లేదని జస్టిస్ సందీప్ మెహతా ఈ సందర్భంగా వ్యాఖ్యానించారు. విచారణకు సహకరించాలని సుప్రీం కోర్టు చెప్పినా, సహకరించలేదని, సాక్షులను బెదిరించారని, సాక్ష్యాలను ట్యాంపరింగ్ చేసే ప్రయత్నం చేశారని రాష్ట్ర ప్రభుత్వం తరఫు న్యాయవాదులు కోర్టుకు వివరించారు. వాదనలు విన్న ధర్మాసనం వారిని వెంటనే అరెస్టు చేసేందుకు ఎలాంటి అనుమతులు అవసరం లేదని వ్యాఖ్యానించింది. లొంగిపోవడానికి 2 వారాలు సమయమివ్వాలని పిన్నెల్లి తరఫు న్యాయవాదులు కోర్టుకు విజ్ఞప్తి చేశారు. ఈ క్రమంలో ముందస్తు బెయిల్ విషయంలో సమయం ఎలా ఇస్తారని జస్టిస్ సందీప్ మెహతా వ్యాఖ్యానించారు. మరోవైపు కేసు దర్యాప్తులో పోలీసుల నుంచి నిందితులకు పూర్తి సహకారం అందుతోందని ధర్మాసనం అభిప్రాయపడింది. సెక్షన్ 161 కింద నమోదు చేసిన డాక్యుమెంట్లు నిందితులకు ఎలా అందాయని ధర్మాసనం ప్రభుత్వాన్ని ప్రశ్నించింది. ఈ వ్యవహారంలో కస్టోడియల్ దర్యాప్తు తప్పనిసరి అని పేర్కొంది.

## 2026 జనవరిలో ఫ్లెమింగో ఫెస్టివల్

**విజయవంత నిర్వహణకు ఏర్పాట్లు తక్షణం ప్రారంభించాలి**

**అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలి**

**అధికారులకు జిల్లా కలెక్టర్ డా ఎస్ వెంకటేశ్వర్ ఆదేశాలు**

**తిరుపతి, వుదయంప్రతినిధి:**

తిరుపతి జిల్లా పులికాట్ సరస్సు పరిసర ప్రాంతాల్లో ప్రతి సంవత్సరం జరుగుతున్న ఫ్లెమింగ్ ఫెస్టివల్ నేపథ్యంలో 2026 జనవరిలో నిర్వహించబోయే ఫ్లెమింగ్ ఫెస్టివల్‌ను మరింత శాస్త్రబద్ధంగా, ప్రణాళికాబద్ధంగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ డా ఎస్ వెంకటేశ్వర్ తెలిపారు. ఫ్లెమింగో ఫెస్టివల్‌కు సంబంధించిన మైక్రో ప్లాన్ సిద్ధం చేయడం, తేదీలు ఖరారు చేయడం, కార్యక్రమాలు, పర్యాటక సదుపాయాలు, వేదికల ప్రణాళిక, పులికాట్-నేలపట్టు ప్రాంతాల్లో ఏర్పాట్లుపై దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఫ్లెమింగో ఫెస్టివల్‌ను రాష్ట్రంలోని ముఖ్య పర్యాటక ఉత్సవంగా నిలబెట్టే విధంగా సంబంధిత విభాగాలు సమన్వయంతో పనిచేయాలని, అన్ని శాఖలు తమ కార్యాచరణ ప్రణాళికలను సిద్ధం చేసి వెంటనే సమర్పించాలని సూచించారు. అలాగే ఫెస్టివల్ ప్రచారార్థం ప్రోమోషనల్ వీడియో/టీజర్ రూపొందించాలని కూడా సూచించారు. ఫ్లెమింగ్ ఫెస్టివల్–2026ను విజయవంతంగా నిర్వహించేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ సూచించారు. తిరుపతి కలెక్టరేట్‌లో జిల్లా కలెక్టర్ మరియు ఛైర్మన్, జిల్లా పర్యాటక మండలి అధ్యక్షతన ఫ్లెమింగో ఫెస్టివల్–2026 నిర్వహణపై ఫారెస్ట్ మరియు జూ క్యూరేటర్ సెల్వం, పర్యాటక శాఖ రీజనల్ డైరెక్టర్ డా.రమణ ప్రసాద్, సూళ్లూరుపేట ఆర్డీఓ కిరణ్మయి, జిల్లా అటవీ శాఖ అధికారి సాయిబాబా, సూళ్లూరుపేట డివిజన్ అటవీ శాఖ అధికారి హారిక, సంబంధిత అధికారులతో ఫ్లెమింగ్ ఫెస్టివల్ నిర్వహణపై జిల్లా పర్యాటక మండలి సమీక్షా సమావేశం జరిగింది. ఈ సమావేశానికి జిల్లా పర్యాటక శాఖ అధికారి జనార్దన్ రెడ్డి, డ్వామా పీడీ శ్రీనివాసప్రసాద్, సంబంధిత మండలాల తాహసీల్దారులు మున్సిపాలిటీ, రెవెన్యూ, వ్యవసాయ, ఫిషరీస్, డీఆర్డీఏ తదితర శాఖల అధికారులు హాజరయ్యారు.



## ఢిల్లీ పేలుడు కేసులో జాతీయ దర్యాప్తు ముమ్మరం

- ఢిల్లీ పేలుడు ఉగ్ర కుట్ర సీన్ రీక్రియేషన్.. అల్–ఫలాకు డాక్టర్ షాహిన్
- గ్రనెట్‌వర్క్‌తో మరికొందరు వైద్యులకు కూడా సంబంధాలు ఉండే అవకాశం?



**న్యూఢిల్లీ:** ఢిల్లీ పేలుడు కేసులో జాతీయ దర్యాప్తు సంస్థ తన దర్యాప్తును ముమ్మరం చేసింది. ఫరీదాబాద్ ఉగ్ర కుట్రలో భాగస్వామి అయిన డాక్టర్ షాహిన్‌ను జాతీయ దర్యాప్తు సంస్థ అధికారులు సీన్ రీక్రియేషన్ కోసం నిందితులతో సంబంధమున్న అల్–ఫలా విశ్వవిద్యాలయానికి తీసుకువెళ్లారు. ఉగ్రకుట్ర దర్యాప్తులో భాగంగా ఈ కేసులో అరెస్టు చేసిన ఏడుగురు నిందితులను లఖ్‌నవూ, కాన్పూర్, సహారన్‌పూర్, ఫరీదాబాద్, జమ్మూకశ్మీర్‌లకు తీసుకువెళ్లనున్నట్లు తెలుస్తోంది. అల్–ఫలాలో దర్యాప్తు తర్వాత తదుపరి విచారణ కోసం షాహిన్‌ను లఖ్‌నవూ, కాన్పూర్‌లకు తీసుకువెళ్లనున్నారు. అనుమానితులకు ఆయా ప్రదేశాల్లోని వ్యక్తులతో ఉన్న పరిచయాలు, ఎవరెవరు వారికి సహకరించారు అనే విషయాలను తెలుసుకోవడానికి ఈ చర్యలు తీసుకుంటున్నట్లు అధికారులు పేర్కొన్నారు. ఈ ఉగ్ర నెట్‌వర్క్‌తో మరికొందరు వైద్యులకు కూడా సంబంధాలు ఉండే అవకాశం ఉన్నట్లు అనుమానం వ్యక్తం చేశారు.

## మదురో సర్కారు ఇక రోజులు లెక్క పెట్టుకోవాలి



- త్వరలో వెనెజువెలా భూభాగంపై ఆపరేషన్లు: ట్రంప్
- అమెరికా దళాలు జరిపిన దాడుల్లో 80మందికి పైగా ప్రాణాలు కోల్పోయారు
- వెనెజువెలాలో అమెరికా దళాలు చొరబడొచ్చని ప్రచారం
- సోషల్ మీడియాలో ఇటీవలే హెచ్చరించిన ట్రంప్

వుదయం, వాషింగ్టన్

వెనెజువెలాకు చెందిన మాదక ద్రవ్యాల అక్రమ రవాణా నెట్‌వర్క్‌లపై చర్యలు తీసుకోవడానికి అమెరికా సిద్ధమవుతోందని ఆ దేశాధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించారు. అతిత్వరలో వెనెజువెలా భూభాగంలో ఆపరేషన్లు చేపడతామన్నారు. మాదకద్రవ్యాల అక్రమ రవాణాను అరికట్టడానికి సముద్రం మీదుగా ఎన్ని చర్యలు తీసుకున్నా ఫలితం లేకుండా పోతోందని.. దీంతో వాటిని ఆపడానికి భూభాగంపై నుంచే చర్యలు తీసుకుంటామన్నారు. ఇప్పటికైనా తమ దేశంలోకి మాదక ద్రవ్యాలు సరఫరా చేయడాన్ని ఆపాలని వెనెజువెలాను మరోసారి హెచ్చరించారు. అమెరికా ఇప్పటికే కరేబియన్ సముద్రంలో భారీగా బలగాలు, యుద్ధ నౌకలు, జలాంతర్గాములు, అత్యాధునిక ఫైటర్‌జెట్‌లను మోహరించింది. అమెరికా దళాలు జరిపిన దాడుల్లో 80మందికి పైగా ప్రాణాలు కోల్పోయినట్లు తెలుస్తోంది. తాజాగా ట్రంప్ చేసిన ప్రకటనతో.. ఏ క్షణమైనా అగ్రరాజ్యం వెనెజువెలా భూభాగంపై దాడి చేసే అవకాశముందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. వెనెజువెలాలో అమెరికా దళాలు చొరబడొచ్చని ప్రచారం జరుగుతోంది. వెనెజువెలా ముఠాల నుంచి మాదక ద్రవ్యాలు అమెరికాను ముంచెత్తుతున్నాయని ట్రంప్ మొదటి నుంచి చెబుతున్నారు. తాజాగా ఆ ముఠాలను అంతం చేసేందుకు సైనికదళాలను రంగంలోకి దింపారు. ఈ ముఠాలతో వెనెజువెలా అధ్యక్షుడు నికోలస్ మదురోకు కూడా సంబంధాలున్నాయని ట్రంప్ కార్యవర్గం ఇప్పటికే తీవ్ర ఆరోపణలు చేసింది. మదురో సర్కారు ఇక రోజులు లెక్కపెట్టుకోవాలని ట్రంప్ ఇటీవల స్వయంగా సోషల్ మీడియాలో హెచ్చరించారు. మదురో ఎన్నికను అమెరికా గుర్తించడం లేదని శ్వేతసౌధం ప్రెస్ సెక్రటరీ వెల్లడించారు. దీంతో అక్కడ ప్రభుత్వాన్ని కూల్చే ఉద్దేశం కూడా ట్రంప్ కార్యవర్గానికి ఉన్నట్లు తెలుస్తోంది. మరోవైపు వెనెజువెలాలోని చమురు నిక్షేపాలను స్వాధీనం చేసుకోవడానికే అమెరికా ఈ చర్యలు చేపడుతోందని వార్తలు ప్రచారం అవుతున్నాయి.

వుదయం



# కనకదుర్గమ్మను దర్శించుకున్న ఎం.పి బస్తిపాటి నాగరాజు



కర్నూలు నవంబర్ 28 వుదయం న్యూస్ ప్రతినిధి : విజయవాడలోని కనక దుర్గమ్మ అమ్మవారిని ఎం.పి బస్తిపాటి నాగరాజు దర్శించుకున్నారు..దర్శనార్థం ఆలయానికి చేరుకున్న ఆయనకు ఆలయ అర్చకులు, అధికారులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు... కనకదుర్గమ్మ దర్శించుకున్న ఎంపీ, అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.. దర్శనం అనంతరం వేదపండితులు ఎం.పి నాగరాజుకు వేదాశీర్వచనాలను అందించి, అమ్మవారి తీర్థ ప్రసాదాలను, శేసవస్త్రాలను , చిత్రపట్టాన్ని అందచేశారు.ఎంపీ వెంట రాష్ట్ర కురువ కార్పొరేషన్ డైరెక్టర్ రామకృష్ణ, దిశ కమిటీ సభ్యుడు దేవశంకర్, పలువురు టీడీపీ నాయకులు అమ్మవారిని దర్శించుకున్నారు.

# మంత్రి అచ్చెన్నాయుడుని కలిసిన ఎంపీ బస్తిపాటి నాగరాజు



కర్నూలు నవంబర్ 28 వుదయం న్యూస్ ప్రతినిధి : రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడుని కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు మర్యాదపూర్వకంగా కలిశారు..విజయవాడలోని మంత్రి కార్యాలయంలో ఆయనను కలిసి శాలువాతో సత్కరించారు.ఈ సందర్భంగా ఎంపీ జిల్లాలో నిర్వహిస్తున్న రైతన్నా మీ కోసం కార్యక్రమాల గురించి మంత్రి అచ్చెన్నాయుడికి వివరించారు.

# దుకాణా దారులు పన్నులు సకాలంలో చెల్లించాలి.

## పురపాలక సంఘం మేనేజర్ ఉరుకుందమ్మ.



నాయుడుపేట, నవంబర్ 28, వుదయంప్రతినిధి: తిరుపతి జిల్లా నాయుడుపేట పురపాలక సంఘం పరిధిలోని దుకాణాధారులు పన్నులను సకాలంలో చెల్లించాలని మేనేజర్ ఉరుకుందమ్మ సూచించారు. శుక్రవారం పురపాలక సంఘంలోని దుకాణాలను ఆమె పరిశీలించి పన్నుల బకాయిలను దుకాణదారులకు తెలియజేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ పురపాలక సంఘంలో ఉన్న దుకాణాలలో వ్యాపారాలు సాగించే వ్యాపారస్తులు సకాలంలో పన్నులు చెల్లించాలన్నారు. దుకాణాల బకాయిలను త్వరితగతిన చెల్లించి పురపాలక సంఘం అభివృద్ధికి సహకరించాలని ఆమె కోరారు

# లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ విధులు పై రివ్యూ మీటింగ్



కర్నూలు నవంబర్ 28 వుదయం న్యూస్ ప్రతినిధి: జి.కబర్ధి, చైర్మన్ కం జిల్లా ప్రధాన న్యాయమూర్తి జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కర్నూలు వారి సూచనల మేరకు బి. లీలా వెంకట శేషాద్రి, సెక్రటరీ-కం-సీనియర్ సివిల్ జడ్జి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, కర్నూలు వారు కర్నూలు కోర్టు కాంపౌండ్ లో గల న్యాయ సేవా సదన్ నందు "లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ విధులు పై రివ్యూ మీటింగ్" నిర్వహించడం జరిగినది. ఈ సందర్భంగా మాట్లాడుతూ "లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ విధులు, చట్టపరమైన సలహాలు, జైలు విజిట్లు, కేసుల వివరాలు మరియు పరిష్కారము మొదలగు అంశాలను వివరించారు.అలాగే ఎన్ని కేసెస్ లలో బెల్స్ మంజూరు చేశారో కేసుల యొక్క స్థితిగతులను తెలుసుకొని వాటిని ఏ విధంగా త్యరిత గతిన పరిష్కరించాలో అనే దానిపై సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ శివరాం, అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సెల్ ఏ. సులోచన,సిబ్బంది పాల్గొన్నారు.

# మార్కెట్ యార్డును ఆకస్మిక తనిఖీ చేసిన జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్



కర్నూలు, నవంబర్ 28 వుదయం న్యూస్ ప్రతినిధి : శుక్రవారం కర్నూలు మార్కెట్ యార్డును జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్ ఆకస్మిక తనిఖీ చేశారు.ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మార్కెట్ యార్డు ప్రాంగణం, డైనింగ్ హాల్, వాష్‌రూమ్‌లు, మినరల్ వాటర్ ప్లాంట్లు, సిసి కెమెరాల పనితీరును పరిశీలించారు. మార్కెట్ యార్డును శుభ్రంగా నిర్వహించాలని, ప్రతిరోజూ చెత్తను తొలగించాలని, రైతులకు కనీస సౌకర్యాలు కల్పించాలని జాయింట్ కలెక్టర్ మార్కెట్ యార్డు కార్యదర్శి జయలక్ష్మిని ఆదేశించారు.

# మహాత్మ జ్యోతిబాపూలే ఆశయాలను నెరవేరుద్దాం చట్టసభల్లో బీసీలకు 50% రిజర్వేషన్ కల్పించేదాకా పోరాడుదాం.

## వై నాగేశ్వరరావు యాదవ్ డిసిఎంఎస్ చైర్మన్ మరియు జాతీయ బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు



కర్నూలు నవంబర్ 28 వుదయం న్యూస్ ప్రతినిధి :కర్నూలు పట్టణం లో బిర్లా గేట్ నందు మహాత్మ జ్యోతిబాపూలే వర్ధంతి సందర్భంగా పూలమాల సమర్పించి నివాళులర్పించారు. ఈ కార్యక్రమం నందు బీసీ నాయకులు నక్కల మిట్ట శ్రీనివాసులు, వెంకటేశ్వర్లు సత్రం రామకృష్ణ బీసీ శేషగిరి సుజాత, రామకృష్ణుడు, జీవీ కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వై నాగేశ్వరరావు యాదవ్ మాట్లాడుతూ బీసీలు విద్యా, రాజకీయ, సామాజిక, ఆర్థిక పరంగా మిగతా వర్గాల వారితో తీసిపోకుండా జీవించాలనేదే జ్యోతిరావు పూలే ఆశయం. ఆయన వర్ధంతి సందర్భంగా నివాళులు అర్పిస్తూ చట్టసభల్లో 50 శాతం రిజర్వేషన్లు కల్పించాలి. మహిళా బిల్లు నందు బిసి మహిళలకు సబ్ క్వాటా ఇవ్వాలి. కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో ప్రత్యేక మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేసి జనాభా నిష్పత్తి ప్రకారం బడ్జెట్ను కేటాయించాలి. బిసి ఉద్యోగులకు ప్రమోషన్ల నందు రిజర్వేషన్లు కల్పించాలి అనే విషయాలపై జాతీయ బీసీ సంక్షేమ సంఘం గ్రామస్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు పోరాటాలు చేస్తున్నాము. ఆ పోరాటలను కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వం బీసీలను విస్మరించకూడదని ఈ సందర్భంగా డిమాండ్ చేస్తున్నాం. గత ప్రభుత్వంలో స్థానిక సంస్థల ఎన్నికల్లో 24% మాత్రమే బీసీ లకు రిజర్వేషన్లు కల్పించడం జరిగింది. కానీ ఇప్పటి ప్రభుత్వం లో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారు 34% శాతంతో స్థానిక సంస్థల ఎన్నికలు నిం జరిగింది. ఈ సందర్భంగా ఆయనకు కృతజ్ఞతలు తెలుపుకుంటూ ఆ మాటకు కట్టుబడి ఉండవలసిందిగా ఈ సందర్భంగా చంద్రబాబు నాయుడు విన్నవించుకుంటున్నాము. అలాగే లోకేష్ బాబు పాదయాత్రలో బీసీలకు రక్షణ చట్టం తీసుకువస్తానని తీసుకురావాల్సిందిగా ఈ సందర్భంగా విన్నవించుకుంటున్నాము.

# తహసిల్దార్ కార్యాలయంలో తారా స్థాయికి చేరిన వర్గ విభేదాలు...!?



నాయుడుపేట, నవంబర్ 28, వుదయం ప్రతినిధి: ఆ కార్యాలయంలో ఆదిపత్యం కోసం ఆరాటపడుతున్న కొందరు అధికారులు మరియు సిబ్బంది అంతర్గత కుమ్ములాటలు తారా స్థాయికి చేరిన విషయం తిరుపతి జిల్లా నాయుడుపేట తహసిల్దార్ కార్యాలయంలో చోటు చేసుకున్నట్లు ప్రచారం జోరుగా సాగుతుంది. నాయుడుపేట మండలంలో దాదాపు 33 రెవెన్యూ గ్రామాలు ఉన్నాయి. ఈ గ్రామాల ప్రజలు వివిధ సమస్యలపై నిత్యం కార్యాలయానికి వస్తుంటారు. ఈ క్రమంలో కార్యాలయంలో అధికారులు మరియు సిబ్బంది సమన్వయం లోపంతో ప్రజల సమస్యలు పట్టించుకోవడం లేదనే విమర్శలు ఉన్నాయి. ప్రధానంగా గ్రామ రెవెన్యూ అధికారులలో ఆదిపత్య పోరాటం తారా స్థాయికి చేరింది అనే వాదన వినిపిస్తుంది. ఈ ఆధిపత్య పోరు కాస్త కార్యాలయ సిబ్బందిని తాకి ఆదిపత్య పోరాటానికి సిబ్బంది వ్యవహార శైలి నిప్పుకి గాలి తోడైనట్లు తారా స్థాయికి చేరే విధంగా జరుగుతుందనే వాదన వినిపిస్తుంది. ఇటు గ్రామ రెవెన్యూ అధికారులు అటు కార్యాలయ సిబ్బంది ఆదిపత్య పోరుతో తహసిల్దార్ సీటుకే ఎసరు తెచ్చే విధంగా వ్యవహరిస్తున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. ఇందుకు ప్రధాన కారణం గత కొద్ది నెల క్రితం బదిలీపై వచ్చిన ఓ గ్రామ రెవెన్యూ అధికారి తహసిల్దారిపై బెదిరింపులకు పాల్పడుతున్నారని విమర్శలు వినిపిస్తున్నాయి. బదిలీపై వచ్చిన గ్రామ రెవెన్యూ అధికారి తాను విధులు నిర్వహించిన అన్ని మండలాలలో ఆదిపత్యం చెలాయిస్తూ ఆయా మండలాల ఆయా మండలాల తాహసిల్దార్లను తన గుప్పిట్లో ఉంచుకొని కర్ర పెత్తనం చెలాయించారనే ఆరోపణలు ఉన్నాయి. అదే కోణంలో నాయుడుపేట మండలం తహసిల్దార్ కూడా తన గుప్పిట్లో ఉండే విధంగా చక్రం తిప్పేందుకు సిద్ధపడ్డారని విమర్శలు ఉన్నాయి. ఈ నేపథ్యంలో గత ఎన్నో సంవత్సరాలనుంచి ఇదే కార్యాలయంలో పనిచేస్తున్న మరో గ్రామ రెవెన్యూ అధికారి కూడా తహసిల్దార్ తన గుప్పెట్లో ఉండేలా ప్రణాళిక సిద్ధం చేశారనే ఆరోపణలు ఉన్నాయి. ఇలా ఆ ఇద్దరూ గ్రామ రెవెన్యూ అధికారుల ఆధిపత్య పోరులో ఇటు తహసిల్దార్ అటు రెవెన్యూ ఇన్స్పెక్టర్ మరియు సీనియర్ సహాయకులు, జూనియర్ సహాయకులు, సర్వే విభాగం సిబ్బంది, ఇతర సిబ్బంది, కొందరు గ్రామ రెవెన్యూ అధికారులు సమన్వయ లోపంతో విధులు నిర్వహిస్తూ ప్రజా సమస్యలను గాలికి వదిలేసారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఈ ఆధిపత్య పోరులో తహసిల్దారును బదిలీ చేయిస్తారనే ప్రచారం చేస్తూ కొత్త నినాదానికి ఇరు వర్గాలకు చెందిన అధికారులు సిబ్బంది పబ్బం గడుపుకుంటున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. ఇరు వర్గాలను సముదాయించడంలో తహసిల్దార్ విఫలమవుతున్నారనే వాదన వినిపిస్తుంది. ఈ క్రమంలో తహసిల్దార్ కార్యాలయంలో ఎవరికి వారే యమునా తీరే అన్న చందంగా పరిపాలన కొనసాగుతుందనే వాదన వినిపిస్తుంది. మొత్తానికి ఇరు వర్గాల ఆధిపత్య పోరులో తహసిల్దార్ సీటుకే ఎసరు తెచ్చే విధంగా ఉందని ప్రజలు చర్చించుకోవడం విశేషం. ఆదిపత్యం కోసం ఆరాటపడుతున్న ఇరువర్గాలను సముదాయించడంలో తాహసిల్దార్ సఫలీకృతులవుతారో... లేక రెండు వర్గాల మధ్య బలైపోయి సీటును కోల్పోతారో... నాయుడుపేట తహసిల్దార్ కార్యాలయంలో ఇటు అధికారులు అటు ప్రజలు చర్చించుకోవడం విశేషం.

# చేజర్లలో భూ వివాదం

## జేసీబీతో దాడికి ప్రయత్నం తల్లిని తన్ని అవమానించారంటూ ఆరోపణ.



ఆత్మకూర్ రూరల్ చేజర్ల నవంబర్ 28 వుదయం ప్రతినిధి హైకోర్టులో కేసు పెండింగ్‌లో ఉండగానే దిగువ కోర్టులో ఇంజక్షన్ ఎలా బాధితుల ప్రశ్.చేజర్ల మండలం,బోడిపాడు గ్రామంలో గత కొన్నేళ్లుగా కొనసాగుతున్న భూ వివాదం మళ్లీ ఉద్రిక్తతకు దారితీసింది. భూమి హక్కుల విషయంలో రెండు వర్గాలు పరస్పరం ఆరోపణలు, ప్రతిఆరోపణలు చేసుకుంటూ గ్రామంలో అస్థిర వాతావరణాన్ని సృష్టిస్తున్నాయి. ఈ వివాదంపై తాజా వివరాలను బోడిపాడు గ్రామానికి చెందిన బోయిళ్ళ రవీంద్ర మీడియాకు తెలిపారు.రవీంద్ర వివరాల ప్రకారం నాగిరెడ్డి చెంచురామిరెడ్డి అనే వ్యక్తి తమపై జెసిబి యంత్రంతో దాడి చేయడానికి ప్రయత్నించారని ఆరోపించారు. తన తల్లి బోయిళ్ళ లక్ష్మీ అడ్డుపడినప్పుడు ఆమెను తోసిపడేసి కాలితో తన్నారని, దురుసుగా బూతులు తిడుతూ ప్రాణహాని చేస్తామని బెదిరించారని తెలిపారు. తమపై జరిగిన అన్యాయాన్ని ఎక్కడ ఫిర్యాదు చేసినా తమనేం చేయలేరనే ధైర్యంతో చెంచురామిరెడ్డి కుటుంబం వ్యవహరిస్తోందని. వాపోయారు.ఈ భూ వివాదం కొత్తది కాదని రవీంద్ర స్పష్టం చేశారు. సర్వే నంబర్లు 416%-1అ%, 316కు సంబంధించిన భూమి వివాదం 2012లో కోర్టుకు వెళ్లి, 2017లో కోర్టు తమకే అనుకూలంగా తీర్పు ఇచ్చిందని గుర్తుచేశారు.అయితే తీర్పు ఉన్నప్పటికీ చెంచురామిరెడ్డి హక్కులు క్లెయించేస్తూ విచ్చలవిడిగా వివాదాన్ని మళ్లీ రగల్చుతున్నారని ఆయన ఆరోపించారు.గతంలో కూడా చెంచురామిరెడ్డి కుటుంబం ఇలాంటి భూ కుంభకోణాల్లో పాల్గొన్నట్లు రవీంద్ర పేర్కొన్నారు. బోడిపాడు హరిజనవాడకు చెందిన సర్వే నంబర్లు 231, 231లోని ఇంటి పట్టాలను తమ పేరుతో రిజిస్ట్రేషన్ చేయించుకున్న ఘటన తర్వాత సంబంధిత వీఆర్వోలు, ఎమ్మార్వోలు సస్పెండ్ అయిన విషయాన్ని గుర్తుచేశారు. ప్రభుత్వ అధికారి విభాగాలనే మోసపూర్వక చర్యలకు గురి చేసిన పూర్వచరిత్ర ఉన్నప్పటికీ, ఇప్పటికీ అదే పద్ధతిలో వ్యవహరిస్తున్నారని రవీంద్ర ఆరోపించారు.ప్రస్తుతం ఈ వివాదాస్పద భూ కేసు హైకోర్టులో కొనసాగుతుండగా, కేసు హైకోర్టులో లేదని తప్పుడు సమాచారంతో ఆత్మకూరు సివిల్ కోర్టులో తాత్కాలిక ఇంజక్షన్ తీసుకున్నారని ఆయన విమర్శించారు. ఇది కోర్టును తప్పుదారి పట్టించే ప్రయత్నమని పేర్కొన్నారు. తమ కుటుంబాన్ని లక్ష్యంగా చేసుకుని అబద్ధ ప్రచారం చేస్తున్న చెంచురామిరెడ్డి పోలీసులను కూడా తప్పుదోవ పట్టించడానికి ప్రయత్నిస్తున్నారని రవీంద్ర ఆరోపించారు. వాస్తవాలు వెలుగులోకి రావడానికి అవసరమైన అన్ని పత్రాలు, ఆధారాలు పోలీసులకు సమర్పించినట్లు తెలిపారు.వివాదంపై రెండు వర్గాలు భిన్న వాంగ్మూలాలు ఇస్తుండడంతో చేజర్ల మండల పోలీసులు దర్యాప్తును వేగవంతం చేశారు. జిల్లా యస్పీ అంజితా వేజెండ్ల ఆదేశాల మేరకు ఇరు వర్గాలను పోలీస్ స్టేషన్‌కు పిలిపించి సుమోటో విచారణ చేపట్టారు. కోర్టు ఆదేశాలు వచ్చే వరకు వివాదాస్పద భూమి వద్దకి ఎవరు వెళ్లకూడదని బైండోవర్ కేసు నమోదు చేసినట్లు తెలిపారు. బైండోవర్ అయిన తర్వాత భూమి వద్దకి వెళ్తే ఐదు లక్షల వరకు జరిమానా విధించే అవకాశం ఉందని చేజర్ల ఎస్సై జె.తిరుమలరావు హెచ్చరించారు.

# బొండాడ రాఘవేంద్రరావు సేవలు అభినందనీయం : ఎంపీ, ఎమ్మెల్యే

## బొండాడ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పర్రచివరలో వైద్య శిబిరం



నాగాయలంక నవంబర్28 (వుదయం ప్రతినిధి): ఉమ్మడి కృష్ణాజిల్లా త్రాగునీటి అవసరాలు తీర్చేందుకు రూ.ఆరు వేల కోట్లతో సమగ్ర త్రాగునీటి ప్రాజెక్టు రూపొందిస్తున్నట్లు మచిలీపట్నం ఎంపీ వల్లభనేని బాలశౌరి తెలిపారు. శుక్రవారం బొండాడ గ్రూప్ చైర్మన్ బొండాడ రాఘవేంద్రరావు జన్మదిన వేడుకలు పురస్కరించుకొని వారి స్వగ్రామం నాగాయలంక మండలం పర్రచివర గ్రామంలో బొండాడ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎంపీ బాలశౌరి మాట్లాడుతూ పర్రచివర గ్రామ అభివృద్ధికి ఇక్కడ కెనరా బ్యాంకు ఏర్పాటు చేస్తామన్నారు. గ్రామ ప్రధాన రహదారి అభివృద్ధి చేస్తామన్నారు. జిల్లా సమగ్ర అభివృద్ధిలో భాగంగా కీలకమైన త్రాగునీటి అవసరాలు తీర్చేందుకు రూ. 3వేల కోట్లు జల జీవన్ మిషన్ నిధులు, రూ. 3వేల కోట్లు ప్రపంచ బ్యాంకు నిధులతో ఉమ్మడి జిల్లా త్రాగునీటి ప్రాజెక్టు నిర్మాణానికి కృషి చేస్తామన్నారు. రూ. 5వేల కోట్లతో చేపట్టిన మచిలీపట్నం పోర్టు ఏడాదిలోపు నిర్మాణం పూర్తి అవుతుందన్నారు. మరో కీలకమైన అభివృద్ధి మచిలీపట్టణం- రేపల్లె రైల్వే లైన్ పనులు ఈ ఐదేళ్లలోనే ప్రారంభించే అవకాశం ఉందన్నారు. స్వతంత్రంగా ఎదగాలంటే ఉండాల్సిన పట్టుదల, క్రమశిక్షణలాంటి గొప్ప లక్షణాలన్నీ కలిగిన రాఘవేంద్రరావు మట్టిలో మాణిక్యంలా యువతకు స్ఫూర్తి ప్రదాత అన్నారు. అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ మాట్లాడుతూ దివిసీమ ప్రగతికి రాఘవేంద్రరావు ఇక్కడ కూడా పరిశ్రమ ఏర్పాటు చేసేందుకు ముందుకు వస్తే తమ వంతు సహకారం అందిస్తామని ప్రకటించారు. స్ఫూర్తిదాయక విజయాలు సాధించిన రాఘవేంద్రరావు తన స్వగ్రామానికి చేస్తున్న సేవలు ప్రశంసనీయమన్నారు.

# మధ్యాహ్న భోజనం తిని విద్యార్థులకు తీవ్ర అస్వస్థత






ప్రొద్దుటూరు , నవంబర్ 28 (వుదయం ప్రతినిధి) ప్రొద్దుటూరు పట్టణంలోని వసంతపేట మున్సిపల్ హై స్కూల్ లో మధ్యాహ్న భోజనం తినడం వల్ల పది మంది విద్యార్థులు తీవ్ర అస్తస్వతుకు గురయ్యారు. మధ్యాహ్న భోజనం లో పాఠశాలలో తయారు చేసిన అన్నం, పప్పును విద్యార్థులకు వడ్డించారు. అయితే కొద్దిసేపటికి పప్పు దుర్వాసన వస్తుందని, బాగాలేదని మొదట తిన్న కొంత మంది విద్యార్థులు చెప్పడంతో ఆ పప్పు ను వడ్డించకుండా పక్కన పెట్టేసి బయట నుంచి పప్పు తీసుకుని వచ్చి విద్యార్థులకు వడ్డించారు. మొదట పాఠశాలలో తయారు చేసిన పప్పును తిన్న పది మంది ఆరవ తరగతి విద్యార్థులకు కొద్దిసేపటికి కడుపు నొప్పి, వాంతులు అయ్యాయి. విద్యార్థులు కడుపునొప్పితో తీవ్ర ఇబ్బంది పడుతున్న విషయం బయటికి పోక్కకుండా ఉండేందుకు హెడ్మాస్టర్ గుర్రప్ప వారిని తన గదిలో కూర్చోబెట్టుకున్నాడు. మీడియాకు సమాచారం తెలియడంతో స్కూల్ వద్దకు వెళ్లగా అప్పటికప్పుడు ఆటోలో విద్యార్థులను ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. విద్యార్థులకు ప్రభుత్వాసుపత్రిలో చికిత్స అందిస్తున్నారు. విషయం తెలుసుకున్న డీఈవో శంషుద్దీన్ హుటాహుటిగా ప్రభుత్వ ఆసుపత్రిలో విద్యార్థులను పరామర్శించి బాగోగులు తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రాజుపాలెం గ్రామం నందు యూరియా పంపిణీ లో రైతన్నల మధ్య వాగ్వాదం తోపులాట. యూరియా కోసం రైతన్నల కు కష్టాలు తప్పవా?



కలసపాడు, నవంబర్ 28, (వుదయం ప్రతినిధి) మేజర్ న్యూస్: కలసపాడు మండలం లోని రాజుపాలెం గ్రామ రైతు భరోసా కేంద్రం వద్ద రైతులు ఉదయం నుంచి సాయంత్రం వరకూ క్యూలో నిలబడినప్పటికీ కొంత మంది తాము కొద్ది సేపు లైన్ లో నిలిచిన రైతులలో కొంత మంది తమ ఇష్టానుసారంగా లైన్ లో చెప్పులు పెట్టీ మధ్యలో దూరటం,ఒక వ్యక్తి లైన్ లో నిల్చొని గంటల తరబడి క్యూలో ఉన్నా వారు లైన్ లో నిలిచిన ప్పటికి దౌర్జన్యంగా వరుస లోనికి దూరటం సంయమనం పాటించక తోపులాట చోటు చేసుకుందని రైతులు అవేదన వ్యక్త%శీ% చేస్తున్నారు. యూరియా కొరత వల్ల రైతులు అనేక కష్టాలను ఎదుర్కొంటున్నారు,కొన్ని ప్రాంతాలలోవారు యూరియా కోసం గంటల తరబడి క్యూలో నిలబడాల్సి వస్తోంది, కొందరు నిలబడటం, అప్పుడే తోపు లాటలు జరగడం వంటి పరిస్థితులు,ఎదుర్కొంటున్నారు. ఎరువుల కొరత వలన పంటలకు సరైన సమయంలో యూరియా అందక, రైతుల ఇబ్బందులు ఎన్నో అవస్థలు పడుతున్నామని రైతుల సమస్యలను,పరిష్కరించడంలో వ్యవసాయ అధికారులు గట్టి చర్యలు తీసుకోవాలని మండల రైతులు కోరారు. యూరియా కోసం ఉదయం నుంచి సాయంత్రం వరకు లైన్లలో నిలబడాల్సి వస్తోంది.ఒక్కో బస్తా కోసం కష్టాలు పడాల్సి వస్తుందని రైతులు వాపోయారు. పంటకు సరిపడా యూరియా దొరక్క, కొద్దిపాటి యూరియా కోసం కూడా రైతులు ఇలా ఇబ్బంది పడుతున్నామని రైతులు అవేదన వ్యక్తం చేశారు. యూరియా లభించక పోవడంతో పంటలకు నష్టం వాటిల్లే అవకాశం ఉందని,గతంలో జరిగినకొన్ని సంఘటనలు రైతుల గుండెల్లో గుబులు రేపుతు న్నాయని, యూరియా పంపిణీ సమయంలో తోపులాటలు జరగడం, టోకెన్ల కోసం రైతుల మధ్య వాగ్వాదం, నిరసనలు వంటి సంఘటనలు చోటు చేసుకున్నాయి.ఇప్పటి కైన సంబంధిత అధికారులు రైతుల పట్ల ఆసక్తి కలిగి రైతులకు ఎరువులు విత్తనాలు క్రిమి సంహారక మందులు సకాలంలో అందించి రైతులు అవేదన బీ చెంద కుండా సరైన సమయంలో కావలసిన ఎరువులు విత్తనాలు క్రిమి సంహారక మందులు సకాలంలో అందించాలని రైతులు కోరుతున్నారని ఎన్.టీ.యూ.జిల్లా అసోసియేట్ అధ్యక్షులు చిన్నపురెడ్డి.వెంకటరెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# పోలీసుల అదుపులో విద్యుత్ మోటార్ దొంగలు



కడప, ,నవంబర్ 28 (వుదయం ప్రతినిధి): కడప నగరంలో ఒకటో పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో ఇటీవల జరిగిన విద్యుత్ తీగలు, మోటర్లు, బ్యాటరీలు దొంగతనాలకు పాల్పడిన వారిపై పోలీసులు ప్రత్యేకంగా నిఘ ఉంచి శుక్రవారం గుర్రాల గడ్డ వీధిలోని జండా చెట్టు వద్ద ఎస్సై ప్రతాప్ రెడ్డి సిబ్బందితో కలిసి ఐదు మంది దొంగలను పట్టుకొని అరెస్టు చేసి వారి వద్ద నుండి విద్యుత్ వైర్లు, కాపర్ వైర్ రెండు బ్యాటరీలు, సుమారు 70 వేల రూపాయలు స్వాధీనం చేసుకున్నట్లు వన్ టౌన్ సీఐ చిన్న పెద్దయ్య ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కేసుకు సంబంధించిన ముద్దాయిలు షేక్ తబ్రీస్ కోటగడ్డ వీధి కడప, షేక్ ఉమర్ బిస్మిల్లా నగర్, షేక్ సద్దాం వైఎస్ఆర్ కాలనీ, షేక్ ముర్షాద్ ఖాన్, చిలకల బావి వీధి, షేక్ గౌస్ పీర్ రవీంద్ర నగర్, వీరంతా జల్సాలకు అలవాటు పడి ఇటీవల జరిగిన విశ్వం థియేటర్లో మోటార్లు, కరెంటు వైర్లు, బ్యాటరీలు దొంగతనం చేశారని, పూర్తిస్థాయిలో విచారణ చేస్తున్నామని గతంలో ఏవైనా దొంగతనాలలో వీరు పాత్ర ఏమైనా ఉందా అన్న కోణంలో కూడా విచారిస్తున్నట్లు వన్ టౌన్ సిఐ తెలిపారు.

# అస్వస్థకు గురైన విద్యార్థులను పరామర్శించిన వైసిపి రాష్ట్ర అధికార ప్రతినిధి రాచమల్లు



ప్రొద్దుటూరు, నంబర్ 28, (వుదయం ప్రతినిధి) ప్రొద్దుటూరు పట్టణంలోని వసంతపేట మున్సిపల్ హై స్కూల్ నందు మధ్యాహ్న భోజనం వికటించి పది మంది విద్యార్థులు కడుపునొప్పి వాంతులతో స్థానిక 350 పడకల జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి నందు చికిత్స కొరకు చేరగా, వైసిపి రాష్ట్ర అధికార ప్రతినిధి రాచమల్లు శివప్రసాద్ రెడ్డి ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విద్యార్థులను, తల్లిదండ్రులను పరామర్శించి వారి ఆరోగ్య పరిస్థితి గురించి అడిగి తెలుసుకున్నారు. అలాగే డ్యూటీలో ఉన్న డాక్టర్లను సరైన చికిత్స, మెరుగైన వైద్యం అందించాలని, విద్యార్థుల ఆరోగ్య స్థితిగతులపై జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. మధ్యాహ్న భోజనం వికటించకడానికి గల కారణాలను పాఠశాల అధ్యాపకులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రొద్దుటూరు పట్టణ అధ్యక్షులు భూమి రెడ్డి వంశీధర్ రెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

# మాక్ అసెంబ్లీలో పాల్గొన్న విద్యార్థినికి ఎస్టియు ఆధ్వర్యంలో ఘన సన్మానం



మైదుకూరు, నవంబర్ 28, (వుదయం ప్రతినిధి) ఎస్టియు మైదుకూరు మండల శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం జరిగిన విద్యార్థుల మాక్ అసెంబ్లీలో పాల్గొన్న విద్యార్థిని వీర ఉదయశ్రీకి ఘన సన్మానం జరిగింది. అమరావతిలో జరిగినటువంటి విద్యార్థుల మాక్ అసెంబ్లీలో ప్రతిపక్ష నేతగా మైదుకూరు నియోజకవర్గం నుంచి పాల్గొన్న పసల వీర ఉదయశ్రీ, తాండ గిరిజనులు, రహదారుల సమస్యలను గురించి వివరించి అందరి మన్ననలు పొందిది.శెట్టివారిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న పసల వీర ఉదయశ్రీని శాలువా,మెమెంటోతో ఘనంగా సన్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న రాష్ట్రోపాధ్యాయ సంఘం కడప జిల్లా ప్రధాన కార్యదర్శి కె. పాలకొండయ్య మాట్లాడుతూ ఎన్నో వేల మందికి రాని అవకాశం ఉదయశ్రీ కి వచ్చినందుకు సంతోషం వ్యక్తం చేస్తూ, అసెంబ్లీలో అడుగు పెట్టడానికి పేద ధనిక అనే తేడా లేదని మనకున్న వాక్చాతుర్యం, తెలివితేటలు, సబ్జెక్టుపై మనకున్న అవగాహన ఇవన్నీ కలిపి మనల్ని ముందుకు నడిపిస్తాయని అటువంటి అన్ని విషయాలను ఉనికి పుచ్చుకున్న ఉదయశ్రీని మిగిలిన విద్యార్థులందరూ ఆదర్శంగా తీసుకొని ఎటువంటి కార్యక్రమం జరిగిన అందులో పాల్గొనడానికి సిద్ధంగా ఉండాలని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు అహల్య భాయ్,ఎస్టీయు నాయకులు జిల్లా అదరపు ప్రధాన కార్యదర్శి గోశెట్టి రామమోహన్ , జిల్లా ఉపాధ్యక్షులు చంద్రశేఖర్, రీజినల్ కన్వీనర్ రమణయ్య, మండల శాఖ అధ్యక్షులు కిరణ్ కుమార్, ప్రధాన కార్యదర్శి ఈశ్వరయ్య,ఆర్థిక కార్యదర్శి విజయ నరసింహారాజు, ఎస్టియు సీనియర్ నాయకులు సురేష్, రవీంద్రారెడ్డి, మనోహర్, వెంకటరమణ పాఠశాల ఉపాధ్యాయిని/ఉపాధ్యాయులు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొని కార్యక్రమం జయప్రదం చేయడం జరిగింది.

# ఉపాధ్యాయులకు చెల్లించాల్సిన అన్ని బకాయిలను వెంటనే చెల్లించాలి

## యస్.టీ.యూ జిల్లా అసోసియేట్ అధ్యక్షులు చిన్నపురెడ్డి వెంకటరెడ్డి డిమాండ్.



కలసపాడు, నవంబర్ 28, (వుదయం ప్రతినిధి) కడప జిల్లాలో విధులు నిర్వహిస్తున్న ఉపాధ్యాయు లకు చెల్లించ వలసిన అన్ని రకాల బకాయిలను వెంటనే ప్రభుత్వం చెల్లించాలని యస్.టీ.యూ జిల్లా ఆసోసియేట్ అధ్యక్షులు చిన్నపురెడ్డి వెంకటరెడ్డి రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. జిల్లాలో విధులు నిర్వహిస్తున్న ఉపాధ్యాయులు ప్రతి సంవత్సరం, డిసెంబర్, జనవరి నెలలో సరెండర్ లీవ్ బిల్లులు పెట్టినప్పటికీ,ఉపాధ్యాయులకు, గత మూడు సంవత్సరాల నుండి సరెండర్ లీవ్ అమౌంట్ కూడా చెల్లించడంలేదని అవేదన వ్యక్తం చేస్తున్నారని అలాగే పెండింగ్ లో ఉన్న డి.ఏ, బకాయిలు, పిఆర్సి బకాయిలు తక్షణమే చెల్లించి కూటమి ప్రభుత్వం,ఉద్యోగ ,ఉపాధ్యాయులకు ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవాలని రాష్ట్రోపాధ్యాయ సంఘం కడప జిల్లా అసోసియేట్ అధ్యక్షులు చిన్నపు రెడ్డి వెంకట రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# నేటి నుంచి కడప బాలోత్సవ సందడి

**పిల్లల్లో సృజన నైపుణ్యాల ప్రోత్సాహం**
**నిర్వహణ ఏర్పాట్లు పూర్తి**




కడప, నవంబర్ 28, (వుదయం ప్రతినిధి) బాల్యంలోని మధురిమలను తన మనోఫలకంపై జీవితకాలం గుర్తుంచుకునే రెండు రోజుల చిన్నారుల పండుగ బాలోత్సవం శనివారం ప్రారంభం అవుతోందని నిర్వాహకులు వెల్లడించారు.కడప జిల్లా బాలోత్సవ అధ్యక్షులుజి. గోపాల్ , గౌరవాధ్యక్షులునాగముని రెడ్డి , ప్రధాన కార్యదర్శిబి. రాజశేఖర్ రాహుల్ , కోశాధికారిఎస్. సాయి సునీతా దేవి ఈ సందర్భంగా మాట్లాడుతూకడప మరియాపురం, సెయింట్ జోసఫ్ బాలికల పాఠశల వేదికగాజరిగే కడప బాలోత్సవం మూడవ పిల్లల పండుగ కు దాదాపు 6 నుంచి నుండి 8 వేల మంది బాలబాలికలు హాజరయ్యే అవకాశం ఉందని వివరించారు. అందుకు తగ్గట్లు వివిధ కమిటీల ఆధ్వర్యంలో ఏర్పాట్లు చేశామన్నారు. ముఖ్య అతిథులుగా కడప ఎమ్మెల్యే మాధవి రెడ్డి, ఎంఎల్సి రాంగోపాల్ రెడ్డి, కమలాపురం ఎమ్మెల్యేపుత్రా చైతన్య రెడ్డి, డిఆర్ఓ విశ్వేశ్వర నాయుడు, డిఇఓ షంషుద్దీన్ రానున్నారని తెలిపారు. సృజనని పెంచే చిత్రలేఖనం,వ్యాసరచన, వక్తృత్వ పోటీలు, సంప్రదాయ, శాస్త్రీయ నృత్యాలు, ఆట పాటలు, కథలు పిల్లలు స్వేచ్ఛగా వారి ఆలోచనలను అభిప్రాయాలను వ్యక్తం చేసే కార్యక్రమాలు ఉంటాయన్నారు.ఈ నెల 29, 30 తేదీల్లో రెండు రోజుల పాటు నిర్వహించే ఈ కార్యక్రమాలకు అల్పాహారం, భోజన సౌకర్యంతో పాటు, ప్రతిభావంతులకు బహుమతులు, సర్టిఫికెట్లు అందజేస్తామన్నారు.

# బి.మఠంలో గుడిలో ప్రతినిత్యం అవినీతి అక్రమాలకు



బ్రహ్మంగారిమఠం,నవంబర్ 28, (వుదయం ప్రతినిధి) ప్రముఖ పుణ్యక్షేత్రమైన బ్రహ్మంగారిమఠంలోని గుడిలో ఎన్ని అక్రమాలు జరుగుతున్నా తమరు పట్టించుకోరా..?! అని కందిమల్లాయపల్లె పుర ప్రజలు ప్రశ్నిస్తున్నారు.శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి వారి గుడిలోని కొందరు అధికారులు,కొందరు సిబ్బంది, కొందరు పూజారులు కుమ్మక్కై ప్రతినిత్యం అవినీతి అక్రమాలకు పాల్పడుతున్నా వీరిని దండించే వారే లేకపోవడం చాలా శోచనీయం.పోలేరమ్మ వద్ద ఉన్న హుండీ తాళాలే ఏకంగా తీసివేసి దర్జాగా అందులోని సొమ్మును కాజేసి,మళ్లీ ఎవరికీ తెలియనట్లు హుండీకి ఉండే తాళాన్ని అలాగే తగిలించి,ఆ తాలానికి మళ్లీ గుడ్డ చుట్టి తాడు కట్టడం బాగా వీడియోలో తెలుస్తుంది.గతంలో కూడా పోలేరమ్మ నూతన విగ్రహ ప్రతిష్ట కార్యక్రమాన్ని మండలంలోని ప్రజలందరూ పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయడం జరిగింది.అయితే అప్పుడు కూడా పెద్ద ఎత్తున అమ్మవారికి నగలు,నగదు భక్తులు హుండీలో వేయడం జరిగింది.ఈ విషయాన్ని ఇంటి దొంగలు గమనించి ఏకంగా హుండీలోని సొమ్మంతా కాజేయడ%శీ% అందరికీ తెలిసిన విషయమే.అప్పట్లో ఇంటి దొంగలు సొమంతా కాజేసినప్పటికీ చర్యలు లేకపోవడంతో ప్రస్తుతం మరింత రెచ్చిపోయారు.ఈసారి ఏకంగా హుండీకి వేసిన తాళాన్నే హుందాగా తీసేసి హుండీలోని సొమ్మంతా దొంగిలించి కేవలం 50 వేల చిల్లర రూపాయలను మాత్రమే ఉంచడం జరిగింది.దీనికి సంబంధించి పక్కాగా వీడియో ఉంది.ఈ వీడియోని పరిశీలించి తమరు పై విషయంపై వెంటనే చర్యలు తీసుకొని ఈ దురాగతాలకు పాల్పడుతున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కందిమల్లాయపల్లె పుర ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

# అరటి రైతు కన్నీటి కష్టాలు

**ప్రభుత్వం ఆదుకోవాలంటున్న రైతాంగం**



లింగాల, నవంబర్ 28, (వుదయం ప్రతినిధి) లింగాల మండల వ్యాప్తంగా రైతులు ఎక్కువ మోతాదులో అరటని తాగు చేస్తుంటారు. దాదాపు మూడు నెలల నుండి అరటి వంట రైతులు అరటిపంట అమ్ముకోలేక రైతులు విలవిలలాడుతున్నారు. అరటి తోటలో అరటి కీ రేటు లేక వ్యాపారస్తులు రాక అరటికాయలు తోటలు నిండా మాగిపోతున్నాయి. మళ్లీ అరటి సాగు చేయాలన్న చేయలేని పరిస్థితి రైతాంగం

కానీ రైతుకు మాత్రం ఏదో ఒక పంట పెట్టాలి ఆదాయం తీసుకోవాలనే రైతుకు తపన అదే వ్యాపారస్తులు అయితే ఈ వ్యాపారం కాకపోతే ఇంకొక వ్యాపారం చేసి బతుకుతారు. కానీ రైతు మాత్రం ఆ భూమిని నమ్ముకునే బ్రతుకుతున్న రైతు రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వం రైతుకు ఒక భరోసా ఇచ్చి రైతులు ముందుకు నడిపించే బాధ్యత ప్రభుత్వానిదే అంటున్న రైతాంగం.


రైతులు అరటి పంట సాగు చేయాలంటే ఒక ఎకరానికి దాదాపు 120000, నుండి 150000 వరకు ఖర్చు పెట్టాల్సి వస్తుంది. ఆరటి పంట సంవత్సరం పొడుగునా ఇంట్లో పిల్లలను పోషించినట్టు అరటిని సాగు చేయాలి కానీ సంవత్సరం నాడు ఆ పంట రైతుకు చేతికి వస్తుందో రాదో ఒక భయం అరటిపంట నెలకుఅరటిపంట కోతకు వచ్చిన టైంలో ఒక గాలి వచ్చినా రైతు ఎంతో భయాందోళనకు గురవుతాడు ఇలా ఎన్నో కష్టాలు రైతులకు గాలి వర్షానికి తప్పించుకుంటే ఆ పంట ఎంత రేటు ఉంటుందో రైతుకు తెలియదు కానీ రైతు మాత్రం ఏ రేటు ఉన్న ఆ పంట అమ్ముకోవాలితప్పదు. వ్యాపారస్తుడు మాత్రం ఏ రేటు ఉన్న అమ్ముకొని సొమ్ము చేసుకుంటాడు రైతు మాత్రం సంవత్సరం పొడుగునా ఎంతో కష్టపడి పంటను అమ్ముకుంటాడు అదే వ్యాపారస్తులు మాత్రం ఒక్క రోజులోనే రైతు పైన డబల్ రేటుతో సొమ్ము చేసుకుంటాడు బయట మాత్రం రైతే రాజు అని రైతుకు ఒక బిరుదు మాత్రం ఉంది. ఇది ఒక రైతు కన్నీటి గాథ.అరటికాయల ధర రూ.22 వేల నుండి రూ.2 వేలకు పడిపోయింది. రాష్ట్రంలో చాలా చోట్ల వేసిన పంటను రైతులు అరటి గెలలతో దున్నివేస్తున్నారు. మూడు నెలల నుండి అరటి రైతు కన్నీటి కష్టాలే కనపడుతున్నాయి.నష్టాల్లో అరటి రైతులు తియ్యని అరటి పండును పండిస్తున్న రైతుకు మాత్రం చేదు మిగులుతోంది. అరటి సాగు నష్టాలు రావడం వలన రైతులు పీకల్లోతు కష్టాల్లో కూరుకు పోతున్నారు. రసాయన ఎరువులు మాత్రం రేట్లు పెరుగుతున్నాయి రైతులకు పొటాష్, యూరియా, సూపర్, మిగతా డ్రిప్ ప్యాకెట్లు,ఇతర ఎరువుల ధరలు విపరీతంగా పెంచేశారు. పురుగు మందుల ధరలు దారుణంగా పెరిగిపోయాయి. అరటి చెట్టు పడిపోకుండా సపోర్టుగా కట్టే కర్రల ధరలు కూడా పెరిగిపోయాయి. ఉత్పత్తి ఖర్చులు రెట్టింపు అయ్యాయి. అరటి ధర మాత్రం పెరగడం లేదు. టన్ను అరటి కాయలకు రూ.12 ఓఓఓ నుండి 15000వేలు ధర ఇస్తే గట్టెక్కుతామని అరటి రైతులు మొర పెడుతున్నా ప్రభుత్వం వైపు నుండి స్పందన లేదు. వ్యాపారుల మోసాలు పెరిగిపోతున్నాయి. రాష్ట్రంలో పండిన అరటి తమిళనాడు, ఒరిస్సా తదితర రాష్ట్రాలకు ఎగుమతి అవుతున్నది.అరటిని వ్యాపారులు రైతుల వద్దకే వచ్చి కొనుగోలు చేస్తున్నారు. వ్యాపారులు చెప్పిందే ధరగా ఉంది. కనీస ధర నిర్ణయం జరగకపోవడం వలన వ్యాపారులు వారికి బాగా లాభాలు వచ్చే సమయంలో మాత్రమే రైతుకు కాస్త ధర ఇస్తున్నారు. మార్కెట్ అవసరాలకు మించి సరుకు ఉత్పత్తి జరిగిన సందర్భంలో ధర ఉండడం లేదు. రైతు నిల్వ పెట్టుకోవడానికి అవకాశం లేదు. పండగలు, పెళ్లిళ్లు వంటి సందర్భాలలోనే అరటి వినియోగం ఎక్కువగా ఉంటుంది. కేరళ వంటి రాష్ట్రాల్లో అరటి చిప్స్ వంటివి తయారు చేస్తున్నారు. దీని ద్వారా వినియోగం ఎక్కువగా ఉంటుంది. అరటి ఎగుమతులు కోసం ఇతర దేశాలతో కేంద్ర ప్రభుత్వం ఒప్పందాలు చేసుకుంటున్నది. అయినా రైతుకు కనీస ధర రావడం లేదు. ఎన్నో ఆశలతో సాగు చేస్తున్న రైతుకు మాత్రం కన్నీళ్లు మిగులుతున్నాయి. మన రాష్ట్ర ప్రభుత్వం విత్తనం నుండి విక్రయం వరకు అని రైతు భరోసా కేంద్రాలు ఏర్పాటు చేసింది. మరి రాష్ట్రంలోనే అరటి రైతులకు భరోసా కల్పించలేకపోతున్నారు. తుఫాన్లు, ఈదురు గాలులు వంటి ప్రకృతి వైపరీత్యాల సందర్భంగా ఎక్కువగా నష్టపోయేది అరటి రైతులే. పంటల బీమా వంటి పథకాలు అరటి రైతుల దరిచేరడం లేదు. ఉద్యాన శాఖ ద్వారా సబ్సిడీలు ఇవ్వడంలేదు. ఇప్పటికైనా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నష్టపోతున్న అరటి రైతులను ఆదుకునేందుకు చర్యలు చేపట్టాలి. కనీస ధరలు ప్రకటించి రైతులను ఆదుకునే దిశగా చూడాలని రైతులు అంటున్నారు.ఉద్యాన శాఖ ద్వారా సబ్సిడీలు కూడా అందించాలి.అని రైతాంగం కోరుతుంది.

# ౹౹ మంది జూదగాల్లను అరెస్టు చేసిన టూ టౌన్ పోలీసులు



ప్రొద్దుటూరు,నవంబర్ 28, (వుదయం ప్రతినిధి) ప్రొద్దుటూరు టూ టౌన్ పరిధిలో ప్రకాష్ నగర్ ప్రాంతంలో 9 మంది జూదగాల్లను అరెస్టు చేసినట్లు టూ టౌన్ సీఐ తెలియజేశారు ఈ జూదగాళ్లు వివేకానంద క్లాత్ మార్కెట్ పరిసర ప్రాంతాలలో జోదమాడుతుండగా వారిని అదుపులోకి తీసుకొని వారి వద్ద నుంచి 84 వేల రూపాయలు అలాగే 8 సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నట్లు తెలియజేశారు వీరి మీద కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని టూ టౌన్ సిఐ తెలియజేశారు.

# కమలాపురం నియోజకవర్గంలో గ్రామ వార్డు కమిటీల నియామక అవగాహన సమావేశం నిర్వహణ.



చింతకొమ్మదిన్నె, నవంబర్ 28, (వుదయం ప్రతినిధి) కమలాపురం నియోజకవర్గం చింతకొమ్మదిన్నె మండలంలోని గ్రామ, మునిసిపల్ వార్డు కమిటీల నియామక అవగాహన సమావేశం చింతకొమ్మదిన్నె మండలం ఊటుకూరు దగ్గర రాజారాణి ఫంక్షన్ హాల్లో ఘనంగా నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా అధ్యక్షులు పి. రవీంద్రనాథ్ రెడ్డి, కమలాపురం నియోజకవర్గ ఇన్‌చార్జ్ నరేన్ రామానుజుల రెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.నాయకులు మాట్లాడుతూ పార్టీ బలోపేతం చేసేందుకు గ్రామ స్థాయిలో కమిటీల ఏర్పాటు కీలకమని, ప్రతి కార్యకర్త ప్రజల మధ్యకు వెళ్లి పార్టీ సిద్ధాంతాలను చేరవేయాలని పిలుపునిచ్చారు. సమావేశంలో కమిటీ నియామకంపై వివరణాత్మకంగా చర్చించడంతో పాటు భవిష్యత్ కార్యక్రమాలపై సూచనలు అందించారు. సమావేశంలో రాష్ట్ర ఆర్గనైజర్ సెక్రటరీ వజ్రా భాస్కర్ రెడ్డి, రాష్ట్ర సీఈసీ సభ్యులు మల్లికార్జున రెడ్డి, నియోజకవర్గ అబ్జర్వర్ రెడ్యమ్ వెంకటసుబ్బా రెడ్డి పాల్గొని నాయకులు, కార్యకర్తలకు మార్గనిర్దేశం చేశారు. నియోజకవర్గానికి చెందిన ఆరు మండలాల మండల అధ్యక్షులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

# జర్నలిస్టుల అక్రిడిటేషన్ కార్డుల గడువు

## మరో రెండు నెలలు పొడిగింపు

కడప, నవంబర్ 28, (వుదయం ప్రతినిధి) ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని జర్నలిస్టుల అక్రిడిటేషన్ కార్డుల గడువు ముగుస్తున్న నేపథ్యంలో రాష్ట్రంలోని జర్నలిస్టుల అక్రిడిటేషన్ కార్డుల కాలపరిమితిని మరో రెండు నెలలు పాటు డిసెంబర్ 01.2025 నుండి జనవరి 31, 2026 వరకు లేదా కొత్త కార్డులు జారీ ప్రక్రియ చేయడం గాని ఏది ముందు జరిగితే అప్పటివరకు పొడిగింపు ఉత్తర్వులు జారీచేసినట్లు సమాచార పౌర సంబంధాల శాఖ సంచాలకులు కే.ఎస్. విశ్వనాథన్ ఆదేశాలు జారీ చేశారు. ప్రస్తుతం నవంబర్, 30 నాటికి అక్రిడిటేషన్ కార్డులు కలిగి పని చేయు చున్న పాత్రికేయులకు మాత్రమే మరో రెండు నెలలు పాటు డిసెంబర్ 01. 2025 నుండి జనవరి 31, 2026 వరకు ఈ పొడిగింపు సౌకర్యం వర్తిస్తుందని సమాచార పౌర సంబంధాల శాఖ సంచాలకులు తెలియజేశారు.

## సంపాదకీయం

# పాలస్తీనీయులకు మానవ హక్కులు ఉండవా!

29 నవంబర్ 1947 రోజు ఐరాస చేసిన పాలస్తీనా విభజనపై తీర్మానం ఆమోదించిన సందర్భానికి గుర్తుగా ప్రతి ఏట 29 నవంబర్ రోజు ప్రపంచ దేశాలు "పాలస్తీనా ప్రజల పట్ల అంతర్జాతీయ సంఘీభావ దినోత్సవం" పాటించాలని 1978లో సూచించింది. పాలస్తీనా భూభాగంపై చట్టవిరుద్ధమైన ఆక్రమణలను ముగించాలని కోరడంతో పాటు పాలస్తీనా ప్రజలకు సంఘీభావంగా నిలవాలని కోరడం అయినది. గత ఏడు దశాబ్దాలుగా పలు ప్రయత్నాలు జరిగినప్పటికీ మధ్యప్రాచ్యంలో శాశ్వత శాంతి అస్పష్టంగానే ఉన్నదని, తక్షణ పరిష్కారం జరగాలని ప్రపంచ మానవాళి కోరుకుంటున్నది. పాలస్తీనియన్ల హక్కుల కోసం పోరాటాలు జరుగుతూనే ఉన్నాయి. ఇజ్రాయిల్ దాడులతో గాజాలో నేడు మానవతా సంక్షోభం ఏర్పడింది. 1947లో పాలస్తీనాను యూదు, అరబ్ దేశాలుగా విభజించాలనా ఐరాస ప్రతిపాదించింది. పాలస్తీనా స్వయం నిర్ణయాధికారం, హక్కుల పరిరక్షణ, న్యాయం, గౌరవం కోసం పోరాటాలు జరుగుతూనే ఉన్నాయి. 07 అక్టోబర్ 2023 రోజు హమాస్ దాడులతో ప్రారంభమైన ఇజ్రాయిల్ – పాలస్తీనా యుద్ధం నేడు తీవ్ర రూపం దాల్చి గాజును నేల మట్టం చేయడం, ప్రజలు దీనంగా ప్రాణాలను అరచేతుల్లా పెట్టుకొని వలసలు వెళ్లడం జరుగుతోంది. ఈ యుద్ధంలో దాదాపు 80 శాతం పాలస్తీనియన్ పౌరులు (మహిళలు, పిల్లలతో సహా) మరణించి ఉంటారని అంచనా వేస్తున్నారు. గత 25 మాసాలుగాజరుగుతున్న దాడులతో 72,500లకు పైగా (70,525 పాలస్తీనా పౌరులు, 2,109 ఇజ్రాయిల్ పౌరులు) ప్రజలు ప్రాణాలు కోల్పోవడం జరిగినట్లు స్పష్టం అవుతోంది. చనిపోయిన అభాగ్యుల్లో దాదాపు 33 శాతం మంది 18 ఏండ్ల లోపు వారే ఉండడం విచారకరం. దీనికి తోడుగా దాదాపు 2.3 మిలియన్ల వలసలు కూడా జరిగినట్లు తెలుస్తున్నది. వలసదారుల ఆకలి కేకలు వినే నాథుడే కరువైన దుస్థితి ఏర్పడింది. ఇజ్రాయిలీ బాంబు దాడులకు గాజా గజగజ వణుకుతోంది. శాశ్వత యుద్ధ విరమణ చర్యలు ముందుకు సాగడం లేదు. 2025 తొలి రోజుల్లో 32,000 మంది పాలస్తీనా ప్రజలను ఇజ్రాయిల్ వెస్ట్ బ్యాంక్ ప్రాంతంలో ఇంట్లోంచి గెంటేసి తిరిగి రాకుండా అడ్డుకట్ట వేయడం ప్రపంచం చూస్తూ నివ్వెరపోయిందే కాని ఏ సంస్థ లేదా దేశం కూడా అడ్డుపడలేదు. ఇజ్రాయిలీ ప్రధాని నేతన్యాహూ దాహానికి సమాధానం లేదు. ఇజ్రాయిలీ బాంబులకు విశ్రాంతి లేదు. పాలస్తీనా ప్రజలకు కంటి మీద కునుకు లేదు. గాజాలో నేల మట్టం కాని భవనాలు లేవు. వలసదారులకు ఆకలి తీర్చే హస్తాలు లేవు. మానవ హక్కుల పరిరక్షణ చర్యలు అసలే లేవు. ఇజ్రాయిల్ రక్త దాహం తీరడం లేదు. ప్రాణాలంటే లెక్కల లేదు. మానవత్వం మరణించింది. రాక్షస దాడులు ఆగడం లేదు. పాలస్తీనా నామరూపాలు లేకుండా పోయింది. శరనార్థులకు చేయూత నిచ్చెన చేతులను సహితం తెగకోసే దారుణాలు జరుగుతున్నాయి. ప్రాణాలున్న పాలస్తీనా ప్రజలు పలుచబడ్డారు. శవాల కుప్పలను చూసిన నాథుడే లేదు. ట్రంప్ మధ్యవర్తిత్వ మాటలకు అర్థాలు వేరుగా కనిపిస్తున్నాయి.గౌరవం కోసం పోరాటాలు జరుగుతూనే ఉన్నాయి. 07 అక్టోబర్ 2023 రోజు హమాస్ దాడులతో ప్రారంభమైన ఇజ్రాయిల్ – పాలస్తీనా యుద్ధం నేడు తీవ్ర రూపం దాల్చి గాజును నేల మట్టం చేయడం, ప్రజలు దీనంగా ప్రాణాలను అరచేతుల్లా పెట్టుకొని వలసలు వెళ్లడం జరుగుతోంది. ఈ యుద్ధంలో దాదాపు 80 శాతం పాలస్తీనియన్ పౌరులు (మహిళలు, పిల్లలతో సహా) మరణించి ఉంటారని అంచనా వేస్తున్నారు. గత 25 మాసాలుగాజరుగుతున్న దాడులతో 72,500లకు పైగా (70,525 పాలస్తీనా పౌరులు, 2,109 ఇజ్రాయిల్ పౌరులు) ప్రజలు ప్రాణాలు కోల్పోవడం జరిగినట్లు స్పష్టం అవుతోంది. చనిపోయిన అభాగ్యుల్లో దాదాపు 33 శాతం మంది 18 ఏండ్ల లోపు వారే ఉండడం విచారకరం. దీనికి తోడుగా దాదాపు 2.3 మిలియన్ల వలసలు కూడా జరిగినట్లు తెలుస్తున్నది. వలసదారుల ఆకలి కేకలు వినే నాథుడే కరువైన దుస్థితి ఏర్పడింది. ఇజ్రాయిలీ బాంబు దాడులకు గాజా గజగజ వణుకుతోంది. శాశ్వత యుద్ధ విరమణ చర్యలు ముందుకు సాగడం లేదు. 2025 తొలి రోజుల్లో 32,000 మంది పాలస్తీనా ప్రజలను ఇజ్రాయిల్ వెస్ట్ బ్యాంక్ ప్రాంతంలో ఇంట్లోంచి గెంటేసి తిరిగి రాకుండా అడ్డుకట్ట వేయడం ప్రపంచం చూస్తూ నివ్వెరపోయిందే కాని ఏ సంస్థ లేదా దేశం కూడా అడ్డుపడలేదు. ఇజ్రాయిలీ ప్రధాని నేతన్యాహూ దాహానికి సమాధానం లేదు. ఇజ్రాయిలీ బాంబులకు విశ్రాంతి లేదు. పాలస్తీనా ప్రజలకు కంటి మీద కునుకు లేదు. గాజాలో నేల మట్టం కాని భవనాలు లేవు. వలసదారులకు ఆకలి తీర్చే హస్తాలు లేవు. మానవ హక్కుల పరిరక్షణ చర్యలు అసలే లేవు. ఇజ్రాయిల్ రక్త దాహం తీరడం లేదు. ప్రాణాలంటే లెక్కల లేదు. మానవత్వం మరణించింది. రాక్షస దాడులు ఆగడం లేదు. పాలస్తీనా నామరూపాలు లేకుండా పోయింది. శరనార్థులకు చేయూత నిచ్చెన చేతులను సహితం తెగకోసే దారుణాలు జరుగుతున్నాయి. కాల్పుల విరమణ వాగ్దానాలు క్షణాల్లో ఆవిరవుతున్నది. ప్రపంచ మానవాళి సంఘీభావంతో పాలస్తీనాకు ఒరిగిందేమీ లేదు. సానుభూతి వరదలు ఏరులై పారినా, పాలస్తీనా ప్రజలకు గుక్కెడు నీళ్లు కూడా అందడం లేదు. నేడు మానవాళి సంఘీభావ శక్తి ఇజ్రాయిల్ ఆగడాలకు అడ్డుకట్ట వేయాలి. ఐరాస తన సత్తా చాటాలి. శాశ్వత శాంతి స్థాపనకు ఐరాసతో పాటు అగ్ర రాజ్యాలు కూడా నడుం బిగించాలని కోరుకుందాం.

# భారత్‌లో విలీనానికి నైజాం తీరు

1947 నవంబర్ 29 తేదీకి ఒక ప్రత్యేకత ఉంది. హైదరాబాద్ రాష్ట్రంలో స్వాతంత్ర్యానికి పూర్వం ఉన్న స్థితే కొనసాగాలని నిజాం – భారత ప్రభుత్వం మధ్య ఒప్పందం కుదిరిన రోజు. ఈ దిన పూర్వాపరాలు ఒక్కసారి మననం చేసుకునే చిరు ప్రయత్నం ఇది.యావత్ భారత దేశానికి స్వాతంత్ర్యం సిద్ధించినా, నైజాం పాలిత హైదరాబాద్ రాజ్యానికి మాత్రం స్వాతంత్ర్యం రాలేదు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చే నాటికి దేశవ్యాప్తంగా 565 సంస్థానాలు ఉండేవి. బ్రిటీష్ పాలకులు స్వాతంత్ర్యం ఇస్తూనే... సంస్థానాలు ఇండియాలో కలవాలో లేదో నిర్ణయించుకునే అవకాశం సదరు పాలకులకే ఇచ్చారు. ఫలితంగా... మూడు సంస్థానాలు ఇండియాలో కలవలేదు. అవి కాశ్మీర్, జునాఘడ్, హైదరాబాద్ (నైజాం). ఆ పరిస్థితుల్లో ఉక్కుమనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్... ప్రత్యేక శ్రద్ధ పెట్టి... జునాఘడ్ సంస్థానాన్ని భారత్‌లో కలిసేలా చేశారు. నైజాం నవాబ్ మాత్రం విలీనానికి ఒప్పుకోలేదు. అప్పట్లో రాజాకార్ల పేరుతో ప్రత్యేక సైన్యాన్ని తయారుచేసిన ఖాసిం రజ్వీ... మారణకాండకు తెగబడ్డారు. స్వాతంత్ర్యం వచ్చాక దాదాపు 13 నెలలపాటూ... తెలంగాణ ప్రజలు చూడని నరకం లేదు. కనీసం తినడానికి తిండి, తాగడానికి నీళ్లు కూడా లేకుండా చేశారు. పొట్ట కూటికోసం వర్తక వ్యాపారాలకై వచ్చిన శ్వేత జాతీయులు, రవి అస్తమించని బ్రిటిష్ సామ్రాజ్యంలో సమస్త భారతావనిని అంతర్భాగం చేసుకోగా, ఎన్నో సుదీర్ఘ పోరాటాలు, ఎందరో మహనీయుల త్యాగాల ఫలితంగా దేశానికి స్వాతంత్ర్యం సాధించినా, నిజాం ఏలుబడిలో ఉన్న తెలంగాణ ప్రాంతం స్వతంత్రం కావడానికి సంవత్సరంకు పైగా సమయం పట్టింది. 1724–1948 మధ్యకాలం 224 సంవత్సరాల పాటు 8 తెలంగాణ జిల్లాలు, 5 మరట్వాడా జిల్లాలు, 3 కర్ణాటక జిల్లాలతో కలిపి 16 జిల్లాల హైదరాబాద్ రాష్ట్రం మూడు భాషలతో కొనసాగింది. హైదరాబాద్ సంస్థానాధీశుడు ఏడవ నిజాం నవాబు మీర్ ఉస్మాన్ అలీఖాన్ పరిపాలనా చివరి అంకంలో ఖాసిం రజ్వీ నేతృత్వంలో రజాకార్ల దళాల దురాగతాలు సహించరానివైనాయి. ఉద్యమ కారులను గురి చేసిన క్రూరాతిక్రూర అమానుష చిత్రహింసలకు హద్దులు లేకుండా పోయాయి. 90 రకాల పన్నుల విధింపే కాకుండా తమ పలుకు బడిలోని ప్రజలను బానిసలుగా చూస్తూ , వెట్టి చాకిరీలు చేయించుకున్నారు. ప్రజల సొమ్ముతో జల్సాలు చేసు కున్నారు. ఎదిరిస్తే కాల్చి చంపారు. మత మార్పిడులు బలవంతంగా చేశారు. తెలుగు వారి సంస్కృతి సంప్రదాయలను అణచి వేశారు. స్థానీయ భాషలను, అనాదిగా ఉన్న సంప్రదాయాలను హీనంగా చూశారంటే తెలుగు వారి దుర్గతి స్పష్టమవుతుంది. స్వామి రామానంద తీర్థ నాయకత్వంలో ఆర్యసమాజ్, కమ్యూనిస్టుల ఆధ్వర్యంలో సాయుధ పోరాటాలు, కవులు, రచయితలు తమతమ పాత్రలు నిర్వహించి, నిజాం పాలనకు వ్యతిరేకంగా ప్రజా చైతన్యానికి కృషి సల్పారు. నల్గొండలో పురుడు పోసుకున్న నిజాం వ్యతిరేక పోరాటం రాజ్యం అంతటా విస్తరించింది. రావి నారాయణ రెడ్డి, చంద్ర రాజేశ్వరరావు , మల్లు స్వరాజ్యం, ఆరుట్ల కమలా దేవి, బొమ్మగాని ధర్మభిక్షం, మాడపాటి హన్మంతరావు , సురవరం ప్రతాపరెడ్డి, కాళోజీ నారాయణరావు, దాశరథి, షోయబుల్లా ఖాన్, అనభేరి ప్రభాకర్ రావు, జమలాపురం కేశవరావు, లక్ష్మీనర్సయ్య, బద్ధం ఎల్లారెడ్డి, మగ్ధూం మొహియుద్దీన్, దొడ్డి కొమురయ్య, కోదాడ నారాయణరావు , బెల్లం నాగయ్య, సింగిరెడ్డి భూపతిరెడ్డి, రాంజీగోండు, కొమురం భీం, రఘునాధరావు కాచే , అలుగు వీరమ్మ, కిషన్ మోదాని, లక్క కిష్టయ్య, బత్తిని మొగిలయ్య, కాటం లక్ష్మీ నారాయణ, మర్రి చెన్నారెడ్డి, వందేమాతరం రాంచందర్ రావు , కర్నె వెంకట కేశవులు ఒక్కరేమిటి... వివిధ పోరాట మార్గాలలో, ఎందరో త్యాగధనులు తమతమ పాత్రలను పోషించి, ప్రాణాలను ఫణంగా పెట్టారు. నారాయణరావు పవార్, శంశా బాద్ గంగారామ్ తో కలిసి ఏకంగా నిజాం పైనే బాంబులు విసిరి సంచలనం సృష్టించారు. దాశరథి కారాగారంలో గోడలపై నిజాం వ్యతిరేక కవితలు రాశారు. కాళోజి, సుద్దాల హనుమంతు, యాదగిరి లక్ష్మీనారాయణ లాంటి వారు జన బాహుళ్య కవితలల్లారు. ఇలా నిజాం వ్యతిరేక పోరాటాలు వివిధ రూపాల్లో ఉద్ధృతం అయిన వేళ.. రజాకార్ల ఆగడాలు భారత ప్రభుత్వానికి, నిజాంకు మధ్య జరిగిన అన్ని చర్చలూ విఫలమయ్యాయి. భారత దేశంలో విలీనానికి నిజాం అంగీకరించలేదు. రజాకార్ల ఆగడాలు మితిమీరి పోయాయి. మరోవైపు కమ్యూనిస్టుల సాయుధ పోరాటం సాగుతోంది. హైదరాబాద్ ప్రత్యేక రాష్ట్రంగానైనా, లేక పాకిస్తాన్లో అంతర్భాగంగా నైనా ఉండాలని నిజాం ప్రయత్నిస్తూ, ఐక్య రాజ్య సమితికి నిజాం, భారతదేశంపై ఫిర్యాదు చేయడానికి దూతలను సైతం పంపాడు. పోరాటానికి దేశాల నుండి ఆయుధ సంపత్తిని పొందే కృషి సల్పారు. 1946 – 1948ల మధ్య హైదరాబాదు రాజ్యంలో నెలకొన్న పరిస్థితులు అత్యంత ఉద్రిక్తమైనవి. హైదరాబాదుకు స్వతంత్ర ప్రతిపత్తి కావాలని ఆశిస్తూ, దాన్ని ప్రత్యేక దేశంగా గుర్తించాలని నిజాం ప్రతిపాదించాడు. ఇత్తెహాదుల్ ముస్లిమీన్ సైనిక విభాగమైన రజాకార్ల కు చెందిన ఖాసిం రజ్వి రంగంలోకి దిగడం దానివల్లనే జరిగింది. వాస్తవ పరిస్థితిని నిజాం రాజుకు అర్థమయ్యేలా చెప్పడానికి కేంద్ర ప్రభుత్వం చేసిన ప్రయత్నాలు ఫలించి, 1947 నవంబర్ 29న యథాతథ స్థితి ఒప్పందం కుదిరింది. 1947 ఆగష్టు 15కు పూర్వపు పరిస్థితికి ఒక సంవత్సరం పాటు కట్టుబడి ఉండాలనేది ఈ ఒప్పంద సారాంశం. నవాబు స్వయంగా ఢిల్లీకి వెళ్లి సర్దార్ పటేల్‌ను కలిసి, 1947 నవంబర్ 29వ యధాతథ ఒప్పందంపై మౌంట్‌బాటన్ నిజాం నవాబు సంతకాలు చేశారు. ఒప్పందంలో భాగంగా హైదరాబాదులో భారత్ తరపున ఏజంట్ జనరల్‌గా కె.ఎం.మున్షీ నియమితుడయ్యాడు. అయినా నైజాం, ఆయన నియమిత సైన్యం ఆగడాలు ఆగలేదు. ప్రజల్లో తిరుగుబాటు మొదలైంది. ఆదివాసీలు ఏకమై ఎదురు తిరిగారు. ఎంతో మంది ఉద్యమ నేతలు, కళాకారులు... అందరూ తమ ప్రాణాలు ఫణంగా పెట్టారు. ఉద్యమం అత్యంత తీవ్ర స్థితికి చేరిన స్థితిలో, కేంద్ర ప్రభుత్వం నిజాం సంస్థాన్ని ఇండియాలో కలిపేయమని సర్దార్ వల్లభాయ్ పటేల్‌కి సూచించగా, ఈ క్రమంలోనే "ఆపరేషన్ పోలో," పేరుతో నాటి భారత హోం మంత్రి, ఉక్కు మనిషి సర్దార్ పటేల్ నేతృత్వంలో "పోలీసు చర్య" చేపట్టడం జరిగింది. జనరల్ జె. ఎన్. చౌదరి నాయకత్వంలో 1948 సెప్టెంబర్ 13 న సైనిక చర్య ప్రారంభమైంది. భారత సైన్యం విడివడి విజయవాడ, బీదర్ వైపుల నుండి నలు వైపులా ముట్టడికి ముందుకు సాగాయి. ఓటమిని తప్పించుకో లేని నిజాం, దిక్కు తోచక, లేక్ వ్యూ అతిథి గృహంలో ఉన్న భారత ఏజెంట్ మున్షీని కలిసి, లొంగు బాటు నిర్ణయాన్ని ప్రకటించాడు. బొల్లారం వద్ద నిజాం, సర్దార్ పటేల్ ముందు తలవంచి, లోంగి పోవడంతో, సైనిక చర్య సెప్టెంబర్ 17 న సఫలీకృతమైంది. తద్వారా హైదరాబాద్ రాజ్యం, భారత యూనియన్లో విలీనమైంది. నిజాం ప్రధాన మంత్రి లాయక్ అలీని తొలగించి, ఖాన్ రజ్వీని ఖైదు చేశారు. తర్వాత లాయక్, రజ్వీ పాకిస్తాన్ పారి పోయారు. శాసన సభ రద్దు చేయబడి సెప్టెంబర్ 18న సైనిక చర్యను సఫలం చేసిన జే. ఎన్. చౌదరి, సైనిక గవర్నర్ గా పదవీ బాధ్యతలు స్వీకరించారు . ఎం. కె. వెల్లోడి ముఖ్యమంత్రి గా, నియుక్తు లైనారు. 1956 ఏప్రిల్ 1న నిజాంకు , భారత ప్రభుత్వానికి ఒప్పందం కుదిరి, నిజాంకు ఏడాదికి పన్నులు లేకుండా, యాభై లక్షల రూపాయల భరణం చెల్లింపు కు, ప్రపంచంలో నిజాం ఎక్కడికి వెళ్ళినా హైదరాబాద్ పూర్వపు రాజుగా బిరుదులు కొనసాగింప బడేందుకు, ప్రభుత్వం అంగీకరించింది. అలా 1956 అక్టోబర్ 31 వరకు నిజాం రాజ్ ప్రముఖ్ గా కొనసాగారు.

# కేసీఆర్ ఆమరణ దీక్ష పూర్వాపరాలు



2009 నవంబర్ 29... తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఉద్యమ, రాష్ట్ర ఏర్పాటులో సువర్ణాక్షరాలతో లిఖించ బడిన దినం. ప్రత్యేక రాష్ట్ర ఉద్యమ గతిని మార్చేసిన చారిత్రక సందర్భం. నాలుగున్నర కోట్ల ప్రజలను ఒక్క టి చేసి, ఊరూ వాడను ఏకం చేసి, ముక్తకంఠంతో ఉద్యమ అగ్రనేత కు యావత్ తెలంగాణ ప్రజలు మద్దతుగా నిలిచిన రోజు. తెలంగాణ రాష్ట్ర సాధనే ఏకైక లక్ష్యంగా తెరాసను స్థాపించి, లక్ష్య సాధనకై, ఎన్ని ఒడిదొడుకులు ఎదురైనా వెరవక, అలుపెరుగని పోరాట స్ఫూర్తితో, లక్ష్య సాధన పై అకుంఠిత విశ్వాసంతో, మరణ శాస నాన్ని స్వయంగా లిఖించుకుని, సంతకించ డానికి సంసిద్ధమై ప్రాణ త్యాగానికి తెరాస అధినేత సిద్ధమైన రోజు. అదే కేసీఆర్ ఆమరణ దీక్ష ప్రారంభానికి సిద్ధమైన రోజు. కేసీఆర్ త్యాగ నిరతే ప్రత్యేక రాష్ట్ర ఆవిర్భావానికి పునాది యనేది వివాద రహిత అంశం. కాదనలేని వాస్తవం. 2009 నవంబర్ 29న తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ మొదలు పెట్టిన ఆమరణ దీక్ష మలి దశ ఉద్యమంలో కీలక ఘట్టంగా నిలిచి, ఢిల్లీ పాలకుల చేత రాష్ట్ర ఏర్పాటు ప్రకటనకు మూలమైన నేపథ్యం, కేసిఆర్ ఆమరణ దీక్ష సందర్భం, క్రమాను గత సంఘటనల క్రమాన్ని మననం చేసుకునే ప్రయత్నం. ఆమరణ నిరాహార దీక్షకు ముందు వ్యూహరచన, మానసిక సన్నద్ధం కోసం 26వ తేదీ సాయంత్రం కేసిఆర్ కరీంనగర్ తీగల గుట్టపల్లిలోని ఉత్తర తెలంగాణ భవన్‌కు చేరుకున్నారు. అప్పటికే దీక్షకు సంబంధించి వాతావరణం వేడెక్కడంతో, ఆయనకు పార్టీ శ్రేణులు అపూర్వ స్వాగతం పలికాయి. మహిళలు ముందుండి వీరతిలకం దిద్దారు. కేసిఆర్ తెలంగాణ భవన్‌లో బస చేయడంతో ప్రభుత్వం కరీంనగర్‌పై ప్రత్యేక దృష్టి నిలిపింది. కేసిఆర్ దీక్షను అడ్డుకోవడానికి 144 సెక్షన్ విధించడం, తెలంగాణ భవన్ వద్ద భారీగా పోలీసులు, ఇంటలిజెన్స్ వర్గాలు చేరడంతో కరీంనగర్‌లో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. కేసిఆర్ ఆమరణ దీక్ష చేపడుతారా, పోలీసులు అడ్డుకుంటారా అనే సంశయం యావత్ తెలంగాణ ప్రజల్లో టెన్షన్. 29న ఉదయం దీక్షకు బయలు దేరకుండా హౌజ్ అరెస్టు చేస్తారని.. మార్గమధ్యలో అదుపులోకి తీసుకుంటారని, దీక్షాస్థలి సమీపంలో అరెస్టు చేస్తారంటూ పలు ఊహాగానాలు చోటు చేసుకున్నాయి. అనాటి అర్ధరాత్రి ఎమి జరగనుందో అని 28వ తేదీ రాత్రి కరీంనగర్‌లో ఉత్కంఠ క్షణక్షణం పెరిగింది. దీక్షను అడ్డుకోవడానికి అన్ని రకాల ప్రయత్నాలు జరిగాయి. ప్రభుత్వం కేసిఆర్ బస చేసిన ఉత్తర తెలంగాణ భవనం వద్ద పెద్ద ఎత్తున పోలీసు బలగాలను మోహరించింది. అర్ధరాత్రి 12 గంటలకు భవన్‌ను పోలీసులు చుట్టు ముట్టారు. పోలీసుల ప్రయత్నాలను ఎదుర్కోవడానికి కార్యకర్తలు, నేతలు కూడా పెద్ద సంఖ్యలో భవన్‌కు చేరుకొని కేసిఆర్ కు అండగా లోపలే ఉండి పోయారు. రాత్రంతా ధూంధాం నిర్వహించారు. కార్యకర్తలు పలుమార్లు పోలీసులపైకి రాళ్లు రువ్వడంతో ఉద్రిక్తత పెరిగింది. 29వ తేదీ ఉదయం తెలంగాణ భవన్‌లోనే మీడియా ప్రతినిధుల సమావేశం నిర్వహించి ప్రభుత్వ దమనకాండను నిరసించారు. ఉత్తర తెలంగాణ భవన్ నుంచి దీక్షకు సిద్ధమయ్యారు. తర్వాత ఉదయం 7.30 గంటలకు తెరాస సిద్ధాంతకర్త ప్రొఫెసర్ జయశంకర్, నాయిని నర్సింహారెడ్డి, కెప్టెన్ లక్ష్మీకాంతరావుతో కలిసి మెదక్ జిల్లా సిద్ధిపేట దగ్గర రంగధాంపల్లిలో ఏర్పాటు చేసిన దీక్షా స్థలికి వాహనంలో బయలు దేరారు. భవన్‌లో కాకుండా మార్గమధ్యలో అరెస్టు చేయాలనే పక్కా వ్యూహంతో పోలీసులు కేసిఆర్ ను వెంబడించారు. కేసిఆర్ కాన్వాయ్ బయలు దేరగానే, కార్తకర్తలు, మీడియా వాహనాలు కాన్వాయ్‌ను అనుసరించకుండా అల్గునూర్ బ్రిడ్జివద్ద నిలిపివేశారు. ఎమ్మెల్యేల వాహనాలను సైతం అనుమతించ లేదు. అత్యంత నాటకీయ పరిణామాల మధ్య అల్గునూరు ఛౌరస్తా వద్ద వాహనాన్ని నిలిపివేసి కేసిఆర్ ను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అరెస్టుకు నిరసనగా అల్గునూరు ఛౌరస్తాలోని రోడ్డుపై కూర్చొని కేసిఆర్ కొద్దిసేపు ఆందోళన చేశారు. కార్యకర్తలు వాహనాల టైర్లలో గాలి తీసి ముందుకు కదలకుండా చేశారు. అక్కడి నుండి కెసిఆర్‌ను మరో వాహనంలో హుజురాబాద్, వరంగల్ మీదుగా పోలీసులు ఖమ్మం తరలించారు. ఆగ్రహించిన కార్యకర్తలు ఆర్టీసీ బస్సు అద్దాలు ధ్వంసం చేశారు. కేసిఆర్ కు మెజిస్ట్రేట్ 14 రోజులు రిమాండ్‌కు ఆదేశించడంతో.. ఖమ్మం జైలుకు తరలించగా, జైలులోనే ఆయన ఆమరణ దీక్ష ప్రారంభించారు. అలా తెలంగాణ భగ్గుమంది. ఉస్మానియా యూనివర్సిటీలో విద్యార్థులు వేల సంఖ్యలో రోడెక్కారు. జైల్లోనే గులాబీ అధినేత దీక్షతో, ఆరోగ్యం క్షీణించడంతో హైదరాబాద్ నిమ్స్ కు తరలించారు. డాక్టర్లు వద్దంటున్నా నిమ్స్ లో కూడా దీక్ష కొనసాగించిన కేసీఆర్ కేంద్రం దిగి వస్తేనే వెనక్కు తగ్గుతానని స్పష్టం చేశారు. కేసీఆర్ ఆరోగ్యం క్షీణిస్తోందన్న సమాచారంతో తెలంగాణలో అగ్గి రాజుకుంది. ఉస్మానియా యూనివర్సిటీ ఉరకలెత్తింది. కాకతీయ విశ్వవిద్యాలయం కదం తొక్కింది. శాతవాహన శివాలెత్తింది. పోలీసులు రబ్బరు బుల్లెట్లు వదిలినా.. బాష్పవాయు గోళాలు పేల్చినా విద్యార్థులు పిడికిళ్లు దించలేదు. డాక్టర్లు, లాయర్లు, ఇంజినీర్లు, మేధావులు, రాజకీయ నాయకులు, టీచర్లు, విద్యార్థులు. కోట్ల గొంతుకలు ఒక్కటయ్యాయి. 10 జిల్లాల్లో ఎటు చూసినా జై తెలంగాణ నినాదమే వినిపించింది. వరుస బంద్ లతో బస్సులు, రైళ్లు స్తంబించి పోయాయి. పరిస్థితి చేయి దాటుతుండడంతో.. అప్పటి ఉమ్మడి రాష్ట్ర ముఖ్యమంత్రి రోశయ్య అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేశారు. ఉమ్మడి రాష్ట్రానికే కట్టుబడి ఉన్న సీపీఎం మినహా మిగిలిన అన్ని పార్టీలు ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటుకు అంగీకరించాయి. ఇదే విషయం స్పష్టం చేస్తూ ఢిల్లీకి నివేదిక కూడా ఇచ్చాయి. చివరికి కేసీఆర్ దీక్ష ప్రారంభించిన 12 రోజులకు.. సరిగ్గా డిసెంబర్ 9.. 2009న కేంద్రం దిగి వచ్చి ప్రత్యేక రాష్ట్ర ప్రక్రియ ప్రారంభిస్తున్నట్లు ఆ రోజు అర్ధరాత్రి.. అప్పటి కేంద్ర హోం మంత్రి చిదంబరం ద్వారా ప్రకటింప చేశారు. ఈ ప్రకటనతో యావత్ తెలంగాణ పులకించి పోయింది. ఆందోళన స్థానంలో హర్షాతిరేకాలు చేరాయి. ధర్నాలు, నిరసన స్థానంలో సంబరాలు, విజయోత్సవాలు కనిపించాయి. అయితే రోజులోనే పూర్తిగా మారి పోయింది. తెలంగాణ ప్రకటనను అడ్డుకునేందుకు.. సీమాంధ్ర ప్రజాప్రతినిధులు రాజీనామాలతో ఒక్కటయ్యారు. సీమాంధ్ర నేతల తీరుతో కేంద్రం కూడా వెనక్కి తగ్గింది. రాష్ట్ర ఏర్పాటు ప్రక్రియను పక్కన పెట్టింది. ఈ ఆలస్యమే తెలంగాణ ఉద్యమకారుల్లో మరింత ఉద్రేకాన్ని రగిల్చింది. చివరగా అన్ని వర్గాల పోరాటంతో తెలంగాణ రాష్ట్రం సిద్ధించింది.



రామ కిష్టయ్య సంగన భట్ల...

# థామస్ ఎడిసన్ ఫోనోగ్రాఫ్ విప్లవం



1877 నవంబర్ 29 ప్రపంచ శాస్త్ర -సాంకేతిక చరిత్రలో ఒక అద్భుతమైన మలుపును తెచ్చిన రోజు. ఆ రోజు థామస్ ఆల్వా ఎడిసన్ తన ప్రయోగశాలలో ఒక చిన్న పరికరాన్ని ఆవిష్కరించి చూపించాడుకానీ ఆ చిన్న పరికరం మానవ జీవితాన్ని శాశ్వతంగా మార్చేసింది. "ఫోనోగ్రాఫ్" అనే ఆ పరికరం శబ్దాన్ని కేవలం రికార్డు చేయడమే కాక, తిరిగి వినిపించ గలిగే అతి ప్రథమ యంత్రం. ఎడిసన్ దీనిని "నా జీవిత ఆవిష్కరణలలో అతి అద్భుతం" అని పేర్కొనగా, ప్రపంచం దీనిని మానవ మేధస్సు సృష్టించిన సంగీత–శబ్ద విప్లవానికి ఆరంభ బిందువుగా గుర్తించింది. ఆ కాలంలో శబ్దాన్ని మనిషి చెవులకు కాకుండా ఒక వస్తువులో నిల్వ చేయవచ్చనే ఆలోచనకే సైన్స్ ప్రపంచం ఆశ్చర్య. పోయింది. ఎడిసన్ మొదట టెలిగ్రాఫ్ యంత్రాల అభివృద్ధిలో నిమగ్నుడై ఉండగా, ఆ యంత్రాల లోపలి సూదులు వెళ్తున్న విధానం అతనికి శబ్ద తరంగాలను యాంత్రికంగా బంధించి మళ్లీ విడుదల చేసే ఆలోచనను కల్పించింది. ఇలాగే వెలసింది "టిన్ ఫాయిల్ ఫోనోగ్రాఫ్"ఒ లోహపు సిలిండర్‌పై తగిలించిన టిన్ పొరపై సూదితో చెక్కబడే శబ్దపు తరంగాలను యాంత్రిక పద్ధతిలో తిరిగి వినిపించే క్రాంతికారి పరికరం. ఎడిసన్ "Mary had a little lamb" అనే వాక్యాన్ని రికార్డు చేసి మళ్లీ వినిపించగా, అక్కడున్నవారంతా ఆశ్చర్యంతో నిశ్శబ్దమయ్యారు. ప్రథమంగా మానవ స్వరం యంత్రం ద్వారా తిరిగి వినబడిన ఆ క్షణమే శబ్ద చరిత్రకు నూతన యుగం ఆరంభమైంది. ఫోనోగ్రాఫ్ ఆవిర్భావం సంగీత ప్రపంచాన్ని పునర్నిర్మించింది. ఇంతకుముందు సంగీతం కేవలం ప్రదర్శనలోనే ఉండేదిబీ రికార్డింగ్ అనేది అసంభవం. ఈ పరికరం వచ్చిన తర్వాతే గాయకులు, వాద్యకారులు, నాటక కళాకారులు తమ కళను శాశ్వతంగా నిలుపుకునే మార్గం పొందారు. అనంతరం గ్రామోఫోన్ రికార్డులు, షెలాక్ డిస్కులు, వినైల్ ఫలకాలు, మాగ్నెటిక్ టేపులు, క్యాసెట్లు, సిడీలు, డిజిటల్ ఆడియో ఇవన్నీ ఈ మొదటి ఫోనోగ్రాఫ్ సూత్రాలే పరిపక్వ రూపాలు. ప్రపంచ సంగీత పరిశ్రమ, రేడియో ప్రసారాలు, ధ్వని శాస్త్ర పరిశోధనలు, సినిమాల నేపథ్య సంగీతం, వాయిస్ ఆర్కైవ్‌లు ఇవన్నీ ఈ ఒక్క ఆవిష్కరణ నుంచి పుట్టిన పుష్కల విభాగాలు. ఎడిసన్ యంత్రం కేవలం శబ్దాన్ని నిల్వ చేయడమే కాదు, రికార్డింగ్‌ను అధ్యయనం చేసే శాస్త్రానికి కొత్త దారి చూపింది. ధ్వని రసాయనిక లక్షణాలు, యాంత్రిక తరంగాల స్వభావం, మానవ స్వరకళా విశేషాలు, సంగీత కోణాలు అన్నింటినీ శాస్త్రీయంగా విశ్లేషించే వ్యవస్థల ఆవిర్భావానికి ఇది కేంద్రబిందువైంది. ప్రపంచంలోని అనేక అరుదైన భాషల ఉచ్చారణలు, జాతి సంగీతాలు, సంస్కృతి–జానపద మాధుర్యాలు శాశ్వతంగా నిలిచి పోవడానికి ఫోనోగ్రాఫ్ ప్రారంభించిన శబ్ద సంరక్షణ సాంకేతికత ప్రధాన కారణం. భారతదేశం లోనూ దీని ప్రభావం త్వరగానే విస్తరించింది. రవీంద్రనాథ్ టాగోర్ కవిత్వం, వాయల్ శ్రీనివాసయ్య వంటి తొలి సంగీత విద్వాంసుల గాన ధ్వనులు, జానపద పాటలు, హరికథలు ఇవి రికార్డు కావడం వల్లే నేటి తరాలకు అందుబాటులో ఉన్నాయి. తెలుగు సంగీత–సాహిత్య చరిత్రలోనూ ఫోనోగ్రాఫ్ అద్భుతమైన స్థానం సంపాదించింది. తాళ్లపాక అన్నమాచార్య కీర్తనలనుంచి తొలి గాయకుల స్వరాలు నేటికీ చరిత్రగా మిగిలి ఉండటం రికార్డు సాంకేతికత వల్లే సాధ్యమైంది. 1877 నవంబర్ 29 కేవలం ఒక యంత్రం ప్రదర్శన రోజు కాదు. మానవ స్వరం, భావోద్వేగాలు, సంగీతం, సంస్కృతిఇవన్నీ కాలాన్ని దాటి ముందుకు సాగడానికి పుట్టిన రోజే. శబ్దాన్ని శాశ్వతంగా మార్చిన ఆ ఆవిష్కరణ నేడు ప్రతి ఇంటిలో ఒక రూపంలో వెలసి ఉంది. మొబైల్ ఫోన్, మ్యూజిక్ ప్లేయర్, రేడియో, పోడ్కాస్టు ఇవి ఫోనోగ్రాఫ్ వారసులు.

# అవగాహన లేని సమావేశం.....

**పార్టీలో విభేదాలు..**
**కడప జిల్లా కాంగ్రెస్ పార్టీలో వర్గ పోరు**
**అసంతృప్తిగా వెళ్లిన కన్యాకుమారి కాంగ్రెస్ పార్టీ ఎంపీ విజయ వసంత్**


ప్రొద్దుటూరు, నవంబర్ 28, (వుదయం ప్రతినిధి) కడప జిల్లా ప్రొద్దుటూరు పట్టణం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ ఇర్ఫాన్ భాష కార్యాలయం నందు శుక్రవారం పార్టీ సమావేశం ఏర్పాటు చేశారు.. అయితే అవగాహన లేని సమావేశం ఏర్పాటు చేశారని ప్రజలలో గుసగుసలు వినబడుతున్నాయి.

ముందుగా ఏర్పాటు చేసుకోవాల్సిన పనులు తమిళనాడు ప్రాంతం నుంచి వచ్చినటువంటి కన్యాకుమారి కాంగ్రెస్ పార్టీ ఎంపీ విజయ వసంత్ వచ్చాక ఆయనను అగౌరపరుస్తూ హడావుడిగా ఫ్లెక్సీ కట్టడం సమావేశం ఏర్పాటు చేయడం చర్చగా మారింది. అంతేకాకుండా కడప జిల్లా కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు శ్రీనివాస్ పార్టీ సమావేశానికి అంతేకాకుండా ఆయనతో పాటు మరికొందరు హాజరయ్యారు మాజీ అధ్యక్షులు శ్రీనివాస్ ను, ప్రొద్దుటూరు కాంగ్రెస్ పార్టీ మాజీ ఎమ్మెల్యే అభ్యర్థి ఎండి నజీర్ ను ఇరువురిని ప్రస్తుత కడప జిల్లా కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ డి విజయ జ్యోతి మరియు ప్రొద్దుటూరు కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ ఇర్ఫాన్ భాష అగౌరపరిచారని అంతేకాకుండా పార్టీలో కలిసికట్టుగా పని చేయకుండా పార్టీని బలోపేతం చేయకుండా పార్టీలో వర్గ విభేదాలు చూపిస్తున్నారని ప్రజలలో గుసగుసలు వినబడుతున్నాయి. ఎందుకంటే సమావేశానికి వచ్చిన నాయకులను,కార్యకర్తలను అగౌరపరుస్తూ పలకరించకుండా చూసి చూడనట్టుగా డి.విజయ జ్యోతి మరియు ఇర్ఫాన్ భాష వర్గ పోరు చూపిస్తున్నారని పార్టీ నాయకుల మధ్య కార్యకర్తలు మధ్య చర్చలు వినిపిస్తున్నాయి. కడప జిల్లాలో కాంగ్రెస్ పార్టీకి చెడ్డ పేరు తెచ్చే పనులు చేస్తున్నారని ప్రజలలో ఆసక్తిగా చర్చలు జరుగుతున్నాయి. కడప జిల్లాలో కాంగ్రెస్ పార్టీలో ఈ విధంగా రాజకీయం ఉంటే ఏపీ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ షర్మిల దృష్టికి చేరుతున్నాయా లేదా అని ప్రజల్లో చర్చ వినిపిస్తుంది. మరి కడప జిల్లా కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ పదవి డి విజయ్ జ్యోతి కి ఇంచార్జ్ పదవి ఇంకా అప్పగిస్తారా.... లేదా అప్పగించరా.... అని చర్చలు వినిపిస్తున్నాయి. ప్రొద్దుటూరు విషయానికి వస్తే సీనియర్ నాయకులు కాంగ్రెస్ పార్టీ మాజీ ఎమ్మెల్యే అభ్యర్థి ఎండి నజీర్ సమావేశానికి హాజరయ్యారు కానీ ప్రస్తుత కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఇర్ఫాన్ భాష చూసి చూడనట్టు పలకరించకుండా ఆహ్వానించకుండా వర్గ విభేదం, వర్గ పోరు నడుస్తుందని నేడు సమావేశంలో క్లియర్ గా అర్థమయ్యిందని ప్రజలలో గుసగుసలు వినపడుతున్నాయి. మరి ముఖ్యంగా చూసుకుంటే పార్టీ సమావేశంలో అసలు కార్యకర్తలే లేరు....నిల్..... అయితే ఇర్ఫాన్ భాష మీడియా ముందు పబ్లిక్ సిటీ కోసం ఎగిరెగిరి పడుతుంటారు అని ప్రజలు అంటున్నారు. పార్టీని బలోపేతం చేయకుండా విభేదాలు చూపిస్తున్నారని స్థానిక ప్రజలు ప్రశ్నిస్తున్నారు. మీడియా ముందు ఎగిరెగిరి పడకుండా పార్టీ బలోపేతం కోసం కలిసికట్టుగా పనిచేయాలని ప్రజలలో చర్చలు వినిపిస్తున్నాయి.... అయితే శుక్రవారం ప్రొద్దుటూరు పట్టణంలో కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఇర్ఫాన్ భాష కార్యాలయంలో సమావేశానికి ముఖ్యఅతిథిగా వచ్చినటువంటి తమిళనాడు ప్రాంతం కన్యాకుమారి ఎంపీ విజయ వసంత్ వచ్చారు. అయితే పార్టీ సమావేశంలో కడప జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకుల పని తీరు చూసి అసంతృప్తిగా వెళ్లినట్టు సమాచారం.కడప జిల్లాలో కాంగ్రెస్ పార్టీ టికెట్ ఎవరికీ దక్కుతుందో వేచి చూడాలి మరి.... అసలు కాంగ్రెస్ పార్టీ ప్రస్తుత కడప జిల్లా ఇన్చార్జ్ పదవి డి.విజయ జ్యోతి ఉంటుందా లేదా మరియు ప్రొద్దుటూరు కాంగ్రెస్ పార్టీ ప్రస్తుత ఇంచార్జ్ ఇర్ఫాన్ భాష పదవి ఉంటుందా లేదా అని ప్రజలు ఆసక్తిగా వేచి చూస్తున్నారు...

## అధికారంలో వుంటే గుర్తు రాని రైతులు నేడు జగన్ కు గుర్తు రావడం హాస్యాస్పదం




ప్రొద్దుటూరు, నవంబర్ 28, (వుదయం ప్రతినిధి)జగన్ కు గత 5 సంవత్సరాలు అధికారంలో వుంటే గుర్తు రాని రైతులు నేడు గుర్తుకు రావడం హాస్యాస్పదంగా వుందని బిజేపి రాష్ట్ర అధికార ప్రతినిధి వంగల శశిభూషణ్ రెడ్డి తెలిపారు. శుక్రవారం ఆయన ప్రొద్దుటూరు కు విచ్చేశారు. ముందుగా స్థానిక మైదుకూరు రోడ్డు లోని ఆర్టీసి బస్టాండ్ వద్ద మహాత్మా జ్యోతి రావ్ పూలే వర్ధంతి సందర్భంగా పూలమాలలు వేసి నివాళి అర్పించారు. అనంతరం వైఎంఆర్ కాలనీలోని బిజేపి పట్టణాధ్యక్షులు 1 నరేంద్ర రావ్ కార్యాలయంలో విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ గత వైసీపీ ప్రభుత్వం రైతాంగాన్ని విస్మరించి, వ్యవసాయాన్ని నట్టేట ముంచిందని వివరించారు. గత ప్రభుత్వంలో ధరల స్థిరీకరణ నిధి ఏర్పాటు చేసి పంటలకు గిట్టుబాటు ధర కల్పిస్తామని తెలిపి, నిధుల కేటాయింపే చేయలేదని దుయ్యబట్టారు. కడప జిల్లాలో రైతులు అధికంగా పండ్ల తోటల పెంపకం చేస్తారని, ఈ రైతులకు డ్రిప్ ఇరిగేషన్ పరికరాలు గతంలో 90 శాతం సబ్సిడీ తో, ఎస్సీలకు 100 శాతం సబ్సిడీ తో అందిస్తే వైసీపీ ప్రభుత్వం ఈ సబ్సిడీ 70 శాతానికి తగ్గించిందని, పిఎం రాష్ట్రీయ కృషి వికాస్ యోజన పథకాన్ని కూడా గత పాలనలో జగన్ రాష్ట్ర ప్రభుత్వ వాటా జమచేయక నిర్వీర్యం చేశారని, పిఎం పసల్ బీమా యోజన పథకాన్ని కూడా వైసీపీ ప్రభుత్వం అటకెక్కించిందని వివరించారు. సామ్ అనే పథకం క్రింద కేంద్రం అందించే వ్యవసాయ పనిముట్లను ఆర్బీకేల ద్వారా వైసీపీ అనూనయులకే అందించారని దుయ్యబట్టారు. గత ప్రభుత్వ పాలనలో బిజేపి కిసాన్ మోర్చా పోరాటాల ఫలితంగానే రైతులకు పంట కొనుగోలు మొత్తాన్ని 3 నుంచి 6 నెలలకు అందించారని వివరించారు. ప్రస్తుతం ఎన్డీయే ప్రభుత్వంలో కేవలం వారం రోజులకే ఈ మొత్తం అందుతోందని, వైసీపీ నిర్వీర్యం చేసిన పథకాలు పునరుద్దరించబడ్డాయని స్పష్టం చేశారు. ప్రజలు నిజానిజాలు గమనించాలన్నారు. ఈ కార్యక్రమంలో బిజేపి జిల్లా అధికార ప్రతినిధి భాను ప్రకాష్ రెడ్డి, ప్రొద్దుటూరు అర్బన్ వన్ మండల అధ్యక్షుడు వంకదార నరేంద్రరావు, పట్టణ ప్రధాన కార్యదర్శి చెన్నమోహన్ పట్టణ కార్యదర్శి హరికృష్ణ, సీనియర్ నాయకులు శివకుమార్, భూమిరెడ్డి బాస్కర్ రెడ్డి, చలపతిరావు, ఎస్సీ మోర్చా వెంకటరమణ, రాష్ట్ర కౌన్సిల్ సభ్యురాలు ఎం కుమారి, ఉపాధ్యక్షురాలు రెడ్డి ప్రసన్న, బొల్లవరం ప్రసన్న వెంకటేశ్వర స్వామి కమిటీ సభ్యులు శివనాగిరెడ్డి, బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## నేడు మున్సిపల్ కౌన్సిల్ అత్యవసర సమావేశం

ప్రొద్దుటూరు, నవంబర్ 28, (వుదయం ప్రతినిధి) స్థానిక మున్సిపల్ కార్యాలయంలోని కౌన్సిల్ సమావేశ భవనంలో నేడు అత్యవసర సమావేశం నిర్వహిస్తున్నామని మున్సిపల్ ఛైర్ పర్సన్ భీమునిపల్లె లక్ష్మీదేవి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశంలో అజెండాలో పేర్కొన్న అంశాలపై ప్రధానంగా చర్చ జరుగుతుందని వివరించారు. మున్సిపల్ కౌన్సిలర్లు, కో ఆప్షన్ మెంబర్లు, అధికారులు, సిబ్బంది విధిగా హాజరు కావాలని సూచించారు.

## ఏపీలో మూడు కొత్త జిల్లాల ఏర్పాటుకు ప్రాథమిక నోటిఫికేషన్ విడుదల

**ఏపీలో మూడు కొత్త జిల్లాల ఏర్పాటుకు నోటిఫికేషన్**
**మదనపల్లె, మార్కాపురం, పోలవరం కేంద్రంగా కొత్త జిల్లాలు**
**కొత్తగా ఐదు రెవెన్యూ డివిజన్ల ఏర్పాటు**
***అభ్యంతరాలకు 30 రోజుల గడువు***



మదనపల్లె, నవంబర్ 28, (వుదయం ప్రతినిధి) ఆంధ్రప్రదేశ్‌లో జిల్లాల పునర్వ్యవస్థీకరణలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. మూడు కొత్త జిల్లాలు, ఐదు కొత్త రెవెన్యూ డివిజన్ల ఏర్పాటుకు సంబంధించిన ప్రాథమిక నోటిఫికేషన్‌ను విడుదల చేసింది. మదనపల్లె, మార్కాపురంతో పాటు రంపచోడవరం కేంద్రంగా పోలవరం జిల్లాను ఏర్పాటు చేయనున్నట్లు ప్రభుత్వం స్పష్టం చేసింది. ఈ ప్రతిపాదనలపై ప్రజల నుంచి అభ్యంతరాలు, సూచనలు స్వీకరించడానికి 30 రోజుల గడువు ఇచ్చింది.కొత్త జిల్లాలతో పాటు నంద్యాల జిల్లాలో బనగానపల్లె, శ్రీ సత్యసాయి జిల్లాలో మడకశిర, అనకాపల్లి జిల్లాలో నక్కపల్లి, మదనపల్లె జిల్లాలో పీలేరు, ప్రకాశం జిల్లాలో అద్దంకిని నూతన రెవెన్యూ డివిజన్లుగా ఏర్పాటు చేస్తున్నట్లు నోటిఫికేషన్‌లో పేర్కొన్నారు. ఈ మేరకు రెవెన్యూ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సాయి ప్రసాద్ ఉత్తర్వులు జారీ చేశారు. ప్రజలు తమ అభ్యంతరాలను లిఖితపూర్వకంగా సంబంధిత జిల్లా కలెక్టర్లకు తెలియజేయాలని సూచించారు.ఈ నోటిఫికేషన్‌లో భాగంగా కొన్ని మండలాలను వేరే జిల్లాలకు, రెవెన్యూ డివిజన్లకు మారుస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. కడప జిల్లాలోని ఒంటిమిట్ట, సిద్దోట్ మండలాలను అన్నమయ్య జిల్లా పరిధిలోకి మార్చింది. అదేవిధంగా కోనసీమ జిల్లాలోని మండపేట, రాయవరం, కపిలేశ్వరపురం మండలాలను తూర్పుగోదావరి జిల్లాకు బదిలీ చేసింది. నెల్లూరు, చిత్తూరు జిల్లాల్లోనూ పలు మండలాల రెవెన్యూ డివిజన్లను మారుస్తూ ఉత్తర్వుల్లో పేర్కొంది.

## కడప అమీన్ పీర్ దర్గాను దర్శించుకున్న రాజు వెడ్స్ రాంబాయ్ చిత్రం యూనిట్



కడప, నవంబర్ 28, (వుదయం ప్రతినిధి) హీరో అఖిల్ రాజ్, హీరోయిన్ తేజేశ్వి, డైరెక్టర్ సాయిల్ కాం పాటి, రైటర్ మెట్టపల్లి సురేంద్ర, ఈటివి నీతిన్, ఆర్టిస్ట్ విక్రమ్ ఆదిత్య, చైతన్య జొన్నలగడ్డ, ప్రొడ్యూసర్ రాహుల్ మోపిదేవి.దర్గను దర్శించుకుని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి, దర్గా విశిష్టతను అడిగి తెలుసుకున్న రాజు వెడ్స్ రాంబాయ్ చిత్రం యూనిట్ దర్గాకు రావడం ఆనందంగా ఉంది.సినిమా హిట్ కావడం చాలా సంతోషంగా ఉంది.రాజు వెడ్స్ రాంబాయ్ సినిమాను ప్రతిఒక్కరు ఆదరించండి.రాబోయే రోజుల్లో మరిన్ని సినిమాలు తీయబోతున్నాం...

## పూలే 135వ వర్ధంతి సందర్భంగా నివాళులు అర్పించిన చల్ల రాజగోపాల్ యాదవ్



ప్రొద్దుటూరు, నవంబర్ 28, (వుదయం ప్రతినిధి) పట్టణ టిడిపి అధ్యక్షుడు బీసీ నేత చల్లా రాజగోపాల్ యాదవ్ పూలే 135వ వర్ధంతి సందర్భంగా శుక్రవారం స్థానిక మైదుకూరు రోడ్డు లోని ఆర్టీసి బస్టాండ్ వద్ద ఉన్న పూలే విగ్రహానికి ఆయన పూలమాలలు వేసి నివాళి అర్పించారు. అనంతరం మాట్లాడుతూ జ్యోతీరావ్ ఫులే భారతీయ సామాజిక సంస్కర్త అని, అంటరానితనం, కులవ్యవస్థ నిర్మూలనతో పాటు మహిళోద్ధరణకు కృషి చేశాడని కొనియాడారు. 1873 సెప్టెంబరు 24న పూలే తన అనుచరులతో కలిసి, దిగువ కులాల ప్రజలకు సమాన హక్కులను పొందటానికి సత్యశోధక్ సమాజ్ (సొసైటీ ఆఫ్ సీకర్స్ ఆఫ్ ట్రూత్) ను ఏర్పాటు చేసి, అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం పనిచేసిన ఈ సంఘంలో అన్ని మతాలు, కులాల ప్రజలు కూడా చేరేలా అవకాశం కల్పించారని వివరించారు. అతను, అతని భార్య సావిత్రిబాయి ఫులే భారతదేశంలో మహిళా విద్యకు మార్గదర్శకులని, అతను మహిళలకు, తక్కువ కుల ప్రజలకు విద్యను అందించే ప్రయత్నాలకు ప్రసిద్ధి చెందాడన్నారు. ఫులే బాలికల కోసం మొదటి పాఠశాలను 1848లో పూణేలో ప్రారంభించి, భారతదేశ బాలికల కోసం ఒక పాఠశాల ప్రారంభించిన మొట్టమొదటి స్థానిక భారతీయులుగా పూలే దంపతులు నిలిచారని కొనియాడారు. విద్య యొక్క విశ్వీకరణను సమర్థించిన మొదటి సంస్కర్త కూడా ఆయనే అన్నారు. అటువంటి మహనీయునికి నిజమైన నివాళి ఆయన ఆశయ సాధనే అన్నారు. ఈ కార్యక్రమంలో బిసి నాయకులు చల్లా రవిశంకర్ యాదవ్, మాదాసు మురళీ, కృష్ణయ్య యాదవ్, ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

## ఏపీ రాష్టంలో 'స్క్రబ్ టైఫస్' బ్యాక్టీరియా కలకలం




కడప, నవంబర్ 28, (వుదయం ప్రతినిధి) రాష్ట్రంలో 'స్క్రబ్ టైఫస్' బ్యాక్టీరియా కలకలం రేపుతున్నాయి.26 జిల్లాల్లో పాజిటివ్ కేసులు నమోదయ్యాయి. స్క్రబ్ టైఫస్ అనేది నల్లిని పోలిన చిన్న కీటకం.ఈ కీటకం కుడితే శరీరంపై నల్లని మచ్చ, దద్దుర్లు ఏర్పడతాయి.వారం, పది రోజుల తర్వాత జ్వరం, వణుకు, తలనొప్పి, కండరాల నొప్పులు, జీర్ణ సమస్యల రూపంలో ఇన్‌ఫెక్షన్స్ బయటపడతాయి.చిత్తూరు (379), కాకినాడ (141), విశాఖ (123), కడప (91, నెల్లూరు (86), అనంతపురం (68), విజయనగరం (59)తదితర జిల్లాల్లో పాజిటివ్ కేసులు నమోదయ్యాయి.

## రాష్ట్ర ప్రభుత్వం బీసీలకు అన్యాయం చేసింది బీజేపీ ఆధ్వర్యంలో సమీక్ష సమావేశం



ధర్మపురి నవంబర్ 28(వుదయం విలేకరి):తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలకు 42% రిజర్వేషన్ కల్పిస్తా అని చెప్పి కేవలం17% శాతం మాత్రమే కుదింపు చేసి బీసీలకు అన్యాయం చేసిందని బీజేపీ పట్టణ అధ్యక్షుడు గాజు.భాస్కర్ అన్నారు.ఈ సందర్భంగా గాజు భాస్కర్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ బీసీ లకు అన్యాయం చేసిందని అన్నారు.విద్య, వైద్య స్థానిక ఎన్నికల్లో బీసీ లకు అన్ని విధాలుగా రిజర్వేషన్లు ఇచ్చి బీసీలను ఆదుకుంటామని మోసం చేసిందన్నారు.బీసీల కోసం పనిచేసేది పనిచేస్తున్నది కేవలం భారతీయ జనతా పార్టీ మాత్రమే అన్నారు.రానున్న స్థానిక ఎన్నికల్లో పార్టీలకు అతీతంగా బీసీలందరూ ఏకమై కాంగ్రెస్ కు తగిన బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. కృష్ణకాంత్ అధికారిపై తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ఏదైతే జీవో జారీ చేసిందో అది భారతీయ జనతా పార్టీ తీవ్రంగా వ్యతిరేకిస్తుం దన్నారు.జారీ చేసిన జీవో ను వెనక్కు తీసుకొని అధికారికి మళ్ళీ ఉద్యోగం ఇచ్చి హిందూ సమాజాని కి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి పిల్లి శ్రీనివాస్, జిల్లా కార్యదర్శి బెజ్జారపు లవన్, సీనియర్ నాయకులు నలమాసు వైకుంఠం,బందారి లక్ష్మణ్, స్తంభం కాడి శ్యామ్, ప్రధాన కార్యదర్శి తిరుమందస్ సత్య నారాయణ , కమెరా ప్రభాకర్ ,ఓడేటి అంజన్న, కోడుగంటి కిరణ్, ఉపాధ్యక్షులు అప్పం మల్లేష్, వెలగందుల ప్రణీత్ ,సుంకు మధుసూదన్ , కార్యదర్శులు ఠాగూర్ రాకేష్, కలకోట రాజు, మండలోజి సూరజ్ ,బందారి చేతన్, తదితరులు పాల్గొన్నారు.

## టౌన్ ఆటో యూనియన్ అధ్యక్షుడిగా అబ్దుల్ సాబీర్



జన్నారం, నవంబర్ 28(వుదయం విలేకరి) జన్నారం పట్టణ ఆటో యూనియన్ నూతన కమిటీని శుక్రవారం రోజున ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా ఆటో యజమానులు సమావేశం ఏర్పరచుకున్నారు. ఈ సమావేశంలో జన్నారం పట్టణ ఆటో యూనియన్ అధ్యక్షుడిగా అబ్దుల్ సాబీర్, ఉపాధ్యక్షుడిగా అబ్దుల్ మునీర్, ప్రధాన కార్యదర్శిగా బద్రుద్దీన్ భాష, కోశాధికారిగా సలీం,ముఖ్య సలహాదారులుగా ఎండి నసీర్, మహమూద్ ఖాన్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ట్రాఫిక్ రూల్స్ పాటిస్తూ ప్రయాణికులను సురక్షితంగా తమ గమ్యాలకు చేర్చడమే తమ లక్ష్యమని అన్నారు.నూతనంగా ఎన్నికైన ఆటో యూనియన్ కమిటీకి పలువురు శుభాకాంక్షలు తెలియజేశారు.

## ఎమ్మెల్యేని మర్యాదపూర్వకంగా కలిసిన రాష్ట్ర ఫిషర్మెంట్ ప్రతినిధి నరేష్




జన్నారం, నవంబర్ 28(వుదయం విలేకరి) ఖానాపూర్ ఎమ్మెల్యే వెడుమ బొజ్జు పటేల్ ను టీపీసీసీ రాష్ట్ర ఫిషర్మెంట్ అధికార ప్రతినిధి కల్లెడ నరేష్ కుమార్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం పలు జిల్లాలకు నూతన డిసిసి అధ్యక్షులను నియమించింది.కాగా నిర్మల్ జిల్లా నూతన డిసిసి అధ్యక్షులుగా ఎన్నికైన ఎమ్మెల్యే బొజ్జు ను శుక్రవారం రోజున ఉట్నూర్ క్యాంపు కార్యాలయంలో కలిసి శాలువా కప్పి పుష్పగుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాంగ్రెస్ పార్టీ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి పార్టీ అభివృద్ధికి కృషి చేయాలని నరేష్ కు సూచించారు.

## తపస్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శుల ఏకగ్రీవ ఎన్నిక



ధర్మపురి ,నవంబర్28(వుదయం విలేకరి):తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం ధర్మపురి మండల శాఖ ఎన్నికలు శుక్రవారం ఎస్. హెచ్ గార్డెన్ నందు ఎన్నికలకు రాష్ట్ర శాఖ కార్యదర్శి రొట్టె శ్రీనివాస్ పరిశీలకులుగా వ్యవహరించారు. . అనంతరం అధ్యక్ష, కార్యదర్శుల ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.
అధ్యక్షులుగా బోరపురెడ్డి.శ్రీనివా సరావు, ప్రధాన కార్యదర్శిగా మారంపల్లి రాజేష్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.మండల ఉపాధ్యక్షులుగా బండి ప్రవీణ్,బక్కశెట్టి రవీందర్,కోశాధికారిగా గడిపెల్లి కిరణ్,కార్యదర్శులుగా కాశెట్టి వెంకటరమణ,ఎస్ కన్నం నాయుడు,సంయుక్త కార్యదర్శిగా బుగ్గార పు హరీష్,సహాయ కార్యదర్శులుగా సంద వెంకటేష్ ,ఎస్ రమేష్, చల్ల కృష్ణ,బి మల్లేష్,బి రాజయ్య , మహిళా బాధ్యులుగా ఇందారపు రమాదేవి,రొట్టె సరిత,కాశెట్టి శార ద,గడిపెల్లి అనూష,టి.రేవతి,జి భాగ్యలక్ష్మి,ఎం.మమత లను ఎన్నుకున్నారు.జిల్లా కౌన్సిలర్లుగా బండి మహేష్ కాశెట్టి రమేష్ ,శీలం రాజేష్ కనపర్తి సంతోష్ కాశెట్టి శ్రీనివాస్ గొల్లపల్లి రాజేశ్వర్, గుండ రమేష్, ఎస్ విష్ణు, శ్రావణ్ తదిత రులను ఎన్నుకున్నారు.

## ఎమ్మెల్యే డాక్టర్ యం సంజయ్ కుమార్ ను మర్యాదపూర్వకంగా కలిసిన జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నందయ్య



జగిత్యాల నవంబర్ 28 (వుదయం ప్రతినిధి) జగిత్యాల నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ యం సంజయ్ కుమార్ ని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్ప గుచ్చన్ని అందజేసి శాలువాతో సత్కరించిన జగిత్యాల జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా నూతనంగా నియామకమైన గాజెంగి నందయ్య ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నందయ్య కి ఎమ్మెల్యే డాక్టర్ యం సంజయ్ కుమార్ హార్దిక శుభాకాంక్షలు తెలియజేశారు

## ఆపదలో ఉన్న వారికి సత్వర న్యాయం జరిగేలాప్రతి ఒక్క లాయర్ చూడాలి

**ప్రముఖ న్యాయవాది సావల్ల సత్యనారాయణ**

హైదరాబాద్, నవంబర్ 28 (వుదయం ప్రతినిధి): ప్రముఖ న్యాయవాది సావల్ల సత్యనారాయణ జన్మదిన వేడుకలు నేడు ఘనంగా జరిగాయి. ప్రముఖ సంఘ సేవకుడు కాశమొల్ల కృష్ణ ఆధ్వర్యంలో జేరిగిన ఈ వేడుకల్లో అతని స్నేహితులు జనార్ధన్, నర్సింగ్ రావు, రాజు, కేశవ్, జగన్, యాదగిరి, నర్సింగ్, శ్రీనాథ్, తదితరులు హాజరై జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం సత్యనారాయణ మాట్లాడుతూ ఆపదలో ఉన్న వారికి సత్వర న్యాయం జరిగేలా చూడాలని తన లక్ష్యమన్నారు.

# కస్తూరిబా లో కుక్ గా నియమించి ఆదుకోండి



జయశంకర్ భూపాలపల్లి నవంబర్ 28 (వుదయం జిల్లా ప్రతినిధి): మహాదేవపూర్ కస్తూరిబా గాంధీ పాఠశాలలో కుక్ గా నియమించి ఆదుకోవాలని శకినం దేవక్క జిల్లా కలెక్టర్ కు వినతి పత్రాన్ని అందించినట్లు శుక్రవారం తెలిపింది. ఆమె మాట్లాడుతూ గత 13 సంవత్సరాలుగా తన తల్లి అంబాల మధునమ్మ మహాదేవపూర్ కస్తూరిబా గాంధీ విద్యాలయంలో కుక్ గా విధులు నిర్వహించి వయసు రీత్యా 60 సంవత్సరాలు పూర్తి చేసుకోవడంతో పదవీ విరమణ పొందిందని తెలిపారు. ఆమె స్థానంలో తన కూతురైన నేను గత ఐదు నెలలుగా ఎలాంటి జీతభత్యాలు లేకుండా కుక్ గా విధులు నిర్వహిస్తున్న క్రమంలో ఉద్యోగ నోటిఫికేషన్ పేరుతో తనను కాదని వేరే మహిళను కుక్ గా నియమించుకున్నారని ఆవేదన వ్యక్తం చేసింది. ఎలాంటి జీవనాధారం లేని తన కుటుంబానికి తల్లి చేసిన సేవలను గుర్తించి కుక్ గా నియమించి ఆదుకోవాలని వినతిపత్రంలో కోరినట్లు తెలిపారు మంత్రి శ్రీధర్ బాబు స్పందించి కస్తూరిబా పాఠశాలలో కుక్ గా అవకాశమిచ్చి తన కుటుంబం బజారున పడకుండా ఆదుకోవాలని వేడుకుంటున్నట్లు వెల్లడించింది.

# ఘనంగా మహాత్మా జ్యోతిరావు పూలే 135 వ వర్ధంతి వేడుకలు



భూపాలపల్లి నవంబర్ 28 వుదయం ప్రతినిధి జయశంకర్ భూపాలపల్లి జిల్లా చిట్యాల మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాల కళాశాలలో ప్రిన్సిపాల్ మేకల రమేష్ ఆధ్వర్యంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ వాసాల వెంకటేశ్వర్లు సమక్షంలో మహా త్మ జ్యోతిరావు పూలే 135వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ మహాత్మ జ్యోతిరావు పూలే అప్పుడున్నటువంటి పరిస్థితులలో చదువుకు దూరమైనటువంటి పేదలు నిరుపేదలను చేరదీసి విద్యాబుద్ధులు నేర్పించి చదివే మనిషికి తమ లక్ష్యాన్ని నెరవేరుస్తుందని కష్టాలను దూరంగా ఉంచుతుందని చెప్పిన మహానుభావుడు అని అన్నారు పేదల నిరుపేదల పెన్నిధి బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి విద్య మార్గదర్శి గొప్ప మహనీయుడని కొనియాడారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు రాజు శివ ధనలక్ష్మి సమీరా దివ్య శ్రీలత కలీం రామస్వామి భాస్కర్ పుట్టరాజు సాగర్ పిటి అశోక్ ఎస్సి హాస్టల్ వార్డెన్ వేణు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# బీసీలను నమ్మించి మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం

## బీసీ జేఏసీ ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షుడు వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్



హనుమకొండ, నవంబర్ 28 (వుదయం జిల్లా ప్రతినిధి) : మహాత్మ జ్యోతిరావు పూలే 135వ వర్ధంతి సందర్భంగా హన్మకొండ కాకతీయ యూనివర్సిటీ లోని పూలే దంపతుల విగ్రహాలకు వరంగల్ ఉమ్మడి బీసీ జేఏసీ కమిటీ ఆధ్వర్యంలో పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా బీసీ జేఏసీ చైర్మన్ వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్ మాట్లాడుతూ దశాబ్ద కాలం క్రితమే మహాత్మా జ్యోతి రావ్ పూలే వెనుకబడిన బలహీన వర్గాల ప్రజలు విద్య, ఉద్యగ, రాజకీయ రంగాలలో సమాన వాటా రావాలని కలలు కన్నారు, వారి ఆశయాలకు అనుకూలంగా జనాభాలో 60% ఉన్న బీసీలు మేంమెంతో... మాకు అంత వాటా ఇవ్వాలని పోరాడుతున్న బీసీలకు, ఈ అగ్రవర్ణలకు చెందిన పార్టీలు కనీసం స్పందించటం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను కల్పించిన తర్వాతనే స్థానిక సంస్థల ఎన్నికలకు వెళతామని ప్రగల్బాలు పలికిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బీసీ రిజర్వేషన్లను కల్పించకుండ, కేంద్ర ప్రభుత్వంపై పోరాటం చేయకుండా గతంలో ఉన్న 23% బీసీ రిజర్వేషన్లను 17% నికి కుదించి సర్పంచ్ ఎన్నికలకు వెళ్లడం సిగ్గుచేటన్నారు. బీసీ రిజర్వేషన్లను అడ్డుకుంటున్న బిజెపి పార్టీకి, రిజర్వేషన్లను కల్పించకుండా సర్పంచ్ ఎన్నికలను నిర్వహిస్తూ, రెడ్ల ఆధిపత్యాన్ని కొనసాగిస్తున్న కాంగ్రెస్ పార్టీకి ప్రజలు తగిన గుణపాఠం నేర్పే విధంగా బీసీల పోరాటాన్ని ఉదృతం చేయనున్నట్లు ఆయన తెలిపారు. ఇప్పటికైనా రాజ్యాంగ సవరణ ద్వారా బీసీ రిజర్వేషన్లకు చట్టబద్ధత కల్పించేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అఖిలపక్షంతో ఢిల్లీకి వెళ్లి ప్రధాని మోడీపై ఒత్తిడి పెంచాలని, డిసెంబర్ మొదటి వారంలో జరగనున్న పార్లమెంట్ సమావేశాలను 243 మంది ఇండియా కూటమి పార్లమెంట్ సభ్యులచే పార్లమెంట్ ను స్తంభింప చేసేందుకు కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీని ఒప్పించాలని లేకుంటే ప్రజాక్షేత్రంలో ఆ రెండు పార్టీల ద్వంద వైఖరిని ఎండగడదామని వేణుగోపాల్ గౌడ్ హెచ్చరించారు. ఈ కార్యక్రమం లో బీసీ జేఏసీ రాష్ట్ర, జిల్లా నాయకులు డా. చిర్ర రాజు గౌడ్, దాడి మల్లయ్య యాదవ్, డా. సంగాని మల్లేశ్వర్, బోనగాని యాదగిరి, తమ్మేలా శోభరాణి, భీమగాని యాదగిరి, కాసగాని అశోక్ గౌడ్, సమ్మయ్య, బక్కి అవినాష్ పటేల్, తెల్ల సుగుణ, కిషోర్, ప్రమోద, మానస తదితరులు పాల్గొన్నారు.

# జ్యోతిరావు పూలే ఆశయాలను కొనసాగిద్దాం



మహబూబ్ నగర్ నవంబర్ 28( వుదయం ప్రతినిధి) జ్యోతిరావు పూలే ఒక భారతీయ సంఘ సంస్కర్త, ఆలోచనాపరుడు, సామాజిక కార్యకర్త, పేదలు, మహిళలు, అంటరానివారి జీవితాలను మెరుగుపరచడానికి, కుల వ్యవస్థపై పోరాడటానికి కృషి చేసిన గొప్ప మహానుభావుడు అని బీసీ సమాజ్ రాష్ట్ర కార్యదర్శి, ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు మోడల శ్రీనివాస్ సాగర్ అన్నారు.మహాత్మ జ్యోతిరావు పూలే వర్ధంతి సందర్భంగా పద్మావతి కాలనీలో గల గ్రీన్ బెల్ట్ లోని ఆయన విగ్రహానికి కుల సంఘ ప్రతినిధులు, ప్రజా సంఘాల నాయకులు పూలమాలలు వేసి ఘనంగా వర్ధంతి నివాళులు అర్పించారు.సాంఘిక సమానత్వం, విద్య యొక్క ప్రాముఖ్యతను నొక్కి చెప్పడానికి ఆయన 1873లో 'సత్యశోధక్ సమాజ్' అనే సంస్కరణ సమాజాన్ని స్థాపించిన మహానుభావుడని అణగారిన వర్గాలలో ఆత్మస్థైర్యం నింపడానికి కృషి చేశారనీ కులవ్యవస్థకు వ్యతిరేకంగా పోరాడి, విద్య, సామాజిక సమానత్వాన్ని ప్రోత్సహించింది. మహిళా విద్యకు ప్రాధాన్యతనిచ్చి, అంటరానితనం రూపుమాపడానికి పోరాడిన గొప్ప మహనీయుడని శ్రీనివాస్ సాగర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో జేఏసీ నాయకుడు సారంగి లక్ష్మి కాంత్, కుమ్మర సంఘం జిల్లా అధ్యక్షుడు బుగ్గన్న, జాంగ్ర సంఘం జిల్లా అధ్యక్షుడు బాలరాజ్, జాంగ్ర సంఘం మాజీ అధ్యక్షుడు మహేందర్, నాయి బ్రాహ్మణ సంఘ పట్టణ అధ్యక్షుడు అశ్విని సత్యం, నాయి బ్రాహ్మణ సంఘ నాయకులు కిన్నెర శేఖర్, సగర సంఘం జిల్లా మాజీ అధ్యక్షుడు ప్రేమ్ సాగర్, బీసీ సమాజ్ ఉమ్మడి జిల్లా యూత్ అధ్యక్షుడు పాలమూర్ వెంకటేష్ గౌడ్, బీసీ సమాజ్ దేవరకద్ర నియోజకవర్గం కన్వీనర్ బి.శేఖర్, రజక సంఘం పట్టణ అధ్యక్షుడు చిట్లపల్లి దుర్గేష్, రజక సంఘ నాయకులు మల్లేష్, పాండు తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి ఓసి టు భూ నిర్వాసితులకు తక్షణమే పరిహారం చెల్లించాలి:

## టిఆర్పి జిల్లా అధ్యక్షుడు రవి పటేల్ డిమాండ్



భూపాలపల్లి నవంబర్ 28 వుదయం ప్రతినిధి భూపాలపల్లి నియోజకవర్గం భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలోని టూ ఇంక్లైన్ ఓసి ఫకీర్ గడ్డ ఆకుదారి వాడా హనుమాన్ నగర్ శాంతినగర్ భూ నిర్వాసితులు చేస్తున్న ధర్నాకి తెలంగాణ రాజ్యాధికార జిల్లా అధ్యక్షులు పార్టీ రవి పటేల్, ఎస్పీకే సాగర్ సంపూర్ణ మద్దతు తెలిపారు.బాధిత కుటుంబాలను రాష్ట్ర ప్రభుత్వం సింగరేణి యాజమాన్యం తక్షణమే ఆదుకోవాలి. తెలంగాణ రాజ్యాధికార పార్టీ ఆధ్వర్యంలో డిమాండ్ చేయడం జరిగింది. జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలోని ఓసి టు గేట్ వద్ద పకీరు గడ్డ ఆకుదారివాడ హనుమాన్ నగర్ భూ నిర్వాసితులు చేస్తున్న ధర్నాకి తెలంగాణ రాజ్యాధికార పార్టీ సంపూర్ణ మద్దతు ప్రకటిస్తా ఉన్నది ఈ కార్యక్రమంలో జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షులు రవి పటేల్ రాష్ట్ర నాయకులు వరంగల్ పార్లమెంట్ కాంటెస్ట్ ఎంపీ అభ్యర్థి ఎస్పీ కే సాగర్ పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ గత 18 సంవత్సరాల నుండి తెలంగాణ రాష్ట్ర ఏర్పడిన నాటి నుండి నేటి వరకు భూ నిర్వాసితుల నిర్లక్ష్యం చూపుతోనే ఉంది కనీసం వారికి గతంలో దారి చేసినా ప్యాకేజీలు ఇవ్వడంలో రాష్ట్ర ప్రభుత్వం వైఫల్యం చెందింది ఇప్పటికైన ప్రభుత్వం వివరిస్తున్న తీరును మార్చుకోవాలని తెలంగాణ రాజ్యాధికార పార్టీ డిమాండ్ చేస్తా ఉంది ఆకుదారి వాడా పకీరు గడ్డ లో బ్లాస్టింగ్ జరిగినప్పుడల్లా కెమికల్ స్మెల్ ద్వారా అనేకమైన ప్రజలు క్యాన్సర్ మరియు అనారోగ్య కారణాలవల్ల మరణించిన సందర్భాలు ఎన్నో ఇవేవీ పట్టించుకోకుండా సింగరేణి యాజమాన్యం మరియు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఒకటే కోణంలో ఆలోచిస్తూ ప్రజలను ఓట్ల కొరకు ఉపయోగించుకుంటున్నారు. తప్పితే వారి మంచి చెడ్డలు చూడడం లేదు ఈ తీరును తెలంగాణ రాజ్యాధికార పార్టీ తీవ్రంగా ఖండిస్తా ఉన్నది కావున ఇప్పటికైనా ప్రభుత్వము మరియు జిల్లా కలెక్టర్ స్థానిక జీఎం భూపాలపల్లి తో తక్షణమే విచారణ జరిపించి వాస్తవాలను సేకరించి గతంలో జారీ చేయబడిన ఆర్ ఎం ఆర్ ప్యాకేజీని అమలు చేసి భూనిర్వాసితులు పడుతున్న ఇబ్బందుల పట్ల జాప్యం చేయకుండా వారికి న్యాయం చేయాలని తెలంగాణ రాజ్యాధికార పార్టీ డిమాండ్ చేస్తూ ఉంది లేని పక్షాన ఈ పోరాటానికి తెలంగాణ రాజ్యాధికార పార్టీ పూర్తి మద్దతు నిస్తూ వాళ్లకు ముందు అడు గుగా ఉంటూ వాళ్లకు న్యాయం చేకూరాంతవరకు అండగా ఉంటుందని ప్రభుత్వాన్ని మరియు అధికారం హెచ్చరిస్తున్నాం. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాజ్యాధికార పార్టీ జయశంకర్ భూపాలపల్లి జిల్లా నాయకులు జిల్లా మహిళా విభాగం అధ్యక్షురాలు సామల శ్రీలత. జిల్లా నాయకులు సంపత్, మామిడి శ్రీకాంత్, గంధం రాకేష్, కళ్యాణ్,శ్రీను, జస్వంత్, శ్రీధర్, చంద్రశేఖర్, అశోక్, రాంబాబు,శ్రీకాంత్, వివేక్, వడ్డే శ్రీను, తదితరులు జిల్లా నాయకులు మండల పార్టీ నాయకులు ముఖ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

# క్రమశిక్షణాయుత జీవనంతోనే ఆదర్శ పౌరులుగా ఎదుగుతారు– అదనపు కలెక్టర్, జిల్లా విద్యాశాఖ అధికారి ఏ వెంకటరెడ్డి




హనుమకొండ, నవంబర్ 28 (వుదయం జిల్లా ప్రతినిధి): జన విజ్ఞాన నివేదిక హనుమకొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి చెకుముకి సైన్స్ సంబరాలు జెవివి హనుమకొండ జిల్లా అధ్యక్షుడు కాజీపేట పురుషోత్తం అధ్యక్షతన శుక్రవారం నాడు సెంటిపీటర్స్ సెంట్రల్ పబ్లిక్ స్కూల్లో నిర్వహించబడ్డాయి. ప్రారంభ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన జిల్లా అదనపు కలెక్టర్ మరియు జిల్లా విద్యాశాఖ అధికారి ఎ వెంకట్ రెడ్డి విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ విద్యార్థి దశలో క్రమశిక్షణ జీవనం అలవర్చుకున్నప్పుడే ఆదర్శ పౌరునిగా ఎదుగుతారు అన్నారు. మనమంతా ఇప్పుడు శాస్త్ర సాంకేతిక యుగంలో ఉన్నాం, భారదేశం ఉత్పత్తి రంగంలో స్వావలంబన కోసం కృషి చేస్తున్నది అందులో రేపటి పౌరులుగా మీరంతా భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. శాస్త్రవేత్తలతో ముఖాముఖిలో భాగంగా నిట్ ఆచార్యులు ఆచార్య ఆంజనేయులు, ఆచార్య రామారావు, ఆచార్య కృష్ణానంద్, ఆచార్య లక్ష్మారెడ్డి, ఆచార్య కేశవరావు శాస్త్ర సాంకేతిక రంగాలు మెరుగైన జీవనానికి ఎలా ఉపయోగపడుతున్నాయో తెలుపుతూ విద్యార్థుల, ఉపాధ్యాయుల సందేహాలను నివృత్తి చేశారు. లయన్స్ క్లబ్ జిల్లా గవర్నర్ లయన్ డాక్టర్ చంద్రశేఖర్ ఆర్య, సెంట్ పీటర్స్ సెంట్రల్ పబ్లిక్ స్కూల్ ప్రిన్సిపాల్ గోపు మథ్యూస్ రెడ్డి లు విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ విద్యార్థులు అంది వచ్చే ప్రతి అవకాశాన్ని వినియోగించుకోవాలని విద్యార్థులకు స్ఫూర్తివంతమైన సందేశాన్ని ఇచ్చారు. హన్మకొండ జిల్లాలోని 14 మండలాల నుండి మండల స్థాయిలో ప్రథములుగా నిలిచిన 171 మంది విద్యార్థులు చెకుముకి సైన్స్ టాలెంట్ పోటీలలో పాల్గొనగా, ప్రభుత్వ జిల్లా పరిషత్ పాఠశాల విభాగంలో ప్రభుత్వ మర్కజి ఉన్నత పాఠశాల, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఒంటిమామిడిపల్లి, బాలికల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పరకాల, ప్రభుత్వ రెసిడెన్షియల్ పాఠశాలల విభాగంలో మహాత్మ జ్యోతిబాపూలే పాఠశాల శాయంపేట, తెలంగాణ మోడల్ స్కూల్ ఇందిర నగర్ ఎలుకతుర్తి, తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ బాలుర పాఠశాల పరకాల. ప్రైవేట్ యాజమాన్య పాఠశాలల విభాగంలో తేజస్వి పబ్లిక్ స్కూల్ హంటర్ రోడ్, సెంట్ గాబ్రియల్ ఉన్నత పాఠశాల ఫాతిమానగర్, ఢిల్లీ పబ్లిక్ స్కూల్ పెద్ద పెండ్యాల, గ్రీన్ ఉడ్ ఉన్నత పాఠశాల హసన్ పర్తి, శ్రీనివాస రామానుజన్ ఒలంపియాడ్ స్కూల్ ఉనికి చర్ల, ఏకశిలా ఉన్నత పాఠశాల ఫున్నెల్, పాఠశాలల విద్యార్థులు రాత పరీక్షలో ప్రతిభ కనబరిచి స్టేజి క్విజ్ కు అర్హత సాధించాయి.ఆచార్య ఆంజనేయులు, ఆచార్య లక్ష్మారెడ్డి, ఆచార్య రాములు, ధర్మ ప్రకాష్, స్టేజి క్విజ్ మాస్టర్లుగా వ్యవహరించి ప్రభుత్వ రెసిడెన్షియల్ పాఠశాలలకు, ప్రైవేటు యాజమాన్య పాఠశాల విద్యార్థులకు వేరువేరుగా స్టేజి క్విజ్ నిర్వహించగా ప్రభుత్వ పాఠశాలల విభాగంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఒంటిమామిడిపల్లి, రెసిడెన్షియల్ పాఠశాలల విభాగంలో తెలంగాణ మోడల్ స్కూల్ ఎల్కతుర్తి, ప్రైవేటు పాఠశాలల విభాగంలో డిల్లీ పబ్లిక్ స్కూల్ పెద్దపెండ్యాల,.తెలుగు మీడియం పాఠశాలల విభాగంలో జడ్పీహెచ్ఎస్ కొకొండ జిల్లా స్థాయిలో ప్రథములుగా నిలిచి రాష్ట్రస్థాయి చెకిముకి సంబరాలకు అర్హత సాధించాయి. గెలుపొందిన విద్యార్థులకు ఏసిపి కె విజయకుమార్ చేతుల మీదుగా బహుమతి ప్రధానం జరిగినది. ఈ కార్యక్రమంలో సెంట్ పీటర్స్ పాఠశాల డైరెక్టర్ గోపు సునీతరెడ్డి, జనవిజ్ఞాన వేదిక జిల్లా ప్రధాన కార్యదర్శి రామంచ బిక్షపతి, కోశాధికారి పరికిపండ్ల వేణు, ఉపాధ్యక్షులు శ్రవణ్ కుమార్, ఉమామహేశ్వర రావు, విద్యా విభాగం కన్వీనర్ బిక్షపతి, కార్యదర్శులు మొగిలి, శ్రీనివాస్,జె వి వి బాధ్యులు వెంకటస్వామి, వందన, బిక్షపతి, శ్రీనివాస్, వివిధ మండలాల నుండి విచ్చేసిన జన విజ్ఞాన వేదిక చెకుమకి మండల బాధ్యులు, గైడ్ టీచర్లు, తల్లి దండ్రులు పాల్గొన్నారు.

# గ్రామపంచాయతీ ఎన్నికలపై ప్రజలలో చర్చల సందడి



జయశంకర్ భూపాలపల్లి నవంబర్ 28(వుదయం జిల్లా ప్రతినిధి):ఎన్నికల కమీషన్ స్థానిక సంస్థల ఎన్నికలకు పచ్చజెండా ఊపిన నేపథ్యంలో మహాదేవపూర్ లో గ్రామపంచాయతీ ఎన్నికలపై ప్రజలు చర్చలు జరుపుతుండడంతో ఎన్నికల సందడి మొదలైంది దాదాపు రెండు సంవత్సరాల తర్వాత ఎన్నికలు నిర్వహణకు ఎన్నికల కమిషన్ ఆదేశించడంతో గ్రామాలలో అభివృద్ధి జరుగుతుందని ప్రజలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు ఇదిలా ఉంటే మహాదేవపూర్ సర్పంచ్ రేసులో మాజీ ప్రజా ప్రతినిధులు ఉన్నట్లు తెలుస్తోంది జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ గ్రామానికి జనరల్ మహిళా రిజర్వేషన్ రావడంతో ఈసారి సర్పంచ్ ఎన్నికల్లో మాజీ జడ్పీటీసీలు హసీనా బానో అక్బర్ ఖాన్,గుడాల అరుణ శ్రీనివాస్,మాజీ ఎంపీపీ రాణీ బాయి రామారావు, కాటారం మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ పెండ్యాల మమతా మనోహర్,మాజీ వార్డు సభ్యురాలు కేదారి గీతాబాయి జ్యోతీశ్వర్ రావు సర్పంచ్ బరిలో నిలిచే అవకాశాలు ఉన్నాయని గ్రామ ప్రజల్లో చర్చలు మొదలయ్యాయి కాంగ్రెస్ పార్టీ తరఫున మాజీ జడ్పీటీసీలు హసీనా బానో అక్బర్ ఖాన్,గుడాల అరుణ శ్రీనివాస్,మాజీ ఎంపీపీ బన్సోడ రాణీ బాయి రామారావు పోటీ చేయడానికి సిద్ధంగా ఉండగా,బి ఆర్ ఎస్ పార్టీ నుండి కాటారం మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ పెండ్యాల మమతా మనోహర్, కేదారి గీతాబాయి జ్యోతీశ్వర్ రావు పోటీ చేస్తారనే చర్చలు గ్రామంలో ఊపందుకున్నాయి.ఇదిలా ఉంటే బరిలో నిలుస్తామనే మాజీ ప్రజా ప్రతినిధులు దాదాపు మూడు,నాలుగు దశాబ్దాలుగా రాజకీయ అనుభవం గల కుటుంబాలు కావడం విశేషం.ఈ నేపథ్యంలో ఎవరికి వారు రాజకీయ చతురత చూపిస్తూ ఓటర్లను ఆసన్నం చేసుకునే పనిలో ఉన్నారు అయితే సర్పంచ్ ఎన్నికల్లో పార్టీల గుర్తులు పార్టీ బలగం కార్యకర్తల తోడు ఎంతైనా అవసరం ఉంటుందని పార్టీ గుర్తులు ఉంటేనే గెలుపు అవకాశాలు ఎక్కువగా ఉండవచ్చనే చర్చలు ఉన్నాయి.హసీనా బానో,గుడాల అరుణ,బన్సోడ రాణీ బాయి, పెండ్యాల మమతా మనోహర్,లకు అపార రాజకీయ అనుభవం ఉంది.కేదారి గీతా బాయి కి కొంత అనుభవం తక్కువ ఉన్నా తనదైన శైలిలో ధైర్యంతో ముందుకెళ్ళే మహిళగా పేరుంది.ఇదిలా ఉంటే బిజెపి పార్టీ నాయకులు సర్పంచ్ గా పోటీ చేసే అభ్యర్థి అన్వేషణలో ఉన్నారని,కాంగ్రెస్ పార్టీ నుండి అవకాశం రానివారు బిజెపి పార్టీ తరుపున బరిలో నిలిచే అవకాశాలు ఉన్నట్లు గ్రామంలో చర్చలు సాగుతున్నాయి. అదే కాక గతంలో సర్పంచ్ ఎన్నికల్లో పోటీ చేసి అపజయం పాలైన హసీనాబాను అక్బర్ ఖాన్ లకు ఈసారి ఎన్నికల్లో ఓటర్ల ఆదరణ లభిస్తుందని చర్చలు సాగుతున్నాయి రైతు కుటుంబానికి చెందిన పెండ్యాల మమతా మనోహర్ గత దశాబ్దాల కాలంగా రైతులతో పాటు అన్ని సామాజిక వర్గాలకు చెందిన ప్రజలతో స్నేహపూర్వకంగా కుటుంబమనిషిగా ప్రజలతో కలివిడిగా ఉంటాడని బిఆర్ఎస్ పార్టీ నుండి టికెట్టు పెండ్యాల మమతా మనోహర్ కు ఇస్తే మహాదేవపూర్ సర్పంచ్ గా గెలిచే అవకాశాలు ఉన్నాయని మండల కేంద్రంలోని ప్రధాన కూడలిలా వద్ద తో పాటు పంట చేను కులాల్లో రైతులు సైతం చర్చించుకుంటున్నారు ఏదేమైనా గ్రామ ప్రజల నాడీ తెలుసుకునే చతురత కలిగిన వారు విజయం పొందే అవకాశాలు ఉన్నాయి.ఇదిలా ఉంటే ఈసారి సర్పంచ్ ఎన్నికలను తక్కువ అంచనా వేయలేమని గెలిచేది ఎవరైనా పోటీ మాత్రం గట్టిగా ఉంటుందని రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు.

# బిజెపి అన్ని పంచాయతీల్లో పోటీ చేస్తుంది:నంబూరి రామలింగేశ్వర రావు



సత్తుపల్లి నవంబర్ 28 (వుదయం ప్రతినిధి)బిజెపి అన్ని పంచాయతీల్లో పోటీ చేస్తుందని నంబూరి రామలింగేశ్వర రావు మండల కార్యవర్గ సమావేశంలో తెలిపారు.ఖమ్మం పార్లమెంట్ కన్వీనర్ భారతీయ జనతా పార్టీ సత్తుపల్లి నియోజకవర్గంలోని అన్ని గ్రామ పంచాయతీల్లో మరియు వార్డుల్లో పోటీ చేస్తుందని అధిక స్థానాలు కైవసం చేసుకుంటుందని ఖమ్మం పార్లమెంట్ కన్వీనర్ నంబూరు రామలింగేశ్వర రావు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దొంగల సత్యనారాయణ తెలిపారు. ఈ కార్యక్రమానికి సత్తుపల్లి స్థానిక సంస్థల ఎన్నికల ఇన్చార్జ్ దొంగల సత్యనారాయణ ఖమ్మం పార్లమెంట్ కన్వీనర్ నంబూరి రామలింగేశ్వర రావు పాల్గొని పంచాయతీ సర్పంచ్ అభ్యర్థులను వార్డు మెంబర్లను పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల ప్రక్రియలోనే ఎన్నికలు నిర్వహిస్తామని నిర్వహిస్తామని చెప్పిన రాష్ట్ర ప్రభుత్వం బీసీలు అధిక శాతం ఉన్న గ్రామపంచాయతీలు బీసీలను విస్మరించడం దుర్మార్గం అని అన్నారు కేవలం కేంద్రం ప్రభుత్వం పంచాయితీలకు పంపించే నిధుల కోసమే హడావుడిగా ఈ గ్రామ పంచాయతీ ఎన్నికలు నిర్వహిస్తున్నారని అంటే భారత ప్రధాని శ్రీ నరేంద్ర మోడీ వల్లనే నని వారు తెలిపారు. ప్రజలు అన్ని గమనిస్తున్నారని తప్పకుండా భారతీయ జనతా పార్టీనీ ఆదరిస్తారని బిజెపి బలపరిచిన సర్పంచ్ అభ్యర్థులను గెలిపిస్తారని తెలియజేశారు వేంసూరు మండల అధ్యక్షుడు గొర్ల ప్రభాకర్ రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు భాస్కర్ని వీరంరాజు జిల్లా ప్రధాన కార్యదర్శి నాయుడు రాఘవరావు జిల్లా కార్యదర్శి నాగ సురేందర్ రెడ్డి మండల ప్రబారి మోహన్ రాథోడ్ సీనియర్ నాయకులు బాలకృష్ణారెడ్డి దొడ్డపనేని కృష్ణయ్య అప్పి రెడ్డి మాజీ మండల అధ్యక్షుడు పరస రాంబాబు నాని తదితరులు పాల్గొన్నారు.

# భూక్యా జంపన్న ఆధ్వర్యంలో కంటి ఆపరేషన్లు విజయవంతం..



ములుగు నవంబర్ 28 (వుదయం ప్రతినిధి): ములుగు భూక్యా జంపన్న నిర్వహించిన 23వ విడత ఉచిత కంటి వైద్య శిబిరం బుధవారం రోజున నిర్వహించగా ఆపరేషన్ నిమిత్తం శంకరా కంటి హాస్పిటల్ కు పంపించగా కంటి సమస్యతో బాధపడుతున్న వారిని ఆపరేషన్ విజయవంతంగా చేయించిన భూక్యా జంపన్న ఈరోజు ఆపరేషన్ చేయించుకున్న వారు ములుగు చేరుకున్నారు వారితో భూక్యా జంపన్న వారి యోగక్షేమాలు తెలుసుకొని నెల రోజులు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు అలాగే ఆపరేషన్ చేయించుకున్న ప్రజలు భూక్యా జంపన్న కి నిండు మనసుతో ఆశీర్వదించారు. భూక్యా జంపన్న ఆధ్వర్యంలో ఇప్పటివరకు 23 విడతలుగా నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరాలలో ఇప్పటివరకు 14680 మంది వివిధ గ్రామ ల మండలాల ప్రజలకు ఉచిత బీపీ, షుగర్,ఇతరేతర టెస్టులు చేయించడం జరిగింది అందులో డాక్టర్ల సలహా మేరకు అవసరం రీత్యా ఉచిత మందులు ఇవ్వడం జరిగింది . ఇప్పటివరకు భూక్యా జంపన్న ఆధ్వర్యంలో 2633 మంది పేద ప్రజలకు ఉచిత కంటి ఆపరేషన్ చేయించడం జరిగింది.

# స్కౌట్స్ అండ్ గైడ్స్ నిర్మల్ జిల్లా ఆర్గనైజింగ్ కమిషనర్ గా రాచకొండ ప్రశాంత్



ఖానాపూర్, నవంబర్ 28(వుదయం విలేకరి): ఖానాపూర్ నియోజకవర్గం, నిర్మల్ జిల్లా ది స్కౌట్స్ అండ్ గైడ్స్ ఆర్గనైజింగ్ కమిషనర్ గా రాచకొండ ప్రశాంత్ నియామకం అయ్యారు. జన్నారం మండలం ధర్మారం గ్రామానికి చెందిన రాచకొండ ప్రశాంత్ ను నిర్మల్ జిల్లా కమిషనర్ గా నియమిస్తూ తెలంగాణ స్టేట్ ది స్కౌట్ అండ్ గైడ్స్ ఆర్గనైజింగ్ కమిషనర్ అశోక్ రాజ్ గురువారం ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా ప్రశాంత్ మాట్లాడుతూ విద్యార్థుల్లో సేవాభావం,క్రమశిక్షణ , నాయకత్వ లక్షణాలు సమాజ సేవలను పెంపొందించే విధంగా కృషి చేస్తానని తెలిపారు. ఈ సందర్భంగా ప్రశాంత్ ను పలువురు జన్నారం మండల వాసులు అభినందించారు.

# ఘనంగా జ్యోతిరావు పూలే వర్ధంతి



జన్నారం,నవంబర్ 28(వుదయం విలేకరి): బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం నిరంతరం కృషి చేసిన మహాత్మా జ్యోతిరావు పూలే వర్ధంతిని శుక్రవారం మండల బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా బీసీ కులాల హక్కుల పోరాట సమితి ఉమ్మడి జిల్లా కన్వీనర్ కోదారు చంద్రయ్య, జిల్లా నాయకులు కాసెట్టి లక్ష్మణ్ మాట్లాడుతూ మహాత్మ జ్యోతిరావు పూలే ఆశయాన్ని స్ఫూర్తిగా తీసుకొని బీసీలంతా ఐక్యంగా ఉండి హక్కుల కోసం పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘం నాయకులు, రాగుల శంకర్, కడార్ల నర్సయ్య, ఆడెపు లక్ష్మీనారాయణ, సులువ జనార్దన్, పురుషోత్తం, దాసరి రాజన్న, గుడ్ల రాజన్న, మైనార్టీ నాయకులు ఫజల్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

# క్రిస్మస్ వేడుకలకు ఎమ్మెల్యేకు ఆహ్వానం



మహబూబ్ నగర్ నవంబర్ 28( వుదయం ప్రతినిధి): మహబూబ్ నగరంలో డిసెంబర్ 16వ తేదీన ఎంబి చర్చి ప్రాంగణంలో నిర్వహించనున్న క్రిస్మస్ సెలబ్రేషన్స్ కార్యక్రమానికి ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి ని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎంబి చర్చి పాస్టర్ రేవ.వరప్రసాద్ మర్యాదపూర్వకంగా కలిసి క్రిస్మస్ సెలబ్రేషన్స్ వేడుకల ఆహ్వాన పత్రిక అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మహబూబ్ నగరం మత సామరస్యానికి చిరునామాగా నిలుస్తున్నదని, ప్రతి పండుగను ప్రజలతో కలిసి జరుపుకోవడం తనకు ఆనందం, గర్వకారణమని తెలిపారు. క్రిస్మస్ వంటి పండుగలు యువతలో సానుకూల దృక్పథాన్ని పెంపొందించడంతో పాటు మానవీయ విలువలను బలపరుస్తాయని అన్నారు. నగర ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రేమ, శాంతి, సోదరభావాల సందేశాన్ని వ్యాప్తి చేయాలని ఆయన ఆకాంక్షించారు. అంతేకాక డిసెంబర్ 16న నిర్వహించనున్న క్రిస్మస్ వేడుకలకు తాను హాజరవుతానని హామీ ఇచ్చారు. శాంతియుత వాతావరణంలో అన్ని వర్గాల భాగస్వామ్యంతో క్రిస్మస్ వేడుకలు విజయవంతంగా నిర్వహించాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వినోద్ కుమార్, డేవిడ్, స్టీఫెన్, రాజు, స్థానిక సంఘ నాయకులు, చర్చి కమిటీ సభ్యులు, క్రైస్తవ సంఘ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# ఇంగ్లీష్ ఒలంపియాడ్ పరీక్షలో మోడల్ స్కూల్ విద్యార్థుల ప్రతిభ



తుంగతుర్తి (శాలిగౌరారం), నవంబర్ 28, (వుదయం ప్రతినిధి):మండలస్థాయిలో జరిగిన ఆంగ్ల నైపుణ్యతా పరీక్షల్లో శాలిగౌరారం మండల పరిధిలోని వల్లాల మోడల్ స్కూల్ విద్యార్థులు ప్రథమ స్థానంలో నిలిచారని గైడ్ టీచర్ "చిత్తలూరి సత్యనారాయణ" ఒక ప్రకటనలో తెలియజేశారు. ఇంగ్లీష్ ఒలింపియాడ్ టెస్టు జూనియర్స్ విభాగంలో అత్యధిక మార్కులు సాధించిన "దర్శిత్ భార్గవ్" ప్రథమ స్థానంలో నిలిచి జిల్లా కాంపిటీషన్ కి ఎంపికయ్యారు. అదే విధంగా సీనియర్స్ కేటగిరిలో 9వ తరగతి విద్యార్థి శరణ్య, ఉపన్యాస పోటీల్లో ప్రథమ స్థానంలో నిలిచిన 7వ తరగతి విద్యార్థిని శ్రీ వేద జిల్లా కాంపిటీషన్ కి ఎంపికయ్యారని చిత్తలూరి సత్యనారాయణ తెలిపారు. జిల్లా కాంపిటీషన్ కు ఎంపికైన విద్యార్థులను ప్రిన్సిపాల్ కృష్ణమోహన్, ఉపాధ్యాయులు అభినందించారు.

# నామినేషన్ కేంద్రాన్ని పరిశీలించిన ఎస్ఐ



జన్నారం, నవంబర్ 28(వుదయం విలేకరి) జన్నారం మండలంలోని పలు గ్రామాలలో ఏర్పాటుచేసిన నామినేషన్ కేంద్రాలను ఎస్సై గొల్లపల్లి అనూష పరిశీలించారు. శుక్రవారం రోజున పోనకల్ తదితర గ్రామాలలో ఏర్పాటుచేసిన రెండవ సాధారణ పంచాయతీ ఎన్నికల నామినేషన్ కేంద్రాలను ఆమె పరిశీలించి మాట్లాడారు. నామినేషన్లు వేసే అభ్యర్థులు రిటర్నింగ్ అధికారి వద్ద క్యూ పద్ధతి పాటించాలని కోరారు. ఇతరులను ఏట్టి పరిస్థితుల్లో నామినేషన్ కేంద్రంలోకి రావద్దని సూచించారు.

# దుర్గమ్మ దేవి అమ్మవారికి ప్రత్యేక పూజలలో పాల్గొన్న ఎమ్మెల్యే యశస్విని ఝాన్సీ రెడ్డి



రాయపర్తి నవంబర్ 28 (వుదయం ప్రతినిధి): మండలం కొండూరు గ్రామంలో గ్రామస్థుల ఆహ్వానం మేరకు నిర్వహించిన దుర్గమ్మ దేవి అమ్మవారి ఆలయ ప్రాంగణానికి చేరుకున్న ఎమ్మెల్యే కి గ్రామ పెద్దలు, మహిళా సంఘాలు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం దుర్గమ్మ దేవి అమ్మవారికి ప్రత్యేక పూజలు ఎమ్మెల్యే మామిడాల యశస్వినిరెడ్డి టీపీసీసీ ఉపాధ్యక్షురాలు హనుమండ్ల ఝాన్సీ రెడ్డి చేశారు. సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామ సంస్కృతి సంప్రదాయక పద్ధతులు చేసి గ్రామ ప్రజల అభ్యున్నతి కోసం దుర్గమ్మ దేవీ ఆశీస్సులు గ్రామ ప్రజలందరికీ ఉండాలని వారు కోరారు. ఈ కార్యక్రమానికి మండల అధ్యక్షుడు ఈదులకంటి రవీందర్ రెడ్డి, టిపిసిసి మాజీ కార్యదర్శి బిల్లా సుధీర్ రెడ్డి, మండల నాయకులు ఆకుల సురేందర్రావు, కుందూరు రామ్ రెడ్డి, బొమ్మరి కళ్యాణ్ గౌడ్,రాజు ప్రవీణ్ గ్రామపార్టీ అధ్యక్షులు రాజు , తదితరులు పాల్గొన్నారు.


# నూతన బ్యాంక్ ఖాతా ప్రారంబించడంలో ఆలస్యం కాకుండా చర్యలు తీసుకోవాలి

## - జిల్లా ఎన్నికల అధికారి,జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ



జయశంకర్ భూపాలపల్లి నవంబర్ 28(వుదయం జిల్లా ప్రతినిధి): గ్రామ పంచాయతీ ఎన్నికల్లో పోటీ చేయు అభ్యర్థుల ఎన్నికల వ్యయ వివరాల కోసం నూతన బ్యాంక్ ఖాతా ప్రారంబించడంలో ఆలస్యం కాకుండా చర్యలు తీసుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ బ్యాంకర్లుకు సూచించారు. గ్రామ పంచాయతీ ఎన్నికల్లో పోటీ చేయు అభ్యర్థులు ఎన్నికలు వ్యయ వివరాల ఖర్చులు నమోదుకు ప్రత్యేక బ్యాంక్ ఖాతా ప్రారంభించుటలో ఆలస్యం జరుగుతున్నదని జాప్యం కాకుండా తగు చర్యలు తీసుకోవాలని ఎల్డిఎంకు సూచించారు. జాప్యానికి అవకాశం లేకుండా బ్యాంకర్లు సహకరించాలని తెలిపారు. ఎన్నికల సంగం ఆదేశాల ప్రకారం ఎన్నికల వ్యయాల నిర్వహణ కోసం ప్రతి అభ్యర్థి తప్పనిసరిగా ప్రత్యేకంగా బ్యాంక్ ఖాతా ప్రారంభించాలని తెలిపారు. ఈ సందర్భంగా ఎన్నికల సంగం ఇచ్చిన ముఖ్య సూచనలు ఏంటంటే ఎన్నికల ఖర్చుల నిర్వహణ కోసం ప్రారంభించే నూతన బ్యాంక్ ఖాతా, తప్పనిసరిగా అదే బ్యాంక్‌లో ఉండాల్సిన అవసరం లేదు. ఇతర జాతీయాకృత బ్యాంకుల్లో కూడా తెరవవచ్చు అని ఇప్పటికే ఉన్న బ్యాంక్‌లు నూతన ఖాతా ఇవ్వలేని పరిస్థితిలో, అదే బ్యాంకు తక్షణం కరెంట్ అకౌంట్ సౌకర్యాన్ని కల్పించవచ్చు అని అన్ని బ్యాంకులు ఎన్నికల అభ్యర్థులకు ప్రాధాన్యతా ప్రాతిపదికన బ్యాంక్ ఖాతాలు ప్రారంభించేందుకు జిల్లా స్థాయి బ్యాంకర్ల సమన్వయ కమిటీ ( ఎల్ డి ఎం) ద్వారా సంబంధిత అధికారుల ద్వారా సూచనలు జారీ చేయాలి అని అభ్యర్థులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా బ్యాంకులు తక్షణమే అవసరమైన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఎన్నికల ప్రక్రియ సజావుగా సాగేందుకు అన్ని బ్యాంకులు సమన్వయంతో పనిచేయాలని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు.

# రాష్ట్రస్థాయి రగ్బీ పోటీలకు జడ్. పి. హెచ్. ఎస్ విద్యార్థులు




మహబూబ్ నగర్ నవంబర్ 28( వుదయం ప్రతినిధి): మహబూబాబాద్ లో శనివారం నుంచి వచ్చేనెల 1వ తేదీ వరకు జరిగే రాష్ట్రస్థాయి అండర్ 17 స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ రగ్బీ పోటీలకు చిన్నదర్పల్లి జెడ్పీహెచ్ఎస్ విద్యార్థులు మణికంత, అఖిల్ ఎంపికయ్యారు. ఈ సందర్భంగా వీరు ఉమ్మడి జిల్లా ఎంపికలో వీరు ప్రతిభ కనబరిచి జట్టులో చోటు దక్కించుకున్నారు. కాగా విద్యార్థులను ఎంఈఓ గోపాల్ నాయక్ అభినందించారు. రాష్ట్రస్థాయి పోటీల్లో ప్రతిభచాటాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల జీహెచ్ఎం శైలజ, ఉపాధ్యాయులు రాంచంద్రయ్య, పీడీ వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

# మహాత్మ జ్యోతిరావు పూలే వర్ధంతి.

## - నివాళులు అర్పించిన,. బీసీ సంఘం నాయకులు..



పెద్దపల్లి నవంబర్ 28(వుదయం ప్రతినిధి): పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని, అమర్ నగర్, మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహానికి, పూలవూలలు వేసి, కొబ్బరికాయలుగొట్టి, నివాళులర్పించిన, కాంగ్రెస్ పార్టీ, బిసి నాయకులు, అనంతరం బొడ్డుపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ, మహాత్మ జ్యోతిరావు పూలే, గొప్ప సామాజిక, సంఘసంస్కర్త, కుల నిర్మూలన కోసం, బడుగు బలహీనవర్గాలు, సామాజిక న్యాయం కోసం, అందరూ విద్యను అభ్యసించాలని, కుల వివక్ష లేని సమాజం కోసం, నిరంతరం పోరాటం చేసిన, గొప్ప సామాజిక, నాయకుడు బడుగు బలహీన వర్గాలు, సామాజికంగా, విద్య పరంగా, ఆర్థిక, రాజకీయంగా ఎదగాలని, బీసీలను చైతన్యం, చేయాలని నిరంతరం కృషి చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో, పెద్దపల్లి మాజీ తాజా కౌన్సిలర్లు, బూతగడ్డ సంపత్, తాడూరి శ్రీమన్నారాయణ, నుగిళ్ళ మల్లయ్య, భూషణ వేన సురేష్ గౌడ్, దొడ్డుపల్లి జగదీష్, నంసని శ్రీనివాస్, బూతగడ్డ అజయ్, భీమజు సురేందర్, నక్క సంతోష్, తిరిగి శ్రీనివాస్ గౌడ్, నాగుల మల్యాల రాజేశం, తదితరులు పాల్గొన్నారు..

# ఆదరించండి అభివృద్ధి చేస్తా



ఖానాపూర్, నవంబర్ 28(వుదయం విలేకరి): ఖానాపూర్ నియోజకవర్గ ఇన్చార్జ్ భూక్యా జాన్సన్ నాయక్ ఆదేశాల మేరకు బి ఆర్ ఎస్ వి జిల్లా అధ్యక్షులు ధరణి రాజేష్ తో కలిసి పులిమడుగు సర్పంచ్ అభ్యర్థి గా సుజాత శ్యామ్ నామినేషన్ దాఖలు చేశారు. ఈ సందర్భంగా సుజాత శ్యామ్ మాట్లాడుతూ..అభివృద్యే మా లక్ష్యం అని గ్రామం కోసం మీ సేవకుడిగా పని చేస్తానని పారదర్శక పాలన సమాన అభివృద్ధిగా పని చేస్తానని కోరారు. మీ నమ్మకమే నా బలంగా పని చేస్తానని పేర్కొన్నారు ప్రజలతో కలిసి గ్రామ అభివృద్ధి కోసం నిరంతరం శ్రమిస్తానని ప్రతి కుటుంబానికి మేలు చేసేలా గ్రామంలోనే ఉంటూ ప్రజల సంక్షేమమే ధ్యేయంగా పని చేస్తానన్నారు గ్రామ అభివృద్ధికి కట్టుబడి ఉంటానని మీ ఆశీర్వాదమే నా గెలుపుకు లక్ష్యమని అన్నారు. వాగ్దానాలే కాదు పనిచేసే నా సంకల్పమని ఈ ఒక్కసారి సర్పంచ్ గా నన్ను గెలిపించి ఆశీర్వదించండి గ్రామ అభివృద్యే లక్ష్యంగా పని చేస్తానని తెలిపారు.

# ప్రత్యేక అవసరాలు గల పిల్లలకు పునరావాసం కల్పించాలి జిల్లా కలెక్టర్ శిక్త పట్నాయక్



నారాయణపేట టౌన్ నవంబర్ 28( వుదయం ప్రతినిధి): ప్రత్యేక అవసరాలు గల పిల్లలకు పునరవాసం కల్పించేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ సూచించారు. జిల్లా మహిళా అభివృద్ధి శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం కలెక్టరేట్ లోని తన ఛాంబర్ లో స్థానిక సంస్థల జిల్లా అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్ తో కలిసి మాతృత్వం ఒక వరం – అందుకు దత్తత మరో మార్గం కు సంబందించిన వాల్ పోస్టర్ కలెక్టర్ సిక్తా పట్నాయక్ విడుదల చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశానుసారంగా ప్రతి సంవత్సరం నవంబర్ నెలను దత్తత తీసుకున్న నెలగా జరుపుకోవడం జరుగుతదని అలాగే ఈ సంవత్సరం కూడా జరుపుకుంటారని తెలిపారు. ప్రతీ ఏటా మాదిరిగానే ఈ ఏటా థీమ్ ప్రత్యేక అవసరాలు గల పిల్లలకు సంస్థాగతంగా లేని వారికి పునరావాసం కల్పించడమే ఉదేశ్యం అని ఆమె చెప్పారు. ఆన్ లైన్ ద్వారా ఇంటి వద్ద నుంచే దత్తత కోసం దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. దరఖాస్తు చేసుకునే వారు తమ పాన్ కార్డు, దంపతుల ఫోటోలు (4/6) సైజు – నివాసం ధృవీకరణ పత్రం (ఆధార్ కార్డు/ఓటర్ గుర్తింపు కార్డు/పాస్ పోర్టు/డ్రైవింగ్ లైసెన్స్ ) ఆదాయ ధృవీకరణ పత్రం (సాలరీ స్లిప్ / ఐటి రిటర్న్ ), వివాహ ధృవీకరణ పత్రం (రిజిస్ట్రేషన్ కార్యాలయం నుండి), జనన ధృవీకరణ పత్రాలు, (దంపతులిద్దరివీ) దంపతులిద్దరికీ ఎటువంటి దీర్ఘకాలిక లేదా ప్రాణాంతక వ్యాధులు లేవని దత్తతకు అర్హులని డాక్టర్ చేత పొందిన మెడికల్ సర్టిఫికేట్ జతపర్చి దరఖాస్తు చేసుకొనే సమయంలో రూ 6,000, లను పాప,బాబును తీసుకొనేటప్పుడు రూ. 50,000 లను ప్రభుత్వానికి డి.డి. రూపంలో చెల్లించాల్సి ఉంటుందన్నారు. దత్తతకు సంబంధించిన మరింత సమాచారం కోసం శిశుగృహ, జిల్లా బాలల పరిరక్షణ విభాగం, జిల్లా సంక్షేమాధికారి కార్యాలయం నారాయణపేటను సంప్రదించాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ జయ చంద్ర మోహన్, డీసీపీ ఓ కరిష్మా, ఆరోగ్య శాఖ అధికారి బిక్షపతి పాల్గొన్నారు.

# వల్లాల ఆదర్శ పాఠశాలలో ఘనంగా "జ్యోతిరావు పూలే" వర్ధంతి



తుంగతుర్తి (శాలిగౌరారం), నవంబర్ 28,(వుదయం ప్రతినిధి): సామాజిక సంస్కర్త,అట్టడుగు వర్గాల ఆశాజ్యోతి "జ్యోతిరావు పూలే"వర్ధంతి సందర్భంగా పూలే చిత్రపటానికి వల్లాల మోడల్ స్కూల్ ఉపాధ్యాయులు పూలమాల వేసి ఘనంగా నిర్వహించాడు. ఈ సందర్భంగా టిఎస్ఎంఎస్టిఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు చిత్తలూరి సత్యనారాయణ మాట్లాడుతూ... చదువుకునే అవకాశం లేని దళిత, బహుజన,మైనార్టీ, స్త్రీల తరఫున ఉద్యమాలు చేసి వారికి చదువుకునే హక్కును కోసం ఎన్నో ఆత్మత్యాగాలకు పాల్పడి అట్టడుగు వర్గాలకు చదువుకునే అవకాశం కల్పించిన ఆదర్శమూర్తి జ్యోతిరావు పూలే , సావిత్రిభాయి పూలే దంపతులని అన్నారు. నేటి సమాజంలోని దళిత బహుజన ప్రజలు పూలే దంపతుల ఆశయాలను అందిపుచ్చుకుని ముందుకు వెళ్లాల్సిన అవసరం చాలా వుందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ కృష్ణమోహన్, సంపత్ కుమార్, కుక్కడపు శ్రీనివాస్, కేతేపల్లి శ్రీనివాస్, కృష్ణయ్య, శ్రీరాములు పాల్గొన్నారు.

# బాల్యవివాహాల పై విద్యార్థినిలకు అవగాహన



జయశంకర్ భూపాలపల్లి నవంబర్ 28(వుదయం జిల్లా ప్రతినిధి): జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ డిపిఆర్ఓ ఆదేశాలతో మహిళ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో బాల్యవివాహాల పై శుక్రవారం మహాదేవపూర్ కస్తూరిబా హాస్టల్ లో విద్యార్థినిలకు తెలంగాణ సాంస్కృతిక సారథి సెగ్గం శిరీష కళా బృందం కళాజాత ద్వారా అవగాహన కల్పించారు 18 సంవత్సరాలు లోపు ఆడపిల్లలు 21 సంవత్సరాల లోపు మగ పిల్లలు పెళ్లి చేసుకుంటే జరిగే నష్టాలపై అవగాహన కల్పించారు మాదకద్రవ్యాలకు ఎవరు అలవాటు కావద్దని బంగారు భవిష్యత్తును పాడు చేసుకోవద్దని అమ్మానాన్నల కలలు నిజం చేయాలని వివరించారు తొందరపాటు నిర్ణయాలతో క్షణికావేశానికి లోనై ఆత్మహత్యలు చేసుకోవద్దని హితబోధ చేశారు 1098 టోల్ ఫ్రీ నంబర్ పై అవగాహన కల్పించారు ఈ కార్యక్రమంలో తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారులు సెగ్గం శిరీష,జాడి సుమలత, పులి రాధిక, కమ్మల ప్రవీణ్ కుమార్, ఆత్మకూరి మహేందర్, గడ్డం నాగమణి, కాస స్వాతి, ఓనపాకల కుమార్, చిలుముల మధుబాబు, సోదరి సురేందర్ తోపాటు విద్యార్థినిలు పాల్గొన్నారు.




# బిజినెస్



## వెండి ధరల్లో రాకెట్ స్పీడ్.. బంగారం మాత్రం కాస్త చల్లబడింది!



హైదరాబాద్ బులియన్ మార్కెట్‌లో వెండి ధరలు ఒక్కసారిగా ఆకాశమే ఎక్కేశాయి. కేజీ వెండి ఒక్క రోజులోనే రూ.4,000 పెరిగి రూ.1,80,000కు చేరుకుంది. ఇది కేవలం ఒక రోజు పెరుగుదల కాదు, మూడే రోజుల్లో మొత్తం రూ.9,000 ఎగబాకడం ట్రేడర్లను ఆశ్చర్యానికి గురిచేసింది. పెగ్గింగ్, పెట్టుబడి డిమాండ్, అంతర్జాతీయ మార్కెట్ ధోరణులు ఈ ఒక్క రోజు ర్యాలీకి ప్రధాన కారణాలుగా కనిపిస్తున్నాయి. వెండి ఇండస్ట్రియల్ మెటల్ కావడంతో ఎలక్ట్రానిక్స్, సోలార్ పరిశ్రమల నుంచి వస్తున్న భారీ డిమాండ్ ధరలను పైకి నెట్టుతోంది. అదే సమయంలో సేఫ్ హెవెన్ ఆస్తిగా కూడా వెండి పరుగులు పెడుతోంది. గత కొద్ది రోజులుగా డాలర్ బలహీనంగా ఉండటం, ఇతర కరెన్సీల్లో బలపడుతున్న కొనుగోళ్లు కూడా ఈ రికార్డు ధరలకు బలమైన బూస్ట్ ఇస్తున్నాయి. దీపావళి తర్వాత కూడా వెండి ఈ వేగాన్ని కొనసాగిస్తుందని ట్రేడర్లు అంచనా వేస్తున్నారు. మరోవైపు బంగారం మాత్రం కాస్త ఊరట నిచ్చింది. హైదరాబాద్‌లో 24 క్యారెట్ 10 గ్రాముల బంగారం ధర రూ.160 తగ్గి రూ.1,27,750కు చేరింది. అలాగే 22 క్యారెట్ 10 గ్రాముల పసిడి రూ.150 పడిపోయి రూ.1,17,100 వద్ద స్థిరపడింది. అంతర్జాతీయంగా బంగారం ధరల్లో వచ్చిన స్వల్ప క్షీణత, డాలర్ బలోపేతం ఈ తగ్గుదలకు ముఖ్య కారణంగా కనిపిస్తోంది. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రెండు తెలుగు రాష్ట్రాల్లోనూ బంగారం, వెండి ధరలు దాదాపు ఒకే స్థాయిలోనే ఉన్నాయి. వివాహ సీజన్ సమీపిస్తుండటంతో వెండి ఆభరణాలకు గిరాకీ పెరిగే అవకాశం ఉండగా, బంగారం కొనుగోళ్లు కొంచెం ఆచితూచి అడుగులు వేస్తున్నట్టు కనిపిస్తోంది.

## కాంట్రాక్టు కంటే రెగ్యులర్ ఉద్యోగులకు ప్రాధాన్యత ఇవ్వాలి

ఇటీవల కేంద్రం అమల్లోకి తెచ్చిన నాలుగు లేబర్ కోడ్స్ నేపథ్యంలో కాంట్రాక్టు నియామకాల కంటే రెగ్యులర్ ఉపాధికి ప్రాధాన్యత ఇవ్వాలని బ్యాంకు సంఘాలు ప్రభుత్వాన్ని కోరినట్టు జాతీయ మీడియా పేర్కొంది.ఉద్యోగుల సంక్షేమం, దీర్ఘకాలిక సామాజిక భద్రతకు, ముఖ్యంగా బ్యాంకింగ్ రంగంలోకి ప్రవేశించే యువ ఉద్యోగులకు శాశ్వత ఉద్యోగాలు అవసరమని బ్యాంకు యూనియన్లు పేర్కొన్నాయి. పీటీఐ ప్రకారం, యునైటెడ్ ఫోరం ఆఫ్ బ్యాంక్ యూనియన్స్ (యూఎఫ్‌బీయూ) ప్రతినిధులు ఆర్థిక సేవల కార్యదర్శి ఎం నాగరాజును కలిసి బ్యాంకు సిబ్బందిని ప్రభావితం చేసే అనేక పెండింగ్ సమస్యలను లేవనెత్తారు. వీటిలో ఐదు రోజుల బ్యాంకింగ్, వర్క్‌మ్యాన్ మరియు ఆఫీసర్ డైరెక్టర్ల నియామకాలు, క్లరికల్ సిబ్బంది, సబ్‌స్టాఫ్, భద్రతా సిబ్బంది నియామకాలను వేగవంతం చేయాల్సిన అవసరం వంటి దీర్ఘకాలిక డిమాండ్లు ఉన్నాయి. ప్రధానంగా పెన్షన్ అప్‌డేషన్ కోసం కూడా యూనియన్లు ఒత్తిడి చేశాయి. ఈ సమస్య ఎప్పటి నుంచో ఉన్న క్లిష్టమైన పరిష్కారం కాని విషయంగా యూనియన్లు చెబుతున్నాయి.



మన దేశంలో యువతకు రెగ్యులర్, శాశ్వత ఉద్యోగాలు అవసరమని, కాబట్టి కార్మిక చట్టాలు కాంట్రాక్టు ఉద్యోగాలను ప్రోత్సహించడానికి బదులుగా శాశ్వత/రెగ్యులర్ నియామకాలను ప్రోత్సహించాలని యూఎఫ్‌బీయూ తన ప్రకటనలో తెలిపింది. ప్రస్తుత కార్మిక చట్టాల కింద కొన్ని విధానాలను సరళీకృతం చేయాల్సిన అవసరం ఉన్నప్పటికీ, అటువంటి చర్యలు ఇప్పటికే ఉన్న కార్మిక హక్కులను బలహీనపరచకూడదని యూఎఫ్‌బీయూ అభిప్రాయపడింది. కాగా, 29 కార్మిక చట్టాలను ఏకీకృతం చేస్తూ ప్రభుత్వం ఇటీవల జారీ చేసిన నాలుగు కార్మిక కోడ్‌లను అమలు చేయడానికి నోటిఫికేషన్ జారీ చేసిన తర్వాత, ఉద్యోగ భద్రత, సామాజిక రక్షణలపై వీటి ప్రభావం గురించి కార్మిక సంఘాలు ఆందోళన చెందుతున్నాయి.

## ఆర్‌బీఐ కీలక రేట్లను 5.25 శాతానికి తగ్గించే అవకాశం

వచ్చే నెలలో జరగబోయే భారతీయ రిజర్వ్ బ్యాంక్(ఆర్‌బీఐ) ఎంపీసీ సమావేశంలో కీలక వడ్డీ రేట్లను 25 బేసిస్ పాయింట్లు తగ్గిస్తుందని, తద్వారా రెపో రేటు 5.25 శాతానికి చేరుస్తుందని రాయిటర్స్ ఆర్థికవేత్తలు తెలిపారు. 2026 వరకు ఈ రేటు ఇదే స్థాయిలో కొనసాగుతుందని వారు అభిప్రాయపడ్డారు. ఆహార పదార్థాల ధరలు గణనీయంగా తగ్గడం, కేంద్రం తెచ్చిన పన్ను రేట్ల తగ్గింపు వంటి



అంశాల కారణంగా అక్టోబర్ నెలలో రిటైల్ ద్రవ్యోల్బణం రికార్డు స్థాయిలో 0.25 శాతానికి చేరింది. భారత కరెన్సీ రూపాయిపై ఒత్తిళ్లు ఉన్నప్పటికీ, వినియోగం పెరిగేందుకు ఆర్‌బీఐ చర్యలు తీసుకోవచ్చని ఆర్థికవేత్తలు వెల్లడించారు. గతవారం అమెరికా డాలరుతో పోలిస్తే రూపాయి మారకం విలువ రూ. 89.49 డాలర్ల రికార్డు స్థాయికి పతనమైంది. ఈ పరిణామాలు ఆర్‌బీఐ రేట్ల కోతకు కారణాలుగా మారవచ్చు. రాయిటర్స్ ఆర్థికవేత్తాల్లో దాదాపు 80 శాతం(80 మందిలో 62 మంద్) మంది ఆర్‌బీఐ రెపో రేటును 5.25 శాతానికి తగ్గిస్తుందని అంచనా వేశారు.

## రికార్డుల ఊపిరి.. నిఫ్టీ కొత్త శిఖరం సాధించింది

భారత స్టాక్ మార్కెట్ మళ్లీ ఒక్కసారిగా ఆకాశన్నంటుతోంది. నేడు నిఫ్టీ 50 ఇండెక్స్ ఆల్–టైమ్ గరిష్ఠాన్ని తాకుతూ 26,295.55 వద్ద కొత్త రికార్డు నమోదు చేసింది. ఇది గతంలో 2024 సెప్టెంబర్ 27న సాధించిన 26,277 స్థాయిని సునాయాసంగా దాటేసింది. పెట్టుబడిదారుల్లో ఆశావాదం నిండిపోయింది. ఉదయం 9:40 నిమిషాల సమయానికి సెన్సెక్స్ 189 పాయింట్లు లాభంతో 85,799 వద్ద దృఢంగా నిలిచింది. అదే సమయంలో నిఫ్టీ 52 పాయింట్లు ఎగసి 26,251 స్థాయిలో ట్రేడవుతోంది. రెండు ప్రధాన సూచీలూ గ్రీన్ జోన్‌లోనే కదులుతూ మార్కెట్ సెంటిమెంట్‌ను బూస్ట్ చేస్తున్నాయి. విస్తృత మార్కెట్ కూడా బుల్లిష్ మూడ్‌లోనే ఉంది. నిఫ్టీ మిడ్‌క్యాప్ ఇండెక్స్ 0.16 శాతం, స్మాల్‌క్యాప్ ఇండెక్స్ 0.07 శాతం పెరిగాయి. మిడ్ మరియు స్మాల్ క్యాప్ స్టాక్స్‌లోనూ కొనుగోళ్ల జోరు స్పష్టంగా కనిపిస్తోంది. ఈ రికార్డు ధరల ర్యాలీ వెనుక గ్లోబల్ క్యూస్,



దేశీయ ఆర్థిక వృద్ధి ఆశలు, కార్పొరేట్ ఫలితాలపై నమ్మకం ప్రధాన కారణాలుగా కనిపిస్తున్నాయి. మార్కెట్ ఈ ఊపులోనే కొనసాగితే మరిన్ని శిఖరాలు దర్శనమివ్వడం ఖాయం!

## రూ. 1,000 కోట్లతో స్కైరూట్ ఏరోస్పేస్ విస్తరణ

అంతరిక్ష సేవల రంగానికి చెందిన అంకుర సంస్థ స్కైరూట్ ఏరోస్పేస్ తన కార్యకలాపాలను బహుముఖంగా విస్తరించనుంది. ఇందుకు రూ.1,000 కోట్ల పెట్టుబడి పెట్టేందుకు సిద్ధమవుతోంది. స్కైరూట్ వ్యవస్థాపకులైన పవన్ కుమార్, నాగభరత్ ఈ విషయాలు వెల్లడించారు. హైదరాబాద్ శివారులో స్కైరూట్ ఏరోస్పేస్ ఇన్ఫినిటీ క్యాంపస్‌ను ప్రధానమంత్రి నరేంద్ర మోదీ గురువారం ప్రారంభించారు. ఈ సంస్థ రూపొందించిన విక్రమ్–1 రాకెట్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పవన్ కుమార్ మాట్లాడుతూ విక్రమ్–1, మనదేశంలో ప్రైవేటు రంగ సంస్థ రూపొందించిన తొలి అర్బిటల్ రాకెట్ అని అన్నారు. ఒక అంకుర సంస్థ రాకెట్‌ను నిర్మించటం కూడా ఇదే మొదటిసారి అని తెలిపారు. ఈ రాకెట్‌ను రెండు నెలల్లో ప్రయోగించనున్నట్లు తెలిపారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అంతరిక్ష సేవల్లో ప్రైవేటు రంగానికి భాగస్వామ్యం కల్పించినందువల్ల తమకు ఈ అవకాశం లభించిందని నాగభరత్ అన్నారు. స్కైరూట్ ఏరోస్పేస్ ఇప్పటి వరకూ వెయ్యి మంది టెక్ నిపుణులకు ఉద్యోగాలు కల్పించినట్లు వెల్లడించారు.విక్రమ్–1 రాకెట్‌తో ఒకేసారి ఒకటి కంటే ఎక్కువ ఉపగ్రహాలను ప్రయోగించవచ్చు. దీన్ని పూర్తిగా కార్బన్ ఫైబర్‌తో రూపొందించారు. అందువల్ల రాకెట్ తక్కువ బరువుతో ఎంతో బలమైనదిగా రూపుదిద్దుకుంది. దీన్లో 3డీ ముద్రిత ఇంజిన్లను వినియోగించారు. స్కైరూట్ ఇన్ఫినిటీ క్యాంపస్ దేశంలోనే అతిపెద్ద ప్రైవేటు రాకెట్ తయారీ కేంద్రం కావటం ప్రత్యేకత. ఇది 2 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో ఉంది.



## ఐపీఎల్‌లో రెండు జట్లు అమ్మకానికి..

ప్రముఖ పారిశ్రామికవేత్త, ఆర్‌పీజీ గ్రూప్ చైర్మన్ హర్ష్ గోయెంకా సంచలన వ్యాఖ్యలు చేశారు. ఐపీఎల్‌లో ఒకటి కాదు, రెండు ఫ్రాంచైజీలు అమ్మకానికి రాబోతున్నాయని ఆయన బహిర్గతం చేశారు. ఇప్పటికే ఆర్సీబీ అమ్మకం గురించి పెద్ద ఎత్తున చర్చ జరుగుతుండగా, ఇప్పుడు రాజస్థాన్ రాయల్స్ కూడా ఆ జాబితాలో చేరింది. ఈ రెండు జట్లనూ కొనేందుకు భారీ స్థాయిలో ఆసక్తి కనబరుస్తున్నారని గోయెంకా తెలిపారు. హర్ష్ గోయెంకా తన అధికారిక ట్విట్టర్ ఖాతాలో ఈ విషయాన్ని పంచుకున్నారు. 'ఆర్సీబీ మాత్రమే కాదు, రాజస్థాన్ రాయల్స్ కూడా అమ్మకానికి వస్తోందని నాకు తెలిసింది. ఈ రెండు ఫ్రాంచైజీలనూ సొంతం చేసుకోవడానికి నలుగురు నుంచి ఐదుగురు పెద్ద బయ్యర్లు రేసులో ఉన్నారు' అని ఆయన రాసుకొచ్చారు. ఈ ట్వీట్ క్షణాల్లో వైరల్ అయింది. ఆసక్తికరంగా, ఈ జట్లను కొనేందుకు భారత్‌లోని పలు నగరాలతో పాటు అమెరికాకు చెందిన గ్రూపులు కూడా పోటీ పడుతున్నట్లు సమాచారం. పుణె, అహ్మదాబాద్, ముంబై, బెంగళూరు నగరాలకు చెందిన పారిశ్రామిక దిగ్గజాలు ఈ రేసులో ఉన్నారని గోయెంకా పేర్కొన్నారు. అమెరికాకు చెందిన ఒక బయ్యర్ కూడా బరిలో ఉండటం ఐపీఎల్ గ్లోబల్ విలువను మరోసారి నిరూపిస్తోంది. ఇప్పుడు అందరి దృష్టి ఈ రెండు జట్ల యజమాన్యం ఎవరి చేతికి వెళ్తుందనే దానిపైనే ఉంది. ఐపీఎల్ చరిత్రలో ఇంతటి భారీ బదిలీలు ఒకేసారి జరగడం అరుదు. రాబోయే కొద్ది వారాల్లోనే ఈ డీల్స్ ఖరారు కావచ్చని, క్రికెట్ అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.


## త్వరలోనే స్మృతి మంధాన, పలాష్ ముచ్చల్ పెళ్లి!



టీమ్ ఇండియా వుమెన్స్ వైస్ కెప్టెన్ స్మృతి మంధాన పెళ్లి అర్థాంతరంగా ఆగిపోయిన సంగతి తెలిసిందే. మ్యూజిక్ కంపోజర్ పలాష్ ముచ్చల్‌తో స్మృతి మంధాన పెళ్లి కుదిరింది. కానీ స్మృతి మంధాన తండ్రి అనారోగ్యం కారణంగా పెళ్లిని వాయిదా వేసుకున్నట్టు ముందుగా మంధాన మేనేజర్ ప్రకటించారు. కానీ తరవాత స్మృతి తన సోషల్ మీడియా అకౌంట్ నుండి పలాష్‌తో దిగిన ఫోటోలు అన్నింటినీ డిలీట్ చేసింది. దీంతో కొత్త అనుమానాలు మొదలయ్యాయి. ఈ క్రమంలోనే పలాష్ ముచ్చల్ ఓ యువతితో చేసిన చాటింగ్ లీక్ అయ్యింది. అందులో పలాష్ రాసలీలలు బయటపడటం దుమారం రేపింది. పలాష్ చాటింగ్ బయటపడటం వల్లనే వీరిద్దరి పెళ్లి ఆగిపోయిందని పెద్ద ఎత్తున వార్తలు వచ్చినప్పటికీ ఇప్పటి వరకు స్మృతి మంధాన స్పందిచలేదు. దీంతో పెళ్లికి పూర్తిగా బ్రేక్ పడిందని అంతా అనుకున్నారు. కానీ తాజాగా పలాష్ తల్లి అమిత కీలక ప్రకటన చేసింది. త్వరలోనే స్మృతి మంధనా పలాష్ ముచ్చల్ వివాహం జరగబోతుందని ప్రకటించింది.

## గంభీర్ భారత జట్టుకు కోచ్‌గా ఉండటం దురదృష్టకరం

భారత టెస్టు జట్టుకు స్పెషల్ కోచ్ ఉండాల్సిన అవసరం ఉందని భారత మాజీ క్రికెటర్ మనోజ్ తివారీ వ్యాఖ్యానించాడు. సౌతాఫ్రికాతో టెస్టు సిరీస్ క్లీన్‌స్వీప్‌పై అవడంపై తివారీ స్పందించాడు. ఓ జాతీయ మీడియాతో మనోజ్ మాట్లాడుతూ..'పరిస్థితులు సరిగా జరగడం లేదు. వారు అనుసరిస్తున్న



వ్యూహాలు సరైనవి కావు. బోర్డర్ గవాస్కర్ ట్రోఫీ, గతేడాది న్యూజిలాండ్, ఇప్పుడు సౌతాఫ్రికాతో అవే జరిగాయి. చాలా మార్పులు జరగాలి.'అని తెలిపాడు. టెస్టు జట్టుకు వేరే ఎవరైనా కోచ్ అవసరమా? అన్న ప్రశ్నకు స్పందిస్తూ.. కచ్చితంగా అవసరం ఉందన్నాడు. భారత టెస్టు క్రికెట్‌ను కాపాడటానికి బీసీసీఐ ఈ నిర్ణయం తీసుకోవాలన్నాడు. అలాగే, హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్‌పై విమర్శలు గుప్పించాడు. చాంపియన్స్ ట్రోఫీ, ఆసియా కప్ గెలిచినప్పుడు ఇంగ్లాండ్‌తో టెస్టు సిరీస్ డ్రా అయినప్పుడు కూడా తానే కోచ్ అన్న గంభీర్ వ్యాఖ్యలను తప్పుబట్టాడు. 'ఇంగ్లాండ్‌తో డ్రా అనేది భారత జట్టుకు గొప్ప విషయం కానే కాదు.

## వేలంలో శ్రీ చరణిపై జాక్‌పాట్ బిడ్స్!

ఉమెన్స్ ప్రీమియర్ లీగ్ (డబ్ల్యూపీఎల్)-2026 మెగా వేలంలో టీమిండియా స్టార్ స్పిన్నర్, తెలుగు ప్రతిభ శ్రీ చరణి భా... వేదికగా గురువారం నిర్వహించిన ఈ మెగా వేలంలో కడపకు చెందిన ఈ యువ బౌలర్‌ను ఢిల్లీ క్యాపిటల్స్ రూ.1.60 కోట్ల రికార్డ్ ధరకు దక్కించుకుంది. 0రూ.30 లక్షల బేస్ ప్రైస్‌తో వేలంలోకి వచ్చిన శ్రీ చరణి కోసం యూపీ వారియర్స్, ఢిల్లీ క్యాపిటల్స్ మధ్య గట్టి పోటీ నెలకొంది. చివరికి ఢిల్లీ మేనేజ్‌మెంట్ భారీ బిడ్‌తో ఆమెను తమ జట్టులోకి చేర్చుకుంది.గత సీజన్‌లో కూడా శ్రీ చరణి ఢిల్లీ కోసమే ప్రాతినిధ్యం వహించింది. ఆ సమయంలో ఆమెను రూ.50 లక్షలకు కొనుగోలు చేసిన ఢిల్లీ, ఈసారి ఆమె విలువను మూడు రెట్లు పెంచి తీసుకుంది. డబ్ల్యూపీఎల్ 2025లో రెండు మ్యాచ్‌లే ఆడినా, శ్రీ చరణి 4 వికెట్లు తీసి చురుకైన బౌలింగ్‌తో ఆకట్టుకుంది. ఇదే ప్రదర్శన ఆమెకు టీమిండియాలో స్థానం దక్కించడమే కాకుండా,



మహిళల వన్డే ప్రపంచకప్‌కు ఎంపికవ్వడంలో కీలక పాత్ర పోషించింది.ప్రపంచకప్ టోర్నీలో 21 ఏళ్ల ఈ ఆంధ్రా లెఫ్టార్మ్ స్పిన్నర్ సెన్సేషన్‌గా నిలిచింది. 9 మ్యాచ్‌ల్లో 4.96 ఎకానమీ రేటుతో 14 వికెట్లు పడగొట్టి గొప్ప ఫామ్ కనబరిచింది. ఒక్క మ్యాచ్ మినహా ప్రతి మ్యాచ్‌లో వికెట్ సాధించి, ముఖ్యంగా సెమీస్, ఫైనల్లో కీలక బ్రేక్‌త్రూలు ఇస్తూ టీమిండియా విజయం వైపు నడిపింది. ఈ టోర్నీలో భారత తరఫున అత్యధిక వికెట్లు తీసిన రెండో బౌలర్‌గా నిలవడం ఆమె మార్కెట్ విలువను గణనీయంగా పెంచింది. డబ్ల్యూపీఎల్ చరిత్రలో ఇదే తొలి మెగా వేలం కావడం విశేషం. మల్లికా సాగర్ వేలంపాట నిర్వాహకురాలిగా వ్యవహరిస్తోంది. ఆస్ట్రేలియా స్టార్ అలీసా హీలీ పేరుతో వేలం ప్రారంభమైనప్పటికీ, ఏ జట్టు బిడ్ చేయకపోవడంతో ఆమె తొలి రౌండ్‌లోనే అన్‌సోల్డ్ అయింది. ఆమెను మరో రౌండ్‌లో మళ్లీ వేలానికి తీసుకొచ్చే అవకాశం ఉంది.ఇతర అంతర్జాతీయ ప్లేయర్లపై కూడా జట్లు ఆసక్తి చూపాయి. న్యూజిలాండ్ స్టార్ సోఫీడివైన్‌ను గుజరాత్ జెయింట్స్ రూ.2 కోట్లకు కొనుగోలు చేయగా, కివీస్ ఆల్‌రౌండర్ అమెలియా కేర్‌ను ముంబై ఇండియన్స్ రూ.3 కోట్ల భారీ ధరకు దక్కించుకుంది. భారత పేసర్ రేణుకా సింగ్‌ను గుజరాత్ జెయింట్స్ రూ.60 లక్షలకు తీసుకో గా, ఇంగ్లండ్ బౌలర్ సోఫీ ఎక్లిస్టోన్‌ను యూపీ వారియర్స్ ఆర్‌టీఎమ్ కార్డ్‌తో రూ.85 లక్షలకు రిటైన్ చేసుకుంది.

## అలీసా హీలీని అందుకే తీసుకోలేకపోయాం



ఆస్ట్రేలియా మహిళల క్రికెట్ జట్టు కెప్టెన్ అలీసా హీలీ డబ్ల్యూపీఎల్ 2026 ఆక్షన్‌లో అన్‌సోల్డ్‌గా మిగిలిపోయింది. ఆమె కనీస ధర రూ.50 లక్షలు. మంచి బ్యాటర్‌గా పేరున్న ఆమెను ఏ జట్టూ తీసుకోకపోవడం అభిమానులను ఆశ్చర్యానికి గురిచేసింది. ఆమె గతంలో యూపీ వారియర్స్ జట్టు తరఫున ఆడేది. అయితే గాయం కారణంగా గత సీజన్‌లో పాల్గొనలేదు. వేలం ముగిసిన అనంతరం యూపీ వారియర్స్, ఢిల్లీ క్యాపిటల్స్, ఆర్సీబీ కోచ్‌లు ఆమెను తీసుకోలేకపోవడానికి గల కారణాలను వివరించారు.'ప్లేయింగ్ ఎలెవన్‌లో కేవలం నలుగురు విదేశీ ఆటగాళ్లను మాత్రమే ఆడించే అవకాశముంది. అలాంటప్పుడు మనకు పరిమిత ఎంపికలుంటాయి. చాలా జట్లు ఆల్‌రౌండర్లకు ప్రాధాన్యం ఇచ్చాయి. అందుకే ఆమెను ఎంపిక చేసుకోలేకపోయాయి' అని యూపీ వారియర్స్ కోచ్ అభిషేక్ నాయర్ అన్నాడు. 'ఆమెను ముందు తీసుకోవాలనే అనుకున్నాం. కానీ జట్టు కూర్పు దృష్ట్యా అది సాధ్యం కాలేదు' అని ఢిల్లీ క్యాపిటల్స్ కెప్టెన్ జోనాథన్ జెట్టీ వివరించాడు. 'మాకు చాలా బలమైన టాప్ ఆర్డర్ ఉంది. అలాగే జార్జియా వోల్ రూపంలో మాకు ఆఫ్‌స్పిన్నర్ కూడా ఉంది. అలాగే టాప్–5లో రిచా ఘోష్ (వికెట్ కీపర్ బ్యాటర్) ఉంది. అందుకే అలీసా హీలీ కోసం మేం చూడలేదు' అని ఆర్సీబీ కోచ్ అన్యా ష్రూబ్‌సోల్ అన్నారు. అలీసా హీలీ ఇప్పటివరకు డబ్ల్యూపీఎల్‌లో యూపీ వారియర్స్ తరఫున 17 మ్యాచ్‌లు ఆడింది. 130.49 స్ట్రైక్ రేట్, 26.75 యావరేజ్‌తో 428 పరుగులు చేసింది. వికెట్ కీపర్ బ్యాటర్ అయిన ఆమె ఇప్పటివరకు మూడు అర్ధశతకాలు సాధించింది. ఇటీవల జరిగిన మహిళల వన్డే వరల్డ్‌కప్‌లో ఆమె అద్భుత ప్రదర్శన చేసింది. భారత్, బంగ్లాదేశ్‌లపై వరుస సెంచరీలు చేసింది. ఈ టోర్నీలో అయిదు మ్యాచుల్లో ఆమె 125.10 స్ట్రైక్‌రేట్, 74.75 యావరేజ్‌తో 299 పరుగులు చేసింది.

# చక్కని ఆరోగ్యం

## అప్పుడప్పుడూ తినడం మానేస్తే ఆరోగ్యానికి మంచిదే

మనం హెల్తీగా ఉండాలంటే ప్రతిరోజూ శరీరానికి అవసరమైన ఎనర్జీ అందిస్తుండాలి. అంటే ఆహారం తీసుకోవాలి. చాలామంది డైలీ మూడు పూటలు తింటుంటారు. వారి శరీర తత్వాన్ని బట్టి కొందరు ఎక్కువసార్లు, మరికొందరు తక్కువసార్లు కూడా తింటుంటారు. అయితే మనం కొన్నిసార్లు ఆహారం సమయానికి తినకపోయినా లేదా ఒకపూట తినకపోయినా, ఒక రోజు కేవలం ఒకపూటే తిన్నా కూడా పెద్ద నష్టం జరగదు. పైగా ఇది ఆరోగ్యానికి మేలు చేస్తుందని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. ఉపవాసం కూడా దాదాపు ఇలాంటిదే. అయితే ఇది సాధారణ వ్యక్తులకు మాత్రమే.. గర్భిణులు, డయాబెటిక్స్, సాధారణం కంటే తక్కువ బరువు ఉన్నవాళ్లు, తీవ్ర అనారోగ్యంతో ఉన్నవాళ్లకు వర్తించదు. ఆటోఫేజీ..అంటే మానవ శరీరం కొన్నిసార్లు ఆహారం తీసుకోకపోయినా, ఆకలిగా ఉన్నా తట్టుకోగల శక్తి. ఇది శరీరంలోని సహజ రీసైక్లింగ్ విధానం ద్వారా లభిస్తుందని జపాన్ శాస్త్రవేత్త యోషినోరి ఒహ్‌సుమి తన పరిశోధనలో కనుగొన్నారు. ఈ ప్రాసెస్ ప్రకారం.. ఆకలిగా ఉన్నప్పుడు లేదా ఏదైనా ఒత్తిడిని అనుభవిస్తున్నప్పుడు మన శరీరంలోని కణాలు తమలోని పాడైన భాగాలను అంటే.. దెబ్బతిన్న ప్రోటీన్లు, ఆర్గనెల్స్ వంటి వాటిని తినేసి, వాటిని రీసైక్లింగ్ చేసుకొని శక్తిని పొందుతాయి. ఆరోగ్యకరమైన కణ భాగాలను తయారు చేసుకుంటాయి. ఈ పక్రియను 'సెల్ఫ్ ఈటింగ్' అని కూడా అంటారు. ఇది శరీరానికి అతి ముఖ్యమైన రక్షణ వ్యవస్థగా పనిచేస్తుంది. ఆటోఫేజీ జరగకపోతే.. అంటే..



రీరంలో కణాల రీసైక్లింగ్ సరిగ్గా పనిచేయకపోతే కూడా.. క్యాన్సర్, అల్జీమర్స్, పార్కిన్సన్స్, డయాబెటిస్, వృద్ధాప్యం వంటివి వేగంగా వస్తాయి. ఆటోఫేజీ వల్ల శరీరంలో కణాలు రీసైక్లింగ్ పక్రియను పొందుతాయి. రోగ నిరోధక శక్తి పెరుగుతుంది. క్యాన్సర్ కణాల ప్రభావం తగ్గుతుంది. అల్జీమర్స్, పార్కిన్సన్స్ వంటి మెదడు వ్యాధుల రిస్క్ తగ్గుతుంది. ఇన్సులిన్ సెన్సిటివిటీ మెరుగవుతుంది. డయాబెటిస్ రిస్క్ తగ్గుతుంది. గుండె ఆరోగ్యం మెరుగవుతుంది. వృద్ధాప్యం నెమ్మదిస్తుంది. ఇంటర్‌మిటెంట్ ఫాస్టింగ్, కీటో డైట్, సాధారణంగా ప్రజలు అప్పుడప్పుడూ ఉండే ఉపవాసం వల్ల కూడా ఈ విధమైన ప్రయోజనాలు కలుగుతాయి.

## క్యాన్సర్ రావొద్దంటే ఈ ఫుడ్స్ తినండి..



శరీరంలో క్యాన్సర్‌ను తగ్గించడానికి, రోజూ మనం తీసుకునే ఆహారంలో చిన్న మార్పులు చేసుకోవడం చాలా ముఖ్యం. సమతుల్య, పోషకాలు అధికంగా ఉండే ఆహారం క్యాన్సర్ ప్రమాదాన్ని గణనీయంగా తగ్గిస్తుంది. బెర్రీలు, చిలగడదుంపలు, ఆలివ్ నూనె, తృణధాన్యాలు, కివిఫ్రూట్ వంటి ఆహారాలు యాంటీఆక్సిడెంట్లు, ఫైబర్ అందించి క్యాన్సర్ నివారణకు తోడ్పడతాయి.క్యాన్సర్ అంటే శరీరంలోని కణాలు అదుపు లేకుండా పెరిగిపోవడం. చాలా మంది దీని లక్షణాలను మామూలు జబ్బు అనుకుని ఆలస్యం చేస్తుంటారు. కానీ మనం రోజూ తినే ఆహారంలో చిన్న మార్పులు చేసుకుంటే క్యాన్సర్ ప్రమాదాన్ని చాలావరకు తగ్గించుకోవచ్చు. పోషకాలు అధికంగా ఉండే సమతుల్య ఆహారం క్యాన్సర్ ప్రమాదాన్ని తగ్గిస్తుంది. క్యాన్సర్ ప్రమాదాన్ని తగ్గించడంలో కీలక పాత్ర పోషించే 5 ముఖ్యమైన ఆహారాలను పరిశీలిద్దాం:

వివిధ రకాల బెర్రీలలో (స్ట్రాబెర్రీలు, బ్లూబెర్రీలు వంటివి) అనేక ప్రయోజనకరమైన ఫైటోకెమికల్స్, యాంటీఆక్సిడెంట్లు, ఫైబర్, విటమిన్లు ఉంటాయి. ఈ సమ్మేళనాలు క్యాన్సర్ ప్రమాదాన్ని తగ్గించడంలో, కొన్ని చికిత్సా ప్రభావాలకు మద్దతు ఇవ్వడంలో సహాయపడతాయని పరిశోధనలలో తేలింది. చిలగడదుంపలు కూడా క్యాన్సర్ ప్రమాదాన్ని తగ్గిస్తాయి. వీటిలో ఉండే యాంటీఆక్సిడెంట్లు, ఫైబర్, విటమిన్లు రోగనిరోధక వ్యవస్థకు మద్దతు ఇస్తాయి. శరీరంలోని కణాలకు నష్టం జరగకుండా నివారిస్తాయి. ఆహారంలో ఆలివ్ నూనె కీలకమైన భాగం. ఇది క్యాన్సర్ ప్రమాదాన్ని తగ్గించడంలో సహాయపడుతుంది. ఆలివ్ నూనెలో యాంటీఆక్సిడెంట్లు, మోనోశాచురేటెడ్ కొవ్వులు, యాంటీ ఇన్ఫ్లమేటరీ సమ్మేళనాలు పుష్కలంగా ఉంటాయి. బ్రౌన్ రైస్, ఓట్స్ వంటి తృణధాన్యాలలో ఫైబర్ పుష్కలంగా ఉంటుంది. ఈ ఫైబర్ జీర్ణ ఆరోగ్యాన్ని మెరుగుపరచడంతో పాటు పెద్దపేగు క్యాన్సర్ ప్రమాదాన్ని తగ్గిస్తుంది. ఫైబర్ రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించడంలో కూడా సహాయపడుతుంది. కివిఫ్రూట్‌లో అధికంగా ఉండే విటమిన్ సి, యాంటీఆక్సిడెంట్లు క్యాన్సర్ రోగులకు చాలా ప్రయోజనకరంగా ఉంటాయి. ఇది డిఎన్ఎ దెబ్బతినకుండా రక్షించడంలో సహాయపడుతుంది మరియు క్యాన్సర్ కణాలను నేరుగా లక్ష్యంగా చేసుకుని పోరాడుతుంది. సమతుల్య ఆహారం తీసుకోవడం, ఆరోగ్యకరమైన జీవనశైలి పాటించడం ద్వారా క్యాన్సర్ ప్రమాదాన్ని తగ్గించుకోవడంలో ఈ ఆహారాలు ముఖ్యపాత్ర వహిస్తాయి.

## ధూమపానం కంటే ప్రమాదకరం.. ఎక్కువసేపు కదలకుండా కూర్చోవడం!



రెండు గంటలకంటే ఎక్కువసేపు ఏమాత్రం కదలిక లేకుండా కుర్చీపై కూర్చుంటున్నారా? అయితే డేంజర్లో పడ్డట్టే. పైగా ఇది మీ ఆరోగ్యానికి సిగరెట్ తాగడం కంటే కూడా ఎక్కువ నష్టం చేస్తుందని అధ్యయనాలు చెబుతున్నాయి. అందుకే దీనిని 'కొత్త స్మోకింగ్' అని పిలుస్తున్నారు. ఎందుకంటే దీర్ఘకాలికంగా గంటల తరబడి కుర్చీ లో లేదా మరెక్కడైనా సరే కదలికలేకుండా కూర్చోవడం వల్ల శరీరంలో ఆహా రాన్ని శక్తిగా మార్చే పక్రియ.. అంటే మెటబాలిజం మందగిస్తుంది. రక్త ప్రవాహం తగ్గుతుంది. కడుపు చుట్టూ కొవ్వు ఎక్కువగా పేరుకుపోతుంది. వెన్నెముక, కండరాలు బలహీనపడతాయి. గుండెజబ్బులు, డయాబెటిస్, ఒబేసిటీ, క్యాన్సర్ వంటి ఆరోగ్య ప్రమాదాలు పెరుగుతాయి. సిగరెట్ లాగానే కదలికలేని జీవితం, ముఖ్యంగా కుర్చీలో ఒకే దగ్గర కూర్చోవడం సైలెంట్ కిల్లర్ లాంటిదని ఆరోగ్య నిపుణులు అంటున్నారు. చాలా మంది ఆఫీస్ వర్కర్స్, స్టూడెంట్స్, హోమ్‌మేకర్స్ రోజుకు 6 – 8 గంటలు కూర్చుంటూ ఉంటారు. అయితే వారు మధ్య మధ్యలో బ్రేక్ కూడా తీసుకుంటారు కాబట్టి ఇబ్బంది ఉండదు. అలా కాకుండా ఏమాత్రం కదలకుండా కూర్చుంటే మాత్రం శరీరంలో ఇన్‌ఫ్లమేషన్ పెరిగి, సాధారణకంటే కూడా 2–4 సంవత్సరాలు ఆయుష్షు తగ్గుతుందని అధ్యయనాలు చెబుతున్నాయి. ఎందుకంటే మానవ శరీరం స్థిరంగా ఉండేలా రూపొందించబడి లేదు. కదలడానికే, నడవడానికే ఉద్దేశించినది. నిపుణుల ప్రకారం ఆరోగ్యంగా ఉండాలంటే.. కుర్చీపై కదలిక లేకుండా గంటల తరబడి కూర్చొని ఉండవద్దు. ప్రతి 30 నుంచి 40 నిమిషాలకు ఒకసారి 2 నుంచి 3 నిమిషాలు లేచి నిలబడటమో, వాకింగ్ చేయడమో, మరేదైనా ఫిజికల్ యాక్టివిటీలో పాల్గొనడమో చేయాలి. ఇలా చిన్న బ్రేక్స్ తీసుకోవడంవల్ల రక్త ప్రవాహం మెరుగవుతుంది. మెటబాలిజం యాక్టివ్ అవుతుంది. కండరాలు బలపడతాయి, మానసిక ఒత్తిడి తగ్గుతుంది. ఇది రోజువారీ అలవాటుగా మారితే ''కొత్త స్మోకింగ్''

## ఉల్లి-వెల్లుల్లి తినడం మంచిదా!



ఉల్లిపాయలు, వెల్లుల్లి ఆరోగ్య ప్రయోజనాలపై డా. సౌరభ్ సేథి స్పష్టతనిచ్చారు. ఇవి దీర్ఘకాలిక ఆరోగ్యం, డిటాక్స్, క్యాన్సర్ నివారణకు ముఖ్యమని ఆయన తెలిపారు. కాలేయ డీటాక్స్ ఎంజైమ్‌లను ఉత్తేజపరచడం, గట్ మైక్రోబయోమ్‌కు తోడ్పడడం ద్వారా ఈ పోషక శక్తి కేంద్రాలు క్యాన్సర్ ప్రమాదాన్ని గణనీయంగా తగ్గిస్తాయి.

దేశంలో ఉల్లిపాయలు, వెల్లుల్లి లేని వంటిల్లు ఉండడం చాలా అరుదు. అయితే ఇవి ఆరోగ్యానికి మంచివా లేదా అనే దానిపై ఎన్నో ఏళ్లుగా చర్చ జరుగుతోంది. ఇప్పుడు ఎయిమ్స్ –హార్వర్డ్ వంటి సంస్థలలో శిక్షణ పొందిన ప్రముఖ గ్యాస్ట్రోఎంటరాలజిస్ట్ డాక్టర్ సౌరభ్ సేథి, ఈ ఆహారాలపై శాస్త్రీయ ఆధారాలతో కూడిన స్పష్టతనిచ్చారు. దీర్ఘకాలిక ఆరోగ్యం, డిటాక్స్, క్యాన్సర్ నివారణకు ఉల్లిపాయలు, వెల్లుల్లి చాలా ముఖ్యమైనవని డాక్టర్ సేథి తేల్చి చెప్పారు. గ్యాస్ట్రోఎంటరాలజీ, హెపటాలజీ నిపుణుడైన డాక్టర్ సేథి, ఉల్లిపాయ, వెల్లుల్లిని పోషక శక్తి కేంద్రాలుగా అభివర్ణించారు. ఉల్లి, వెల్లుల్లి కాలేయంలో డీటాక్స్ ఎంజైమ్‌లను మరింత యాక్టివ్‌గా మారుస్తాయి. కణితి పెరుగుదలను నెమ్మదిస్తాయి'' అని ఆయన చెప్పారు. గట్ మైక్రోబయోమ్ దృక్కోణం నుండి చూస్తే.. ఇవి ఆరోగ్యకరమైన గట్ బాక్టీరియాను పోషిస్తాయి. రోగనిరోధక వ్యవస్థ యొక్క సంకేతాలను మెరుగుపరుస్తాయి. ఉల్లి, వెల్లుల్లి క్యాన్సర్ నివారణలో కీలక పాత్ర పోషిస్తాయని దశాబ్దాలుగా జరుగుతున్న పరిశోధనలు ధృవీకరిస్తున్నాయి. బ్రిటిష్ జర్నల్ ఆఫ్ క్యాన్సర్‌లో ప్రచురించబడిన పరిశోధన ప్రకారం.. వెల్లుల్లి – ఉల్లిపాయలలోని శక్తివంతమైన ఆర్గానోసల్ఫర్ సమ్మేళనాలు ప్రోస్టేట్, కడుపు, కొలొరెక్టల్ క్యాన్సర్ల ప్రమాదాన్ని తగ్గిస్తాయి. అనేక జనాభా అధ్యయనాల ప్రకారం, అల్లియం కూరగాయలను అధికంగా తినే పురుషులకు ప్రోస్టేట్ క్యాన్సర్ వచ్చే ప్రమాదం గణనీయంగా తక్కువగా ఉంటుంది. రోజుకు 10 గ్రాముల కంటే ఎక్కువ ఈ కూరగాయలు తినే పురుషులలో ప్రమాదం చాలా తక్కువగా ఉందని పరిశోధకులు గుర్తించారు.

## ఒకటికి రెండుసార్లు ముఖం కడుగుతున్నారా?



ఫ్రెష్‌గా అనిపించాలనో, అందంగా కనిపించాలనో మనం డైలీ రెండు మూడుసార్లు ముఖం కడిగేస్తుంటాం. పైగా సబ్బు పెట్టి నాలుగైదుసార్లు రుద్దీ రుద్దీ వాష్ చేస్తుంటాం. కానీ ఇలా చేయడం చర్మ ఆరోగ్యానికి మంచిది కాదంటున్నారు డాక్టర్లు, డెర్మటాలజిస్టులు. పైగా అలా చేయడంవల్ల వృద్ధాప్య ఛాయలు త్వరగా వస్తాయని అంటున్నారు. రోజుకు ఒక్కసారి కడిగితే సరిపోతుందని, సబ్బు వాడకపోతే ఇంకా మంచిదని చెబుతున్నారు. నిజానికి చర్మంపై అసినెటోబాక్టర్ అనే గుడ్ బ్యాక్టీరియా ఉంటుంది. ఇది చర్మ ఆరోగ్యానికి మేలు చేస్తుంది. ఆక్సిడేటివ్ స్ట్రెస్, యూవీ డ్యామేజ్ నుంచి కాపాడుతుంది. అయితే రోజులో ఒకటికంటే ఎక్కువసార్లు సబ్బు లేదా ఫేస్ వాష్‌లతో ముఖం కడిగితే ఈ బ్యాక్టీరియా పూర్తిగా కొట్టుకుపోతుంది. దీనివల్ల చర్మంపై కొల్లాజన్ త్వరగా నాశనమై స్కిన్ డల్ అవడం, ముఖంపై ముడతలు, వృద్ధాప్య ఛాయలు రావడం వంటివి సంభవిస్తాయి. కాబట్టి చర్మం మీద ఉండే మైక్రోబయోమ్ (మంచి బ్యాక్టీరియా సమూహం) ఆరోగ్యంగా ఉండాలంటే రోజుకు ఒక్కసారి మాత్రమే ముఖం కడగాలి అంటున్నారు నిపుణులు. అదికూడా సాధ్యమైతే రాత్రిపూట మాత్రమే కడగాలి. ఉదయానికి కేవలం సాధారణ నీళ్లతో లేదా మైల్డ్ మిసెల్లార్ వాటర్‌తో తుడుచుకోవడమే మేలు. సబ్బు, ఫేస్‌వాష్, స్క్రబ్, కెమికల్ క్లెన్సర్లు వంటివి ఎక్కువగా వాడితే చర్మాన్ని అందంగా, తాజాగా ఉంచేందుకు అవసరమయ్యే సహజమైన స్కిన్ లేయర్ నశించిపోతుంది. మంచి బ్యాక్టీరియా కొట్టుకుపోయి చర్మం డ్రైగా మారుతుంది. కాబట్టి యంగ్, గ్లోయింగ్ స్కిన్ కావాలంటే.. రోజుకు ఒక్కసారి మాత్రమే ముఖం కడగడం మెటర్ అంటున్నారు నిపుణులు. దీంతోపాటు పండ్లు, కూరగాయలు, ఒమేగా–3 రిచ్ వంటి ఫుడ్స్ తినడం, క్వాలిటీ స్లీప్ వంటివి చర్మ ఆరోగ్యానికి మేలు చేస్తాయి.

## దానిమ్మ గింజలు క్రమం తప్పకుండా తింటే..

దానిమ్మ ఆరోగ్యానికి మేలు చేస్తుందన్న సంగతి అందరికీ తెలిసిందే. దానిమ్మ గింజల్లో ఉండే పాలీఫెనాల్స్ రక్తపోటును నియంత్రించడంలో, హృదయ సంబంధ వ్యాధులను నివారించడంలో సహాయపడతాయి. అంతే కాదు అవి చర్మాన్ని యువి కిరణాలు, ఆక్సీకరణ ఒత్తిడి నుంచి కూడా రక్షిస్తాయి. దానిమ్మ ఆరోగ్యానికి మేలు చేస్తుందన్న సంగతి అందరికీ తెలిసిందే. దానిమ్మ గింజల్లో ఉండే పాలీ ఫెనాల్స్ రక్తపోటును నియంత్రించడంలో, హృదయ సంబంధ వ్యాధులను నివారించడంలో సహాయపడతాయి. అంతే కాదు అవి చర్మాన్ని యువి కిరణాలు, ఆక్సీకరణ ఒత్తిడి నుంచి కూడా రక్షిస్తాయి. చర్మం ప్రకాశవంతంగా ఉండటానికి సహాయపడతాయి.



ముఖ్యంగా 21 రోజుల పాటు ప్రతిరోజూ ఓ కప్పు దానిమ్మ గింజలు తినడం వల్ల అనేక అరోగ్య ప్రయోజనాలు పొందవచ్చని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. దానిమ్మ గింజలను 21 రోజులు క్రమం తప్పకుండా తినడం వల్ల తక్షణ శక్తి లభిస్తుంది. మానసిక స్థితి మెరుగుపడుతుంది. ఒత్తిడి కూడా తగ్గుతుంది. ఈ పండు గింజల్లో యాంటీఆక్సిడెంట్లు ఉంటాయి. ఇవి హార్మోన్లను సమతుల్యం చేయడంలో సహాయపడతాయి. అవి మెదడును ఆక్సీకరణ ఒత్తిడి నుండి రక్షిస్తాయి. జ్ఞాపకశక్తిని మెరుగుపరుస్తాయి. మెదడు చురుకుగా పనిచేయడానికి సహాయపడతాయి. అంతే కాదు ఈ పండు విత్తనాలను తిపడం వల్ల దంతాలు, చిగుళ్ళు ఆరోగ్యంగా ఉంటాయి. ఇవి దంతాలను తెల్లగా చేస్తుంది. నోటి దుర్వాసనను కూడా తొలగిస్తుంది. దానిమ్మ గింజల్లో ఉండే ఫైబర్ కంటెంట్ పేగు కండరాలను మెరుగుపరుస్తుంది. అంతే కాదు ఇది మలబద్ధకాన్ని నివారించడానికి కూడా సహాయపడుతుంది. అధిక కొలెస్ట్రాల్‌తో బాధపడేవారు దానిమ్మ గింజలను క్రమం తప్పకుండా తీసుకోవడం మంచిది. వాటిలోని పోషకాలు చెడు కొలెస్ట్రాల్‌ను కరిగించి మంచి కొలెస్ట్రాల్‌ను పెంచుతాయి. దానిమ్మలో అధికంగా ఉండే ఐరన్ రక్తహీనతను తొలగించడంలో సహాయపడుతుంది.



# సినిమా



## గాయకుడిగా అదరగొట్టిన నవీన్ పొలిశెట్టి..



వరుసగా మూడు ఘన విజయాలతో ప్రేక్షకుల హృదయాలలో ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకున్న నవీన్ పొలిశెట్టి' అనగనగా ఒక రాజు' తో అలరించనున్నారు. ప్రచార చిత్రాలలో వైవిధ్యం చూపిస్తూ, ప్రేక్షకుల దృష్టిని ఆకర్షిస్తున్న ఈ సినిమా నుంచి తాజాగా, మొదటి పాట విడుదలైంది. 'భీమవరం బల్మా' పేరుతో వచ్చిన ఈపాట, కాస్త ముందుగానే పండుగ వాతావరణాన్ని తీసుకొని వచ్చింది. మాస్ ప్రేక్షకులతో పాటు, యువత మెచ్చేలా 'భీమవరం బల్మా' సాంగ్ ఉంది. ఈ పాటతో మొదటిసారి గాయకుడిగా మారిన నవీన్ పొలిశెట్టి, తొలి ప్రయత్నంలోనే ఆకట్టుకున్నారు. వినోదాన్ని పంచడంలోనే కాదు, పాటను ఆలపించడంలోనూ దిట్ట అనిపించుకున్నారు. ఇక కథానాయిక మీనాక్షి చౌదరి తో కలిసి ఈ పాటలో ఆయన చేసిన నృత్య ప్రదర్శన కట్టిపడేసింది. ఇద్దరి జోడి చక్కగా కుదిరి, పాటకు మరింత అందాన్ని తీసుకొచ్చారు. మిక్కీ జె మేయర్ సంగీతం ఈ పాటకు ప్రధాన బలంగా నిలిచింది. విన్న వెంటనే శ్రోతల మనసు దోచుకోని, వారిచే కాలు కదిపించేలా.. ఆయన స్వరపరిచిన తీరు మెప్పించింది. చంద్రబోస్ అందించిన సాహిత్యం కూడా ఆకట్టుకునేలా ఉంది. నవీన్ పొలిశెట్టితో కలిసి గాయని నూతన మోహన్ అద్భుతంగా ఆలపించారు. శ్రీకర స్టూడియోస్ సమర్పణలో సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ పతాకాలపై సూర్యదేవర నాగ వంశీ, సాయి సౌజన్య ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. 'అనగనగా ఒక రాజు' చిత్రానికి నూతన దర్శకుడు మారి దర్శకత్వం వహిస్తుండగా.. ఈ చిత్రం సంక్రాంతి కానుకగా 2026, జనవరి 14న భారీ స్థాయిలో విడుదల కానుంది.

## మంచు మనోజ్ ఆసక్తికర కామెంట్స్



అవినాశ్ తిరువీధుల హీరోగా, దర్శకుడిగా పరిచయమవుతున్న సినిమా 'వానర'. ఈ చిత్రంలో సిమ్రాన్ చౌదరి హీరోయిన్ గా నటిస్తోంది. నందు ప్రతినాయకుడిగా కనిపించనున్నారు. 'వానర' చిత్రాన్ని శంతను పత్తి సమర్పణలో సిల్వర్ స్క్రీన్ సినిమాస్ బ్యానర్ పై అవినాశ్ బుయానీ, ఆలపాటి రాజా, సి.అంకిత్ రెడ్డి నిర్మిస్తున్నారు. సాయి మాధవ్ బుర్రా డైలాగ్స్ అందిస్తున్న 'వానర' సినిమా మైథలాజికల్ రూరల్ డ్రామా కథతో ప్రేక్షకుల్ని ఆకట్టుకునేందుకు రాబోతోంది. వివేక్ సాగర్ మ్యూజిక్ ఈ సినిమాకు ప్రత్యేక ఆకర్షణ కాబోతోంది. తాజాగా, 'వానర' మూవీ టీజర్‌ను రాకింగ్ స్టార్ మంచు మనోజ్ చేతుల మీదుగా రిలీజ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ – 'వానర' చిత్రం టీజర్ లాంచ్‌కి గెస్ట్‌గా రావడం హ్యాపీగా ఉంది. అవినాశ్ గురించి నాకు తెలుసు. చాలా కష్టపడే తత్వం ఉన్నవాడు. ఫస్ట్ సినిమాకే హీరోగా నటించడంతో పాటు డైరెక్షన్ కూడా చేశాడు. అది అంత సులువు కాదు. ఈ రోజు చిన్న సినిమా పెద్ద చిత్రం లేదు. కంటెంట్ బాగుంటే ప్రేక్షకులు ఆదరిస్తున్నారు. బాగున్న ప్రతి మూవీ భాషలకు అతీతంగా ఇండియన్ సినిమా అయ్యింది. అవినాశ్ ఆయన టీమ్ కష్టపడి చేసిన ఈ మూవీ సక్సెస్ కావాలి. అవినాశ్, ఆయన టీమ్‌కు మంచి పేరు తీసుకురావాలి. అవినాశ్ ఫాదర్ హనుమంతరావు గారు హీరో కావాలని అనుకున్నారు కానీ పోలీస్ డిపార్ట్ మెంట్ లోకి వెళ్లారు. ఆయన తన కలను కొడుకు అవినాశ్ ద్వారా నిజం చేసుకున్నారు. ఈ రోజు అవినాశ్‌ను చూసి హనుమంతరావు గారు గర్వపడుతున్నారు. సాయిమాధవ్ బుర్రా గారితో అహం బ్రహ్మాస్మి సినిమా చేయాలి.

## నిద్రలేకుండా పని చేయాలి..



ఇండస్ట్రీలో హీరోయిన్ల వర్కింగ్ అవర్స్ పెద్ద చర్చ మొదలైంది. 8 గంటల పనిదినాలు పెట్టాలని గత కొద్ది రోజులుగా దీపికా పదుకొణె పోరాటం చేస్తోంది. ఈ సమయంలోనే ఆమెను దర్శకనిర్మాతలు భారీ ప్రాజెక్టస్ నుంచి తొలగించేశారు. దీంతో ఈ చర్చ ఇండస్ట్రీలో సంచలనంగా మారింది. ఈ పని గంటల కారణంగానే తప్పుకుందని వార్తలు వచ్చాయి. ఇక ఈ విషయంపై ఇప్పటికే ఎంతో మంది హీరోయిన్స్ ఈ విషయంపై స్పందించి దీపికాకు సపోర్ట్‌గా నిలిచారు. తాజాగా, ఈ లిస్ట్‌లోకి కీర్తి సురేష్ కూడా చేరిపోయింది. 'రివాల్వర్ రీటా'ప్రమోషన్స్‌లో భాగంగా వర్కింగ్ అవర్స్‌పై స్పందించింది. ఉనేను ఏ షెడ్యూల్‌కైనా అలవాటు పడగలను. మహానటి సినిమా సమయంలో ఒకే రోజులో మూడు వేర్వేరు షూటింగ్స్‌లో పాల్గొన్నాను. ఉదయం ఒక సినిమా, మధ్యాహ్నం మరొకటి, సాయంత్రం మూడో చిత్రం.. ఇలా అన్నింటికి న్యాయం చేశాను. కానీ ఇలా ప్రతి నటుడు చేయలేడు. వాళ్ల పరిస్థితులు సామర్థ్యాలు వేరు. 9 గంటలకు షూట్ ఉంటే హీరోయిన్లు మాత్రం 7:30వరకి సెట్లో ఉండాలి. అంటే 5:30కి నిద్ర లేవాల్సి వస్తుంది. సాయంత్రం 6:30 గంటలకి షూట్ అయిపోయినప్పటికీ మేకప్ తీయడం, కాస్ట్యూమ్ మార్చడం, ఇంటికి చేరడం.. ఇవన్నీ కలిపితే రాత్రి 10:30 గంటలకు అవుతుంది. తర్వాత జిమ్‌కు కూడా వెళ్లాలి. ఇలా చూస్తే హీరోయిన్లు రోజులు 6 గంటలు కూడా నిద్రపోరు. ఇది ఆరోగ్యానికి మంచిది కాదు. ఇంకా మా పరిస్థితి ఇలా ఉంటే.. ఇంకా టెక్నీషియన్స్ మాకంటే ముందే వచ్చి చివర్లో ఇంటికి వెళతారు. వారి పని గంటలు మరింత కఠినంగా ఉంటాయి. లైన్‌మ్యాన్‌లకు రోజులు కేవలం 3–4గంటల నిద్రే దొరకుతుంది. ఈ పరిస్థితిలో మార్పులు వస్తేనే బాగుంటుంది. అందరికీ అనుకూలమైన పనిగంటలను తీసుకురావాలి'' అని చెప్పింది. కాగా.. కీర్తి సురేష్ 'ఎల్లమ్మ' ప్రాజెక్ట్‌లో భాగం అయినట్లు గత కొద్ది రోజులుగా వార్తలు వస్తున్నాయి. 'బలగం'తో బ్లాక్ బస్టర్ అందుకున్న వేణు యెల్దండి దర్శకత్వంలో తెరకెక్కనుంది.

## నా శరీరం నా ఇష్టం..



బాలీవుడ్ స్టార్ హీరోయిన్ ఐశ్వర్య రాయ్ గత కొద్ది కాలంగా ఇండస్ట్రీకి దూరంగా ఉంటుంది. కానీ పలు కార్యక్రమాల్లో పాల్గొంటూ నిత్యం వార్తల్లో నిలుస్తోంది. తాజాగా, ఓ లోరియల్ పారిస్ స్టాండ్ అప్ శిక్షణా కార్యక్రమంలో పాల్గొన్న ఐశ్వర్య మహిళపై చేస్తున్న వేధింపుల గురించి మాట్లాడింది. వీధుల్లో వేధింపులను మీరు ఎలా ఎదుర్కొంటారు అని యాంకర్ ప్రశ్నించగా..''కళ్ల లోకి చూడకుండా ఉండొద్దు. నేరుగా కళ్ళలోకి చూడండి. మీ తల ఎత్తుకొని తిరగండి. ఫెమినైన్, ఫెమినిస్ట్. నా శరీరం, నా విలువ. మీ విలువను ఎప్పుడూ తగ్గించుకోవద్దు. మీపై మీరు సందేహపడొద్దు. మీ విలువ కోసం నిలబడండి. మీ దుస్తులు లేదా మీ లిప్‌స్టిక్ తప్పు కాదు. వీధుల్లో వేధింపులు ఎప్పుడూ మీ తప్పు కాదు'' అని చెప్పుకొచ్చింది. అంతేకాకుండా ఇన్‌స్టాగ్రామ్ ద్వారా ఓ పోస్ట్‌ను కూడా షేర్ చేసింది. ఇక అది చూసిన నెటిజన్లు ఆమెపై ప్రశంసలు కురిపిస్తున్నారు. యువతులకు, మహిళలందరికీ ఇది శక్తివంతమైన సందేశం అని అభిప్రాయపడుతున్నారు. ఇక ఐశ్వర్య రాయ్ చివరగా.. మణిరత్నం దర్శకత్వంలో తెరకెక్కిన చారిత్రక యాక్షన్ డ్రామా 'పొన్నియన్ సెల్వన్–2' చిత్రంలో కనిపించింది. విక్రమ్, రవి మోహన్, కార్తీ, త్రిష కృష్ణన్ వంటి నటులు కూడా నటించిన మంచి హిట్ అందుకుంది. అయినప్పటికీ ఐశ్వర్య మాత్రం ఇండస్ట్రీకి మొత్తానికి దూరం అయింది. ఇక ఆమె పర్సనల్ లైఫ్ విషయానికొస్తే.. అభిషేక్ బచ్చన్‌ను ప్రేమించి పెళ్లి చేసుకున్న ఐశ్వర్య ఇటీవల విడాకులు తీసుకున్నట్లు పలు పుకార్లు సంచలనం సృష్టించిన విషయం తెలిసిందే. తమ కూతురు ఆరాధ్యను మాత్రం ఐశ్వర్య తన దగ్గరే ఉంచుకున్నట్లు టాక్. పలు మనస్పర్థలు తలెత్తడంతోనే విడాకులు తీసుకున్నారని ప్రచారం జరిగింది.

## బేవర్స్ మాటలకు సమయం లేదు..



గత కొన్నేళ్లుగా సినీ ఇండస్ట్రీలోని కపు ల్స్ అనుకోని విధంగా విడాకులు తీసు కుని విడిపోతున్నారు. చిన్న చిన్న మనస్పర్థలకే పెళ్లైన ఏడాదికే పచ్చని కాపురాలను ముక్కలు చేసుకుంటున్నారు. ప్రేమించి పెళ్లి చేసుకున్నప్పటికీ తమ బంధాన్ని కొనసాగించలేకపోతున్నారు. ఒకప్పుడు టాలీవుడ్ బ్యూటిఫుల్ జంట ల్లో సింగర్స్ శ్రావణ భార్గవి, హేమ చంద్ర కూడా ఉన్నారు. ప్రేమించి పెళ్లి చేసుకున్న వీరికి ఓ పాప కూడా ఉంది. కానీ మనస్పర్థలు తలెత్తడంతో గత కొద్ది కాలంగా దూరంగా ఉంటున్నారు. విడాకులు తీసుకుని మూడేళ్ల క్రితమే విడిపోయినప్పటికీ డైవర్స్‌పై అధికారిక ప్రకటన చేయలేదు. కానీ వారు సోషల్ మీడియాలో పెట్టే పోస్టులతోనే వీరిద్దరు విడిపోయారని నెటిజన్లు కనిపెట్టేశారు. తాజాగా, ఓ ఇంట ర్వ్యూలో పాల్గొ న్న హేమచంద్ర విడాకులపై స్పందించాడు. ప్రస్తుతం ఇందుకు సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఇందులో యాంకర్ విడాకులపై ప్రశ్నించగా.. వార్తలు ఏదైనా సరే అది నిజమా కాదా పక్కన పెడితే దానివల్ల నీకు ఏమైనా పనికొస్తదా, అది తెలుసుకోవడం వల్ల నీకేమైనా ఉపయోగం ఉందా అంటే చెప్పు చెప్తా. నా పై వచ్చే కామెంట్స్ ని నేను కేర్ చెయ్యను, అవి నన్ను ఎఫెక్ట్ చెయ్యవు. అవి నిజమా కదా అనేది నేనెందుకు చెప్పాలి. నేను సింగర్‌గా తెలుసు.. దాని గురించి అడుగు. చాలా మంది ఏదో ఒక రకంగా వార్తల్లో ఉండాలి అని అనుకుంటారు.. కానీ నేను ఆ టైప్ కాదు. నేను మాట్లాడితే కనీసం ఒకరైనా ఇన్‌స్పైర్ అవ్వాలి. బేవర్స్ మాటలకు సమయం లేదు. ఎవరైనా దాని గురించి తెలుసుకోవాలనుకుంటే ఒక సెషన్ పెడదాం. వాళ్ళను ఒకటే ప్రశ్న అడుగుతాను.

## కోరుకున్న 'భాగ్యం' దొరికినట్టు ఉంది

మిస్టర్ బచ్చన్ తో తెరంగేట్రం చేసిన భాగ్యశ్రీ బోర్సేకు మంచి అవకాశాలు దొరుకుతున్నాయి కానీ సరైన హిట్ లేక ఎదురు చూపులు కొనసాగుతూనే వచ్చాయి. విజయ్ దేవరకొండ ప్యాన్ ఇండియా మూవీ కింగ్డమ్ తీవ్రంగా నిరాశపరచగా దుల్కర్ సల్మాన్ కాంత తమిళంలో యావరేజ్ అనిపించుకుంటే తెలుగులో డిజాస్టర్ అయ్యింది. అందుకే ఆంధ్రకింగ్ తాలూకా మీద బోలెడు నమ్మకం పెట్టుకుంది. ఇందులో కూడా పెర్ఫార్మన్స్ కు స్కోప్ ఉన్న క్యారెక్టరే దక్కింది. కోరుకున్నట్టుగా సినిమాకు పాజిటివ్ టాక్ వచ్చింది. రివ్యూలు అధిక శాతం ఒకసారి చూడచ్చని రికమండ్ చేశాయి. ఆక్యుపెన్సీలు సాయంత్రం నుంచి పెరిగాయి. ఏ స్థాయిలో హిట్ అనిపించుకుంటుందనేది ఇప్పుడే చెప్పలేం కానీ రామ్ అభిమానులు మాత్రం హ్యాపీగా ఉన్నారు. లెన్త్, క్లైమాక్స్ పరంగా కొన్ని ఇష్యూస్ ఉన్నప్పటికీ కంటెంట్ లో ఉన్న సోల్ జనాలకు కనెక్ట్ అయిపోవడంతో బాగా లేదనే మాట ఎవరు అనడం లేదు. ఈ మాత్రం రెస్పాన్స్ చాలు వసూళ్లు పెరగడానికి. భాగ్యశ్రీ బోర్సేతో దర్శకుడు మహేష్ బాబు ఇంచు కూడా గ్లామర్ షో చేయనివ్వలేదు. పద్దతి గల పెద్ద కుటుంబంలో అమ్మాయి ఎలా ఉంటుందో అలాగే ప్రెజెంట్ చేశారు. రామ్ లిప్ లాక్ మినహాయించి ఇబ్బంది అనిపించే సీన్స్ సాంగ్ ఏవీ లేవు. అధరచుంబనం కూడా సన్నివేశం డిమాండ్ మేరకే. ఈ మూవీ ఆమెకు స్పెషల్ అని చెప్పడానికి కారణం లేకపోలేదు. టాలీవుడ్ లో హీరోయిన్ల కొరత కనిపిస్తూనే ఉంది. శ్రీలీల ఎక్కువగా బాలీవుడ్ మీద ఫోకస్ పెడుతోంది. తెలుగులో చేసినవి సూపర్ ఫ్లాప్ అవుతున్నాయి. రష్మిక మందన్న అన్ని భాషలను బ్యాలన్స్ చేసే ప్రయత్నంలో ఉండటంతో కేవలం తెలుగుకే పరిమితం కావడం లేదు.



# కర్నూల్ సిటీ కాంగ్రెస్ అధ్యక్ష పదవికి దరఖాస్తుల స్వీకరణ

### కేంద్ర కమిటీ అబ్జర్వర్ హెచ్ సి యోగేష్

కర్నూలు నవంబర్ 28 వుదయం న్యూస్ ప్రతినిధి :కర్నూలు సిటీ కాంగ్రెస్ అధ్యక్ష పదవికి దరఖాస్తులు స్వీకరించబడునని కాంగ్రెస్ కేంద్ర కమిటీ పరిశీలకులు హెచ్ సి యోగేష్ తెలియజేశారు. శుక్రవారం ఏపీసిసి పరిశీలకులు సాకే శంకర్ , సొంటి నాగరాజు తో కలిసి జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నుండి వెలువడిన పత్రిక ప్రకటనలో యోగేష్ మాట్లాడుతూ సంఘటన్ శ్రీజన్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకులు రాహుల్ గాంధీ మరియు అఖిలభారత కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే ఆదేశాల మేరకు దేశవ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీని ప్రక్షాళన చేసి, పార్టీని బలోపేతం చేసే దిశలో భాగంగా ప్రతి జిల్లా మరియు నగర కాంగ్రెస్ నూతన అధ్యక్షుల నియామక ప్రక్రియలో భాగంగా ఈ కార్యక్రమం చేపట్టుచున్నామని, కనుక కర్నూలు నగర కాంగ్రెస్ అధ్యక్ష పదవికి ఆసక్తిగల ఆశావహులు 29:11:2025 తేదీ శనివారం సాయంకాలం నాలుగు గంటల నుండి కర్నూలు జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కేంద్ర కమిటీ పరిశీలకులు అందుబాటులో ఉంటామని ఎవరైనా దరఖాస్తు చేసుకునే స్వేచ్ఛ కాంగ్రెస్ పార్టీ ఇచ్చిందని కనుక




కాంగ్రెస్ పార్టీని క్షేత్రస్థాయిలో అభివృద్ధి చేసి పార్టీ సిద్ధాంతాలకు, విలువలకు కట్టుబడి, కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేసే ఆసక్తి గల ఆశావహులు కర్నూలు సిటీ కాంగ్రెస్ అధ్యక్ష పదవికి దరఖాస్తు చేసుకోవచ్చని యోగేష్ తెలియజేశారు.

# జనం కోసం జమాల్ ఖాన్.



ఆదివాసి గ్రామానికి రహదారి మరమ్మత్తులు.. సొంత ఖర్చులతో స్వయంగా పర్యవేక్షణ. చింతూరు.. నవంబర్ 28 వుదయం న్యూస్ : జనం కోసం జన హితం కోరే మన్యంలో పరోపకారం చేసే మహోన్నత వ్యక్తిగా మన్య సీమకు ఒక శక్తిగా ఎదుగుతూ ఆపదలో ఉన్న వారిని ఆపద్బాంధవుడిలా ఆదుకుంటూ ఎక్కడ కష్టం ఉంటే అక్కడ వాలిపోయి ఓదార్చి వెన్నంటిగా ఉంటూ అహర్నిశలు పేదల పెన్నిధిగా సేవలందిస్తున్న జనం మనిషి జమాల్ ఖాన్ అనే చెప్పుకోవాలి.. కుయుగూరు నుండి బంధం గుంపు వరకు భారీ వర్షాలకు వరదలకు రహదారి పూర్తిగా శిథిలమైపోయి కనీసం నడిచేందుకు కూడా వీలు లేకుండా ఉన్న క్రమంలో ఆ గ్రామానికి చెందిన ఆదివాసీలు రహదారి కల్పించాలని మరమ్మత్తులు చేసి మా కష్టాలు తీర్చాలని జెకె సిటీ ట్రస్ట్ చైర్మన్ తెలుగుదేశం మండల అధ్యక్షులు మొహమ్మద్ జమాల్ ఖాన్ కు విన్నవించారు. ఆ మరుక్షణమే స్వయంగా ఆ గ్రామానికి వెళ్లి రహదారిని పరిశీలించి తన సిబ్బంది వాహనాలను రోడ్డు మరమ్మతుకు ఏర్పాట్లు చేయడం జరిగింది. ట్రాక్టర్ల ద్వారా గ్రావెల్ ను తెప్పించి జెసిబి సహాయంతో మట్టిని గోతుల్లో నింపి అడ్డంకిగా ఉన్న చెట్లను తన చైన్ మిషన్ ద్వారా తొలగించి రహదారినీ ఏర్పాటు చేశారు. తానే స్వయంగా దగ్గర ఉండి మార్గదర్శకాలు చెబుతూ సిబ్బందికి రోడ్డు మరమ్మత్తులు నిర్వహించారు. అడిగిన వెంటనే కాదనకుండా రోడ్డు మరమ్మతులు చేసి తమ గ్రామ ప్రజలకు రహదారి సౌకర్యం కల్పించినందుకు కుయుగూరు బంధం గుంపు ఆదివాసీలు జమాల్ ఖాన్ కు ధన్యవాదాలు తెలిపినారు. ఈ ఏర్పాట్లలో సహకరించిన జే కే సి ట్రస్ట్ సభ్యులు వ్యవసాయ మార్కెట్ కమిటీ సభ్యుడు పి సాల్మన్ రాజు, ఎస్ కే రియాజ్ తదితరులు పాల్గొన్నారు.

# మహిళలకు విద్యా ద్వారాలు తెరిచిన విప్లవకారుడు మహాత్మ జ్యోతిరావు పూలే. మాజీ ఎమ్మెల్యే విక్రమ రెడ్డి.



ఆత్మకూరు నవంబర్ 28 వుదయం ప్రతినిధి ఆత్మకూర్ నియోజకవర్గం వైసీపీ మాజీ ఎమ్మెల్యే సమన్వయకర్త మేకపాటి విక్రమ్ రెడ్డి మహాత్మా జ్యోతిరావు పూలే వర్ధంతి సందర్భంగా ఆయనకు ఘన నివాళి అర్పిస్తూ మహిళలకు విద్యను నేరంగా చూసిన రోజుల్లోనే మహిళలకు విద్యా ద్వారాలు తెరిచిన విప్లవకారుడు జ్యోతిరావుపూలే నని. తన సతీమణి సావిత్రి బాయిని చదివించి ఈ దేశపు మొదటి మహిళా టీచర్‌గా నిలబెట్టిన దార్శనికుడు ఆయనేనని. నేడు ఆ మహనీయుడి వర్ధంతి సందర్భంగా ఆయన సమాజానికి చేసిన సేవలను స్మరించుకుంటూ నివాళు లు అర్పిస్తున్న అని తెలియజేశారు.

# పంచాయతీల పునర్వ్యవస్థీకరణపై నిషేధం ఎత్తివేత.

ఆత్మకూరు నవంబరు 28 వుదయం ప్రతినిధి రాష్ట్రంలో గ్రామ పంచాయతీల పునర్వ్యవస్థీకరణ, విభజన ప్రక్రియపై ఉన్న నిషేధాన్ని ఎత్తివేస్తూ పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. వచ్చే ఏడాది మార్చి నెలాఖరుకు గ్రామ పంచాయతీల సర్పంచులు, వార్డు సభ్యుల పదవీ కాలం ముగియనుంది. ఇక గ్రామ పంచాయతీ ఎన్నికల నగారా మోగించనున్నారు. ఈ నేపథ్యంలో రాష్ట్ర వ్యాప్తంగా గ్రామ పంచాయతీల పునర్వ్యవస్థీకరణ, విభజన చేపట్టాల్సి ఉంది. ఎన్నికలు జరిగే లోపు ఈ ప్రక్రియ పూర్తి చేసుకోవాలని ఇప్పటికే రాష్ట్ర ఎన్నికల కమిషన్ రాష్ట్ర ప్రభుత్వానికి లేఖ రాసింది. పలు జిల్లాల్లో పంచాయతీల విభజన, విలీనం, పునర్వ్యవస్థీకరణ కోసం దరఖాస్తు చేసుకున్నారు. చాలా జిల్లాల్లో ఈ ప్రక్రియ మొదలైంది. ఈ ప్రక్రియ పూర్తికి పునర్వ్యవస్థీకరణ, విభజన పై ఉన్న నిషేధం ఎత్తేయాల్సిన నేపథ్యంలో ఉత్తర్వులు జారీ అయ్యాయి.

# నవంబర్ 29 రాత్రి నుండి డిసెంబర్ 4 వరకు 'సైక్లోన్ డిట్వా' ప్రభావం.

ఆత్మకూరు నవంబర్ 28 వుదయం ప్రతినిధి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంపై పూర్తి స్థాయిలో ఉంటుంది. ముఖ్యంగా దక్షిణ కోస్తాలోని తిరుపతి మరియు నెల్లూరు జిల్లాల్లో భారీ నుండి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది.?ప్రాంతాల వారీగా వర్షపాత వివరాలు:?దక్షిణ కోస్తా ఆంధ్రా (తిరుపతి, నెల్లూరు, దక్షిణ ప్రకాశం):?ఈ ప్రాంతంలో నవంబర్ 30 రాత్రి నుండి డిసెంబర్ 4 రాత్రి వరకు వర్షాలు ఉంటాయి. ఇందులో ప్రధానంగా డిసెంబర్ 1 మరియు డిసెంబర్ 2 ఉదయం వరకు అత్యంత భారీ వర్షాలు కురుస్తాయి. డిసెంబర్ 3 మరియు 4 తేదీల్లో తుఫాను ప్రభావం వల్ల వర్షాలు కొనసాగుతాయి. మొత్తంగా ఈ ప్రాంతంలో భారీ నుండి అతి భారీ వర్షాలు పడతాయి, ముఖ్యంగా తిరుమల ప్రాంతంలో అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది.?మధ్య ఆంధ్రా (మిగిలిన ప్రకాశం, బాపట్ల, ఎన్టీఆర్, కోనసీమ, కాకినాడ, ఏలూరు, గుంటూరు, పల్నాడు, తూర్పు 1 మరియు డిసెంబర్ 2వ తేదీల్లో వర్షాలు ఉంటాయి, డిసెంబర్ 2 నుండి వర్షాలు తగ్గుముఖం పడతాయి. తెలంగాణ సరిహద్దుకు దగ్గరగా ఉన్న ప్రాంతాల్లో తేలికపాటి వర్షాలు, సముద్ర తీరానికి (బంగాళాఖాతం) దగ్గరగా ఉన్న ప్రాంతాల్లో భారీ వర్షాలు కురుస్తాయి. విజయవాడ – గుంటూరు – ఏలూరు ప్రాంతాల్లో కచ్చితంగా వర్షాలు పడే అవకాశం ఉంది.?ఉత్తరాంధ్ర ప్రాంతం (వైజాగ్, విజయనగరం, శ్రీకాకుళం, అల్లూరి సీతారామరాజు, పార్వతీపురం, అనకాపల్లి):?ఇక్కడ ప్రధానంగా డిసెంబర్ 2న మాత్రమే వర్షాలు ఉంటాయి. అయితే డిసెంబర్ 1న వైజాగ్ – అనకాపల్లి ప్రాంతాల్లో అక్కడక్కడ ముందస్తు జల్లులు పడవచ్చు. ఉత్తరాంధ్రలో భారీ వర్షాలు ఉండకపోవచ్చు, కానీ మేఘావృతమైన ఆకాశం మరియు చల్లని వాతావరణంతో పాటు అప్పుడప్పుడు జల్లులు లేదా తేలికపాటి వర్షాలు పడతాయి.

# ప్రతి విద్యార్థికి జెన్ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ మీద శిక్షణ

ప్రొద్దుటూరు, నవంబర్ 28, (వుదయం ప్రతినిధి) ప్రొద్దుటూరు–హెచ్.సి.ఎల్ టెక్ చెన్నై ల మధ్య ఎం ఓ యు సాయి రాజేశ్వరి ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ఇంజనీరింగ్ కళాశాల నందు శుక్రవారం చెన్నైకి చెందిన హెచ్ సి ఎల్ టెక్ కంపెనీ వారు ఇంజనీరింగ్ చదువుతున్న ప్రతి శిక్షణ ఇవ్వడంతోపాటు ప్రతి విద్యార్థికి ఏడాదికి మూడు సర్టిఫికెట్లు చొప్పున బీటెక్ కోర్స్ పూర్తయ్య లోపల 12 సర్టిఫికెట్లు ఇవ్వడం జరుగుతుంది. ఈ సర్టిఫికెట్ల ద్వారా విద్యార్థులకు హెచ్ సి ఎల్ టెక్ లో కానీ మరియు ఏ ఇతర సాఫ్ట్వేర్ కంపెనీలలో ఉద్యోగం పొందడానికి ఉపయోగపడతాయని, ఈ శిక్షణ జనవరి 2026 నుండి ఎస్సారైటి కళాశాల క్యాంపస్ కు కంపెనీవారు




స్వయంగా వచ్చి శిక్షణ ప్రారంభిస్తారని కంపెనీ హెడ్ యూనివర్సిటీ బిజినెస్ శ్రీ గణేష్ వెంకట రామన్, కరస్పాండెంట్ బసిరెడ్డి వీర కళ్యాణ్ రెడ్డి మధ్య ఒక అవగాహన ఒప్పందం కుదుర్చుకోవడం జరిగినదని ప్రిన్సిపల్ డాక్టర్ పాండురంగన్ రవి తెలిపారు.

# సైబర్ నేరాలు, డ్రగ్స్, సోషల్ మీడియా పై ప్రభావం , సామాజిక భాద్యత , మహిళల భద్రతకు శక్తి యాప్ , వాట్సప్ సేవల పై విద్యార్థులకు అవగాహన చేస్తున్న కర్నూలు పోలీసులు.

కర్నూలు నవంబర్ 28 వుదయం న్యూస్ ప్రతినిధి: జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఆదేశాల మేరకు సైబర్ నేరాలు, డ్రగ్స్, సోషల్ మీడియా పై ప్రభావం , విద్యార్థులలో సామాజిక భాద్యత , మహిళల భద్రతకు శక్తి యాప్ , వాట్సప్ సేవల పై పాఠశాలలు, కళాశాలల్లో వాటి సేవలను కర్నూలు పోలీసులు విద్యార్థీ , విద్యార్థినీలకు అవహాగాన చేస్తున్నారు. ఈ సంధర్బంగా ఈ రోజు కర్నూలు డిస్పీ జె. బాబు ప్రసాద్ మరియు కర్నూలు టు టౌన్ సిఐ నాగరాజారావు, కర్నూలు ట్రాఫిక్ సిఐ మన్సురుద్దీన్ , ఎస్సై తిమ్మయ్య లు కలిసి కర్నూలు టౌన్ మోడల్ జూనియర్ కళాశాలలోని విద్యార్ది, విద్యార్థినిలకు సైబర్ నేరాలు ,డ్రగ్స్, సోషల్ మీడియాపై ప్రభావం , విద్యార్థులలో సామాజిక భాద్యత , పోక్సో చట్టాల పై అవగాహన కల్పించారు.ఆయా పోలీస్ స్టేషన్ పరిధిలలో కూడా శక్తి టీం బృందాలు పలు పాఠశాలల్లో విద్యార్థులకు డయల్ 112 , 100 , 1098 ,1930 , శక్తి యాప్, మహిళలు అత్యవసర సమయాల్లో నేరుగా పోలీసులకు ఫిర్యాదు చేసేందుకు శక్తి " వాట్సప్ 7993485111 నెంబర్ ను మహిళలు, చిన్నారుల భద్రత కోసం సేవ్ చేసుకోవాలని తెలియజేస్తున్నారు. ఎక్కడైనా గంజాయి



, డ్రగ్స్, మాదకద్రవ్యాల సేవించడం చూసినా విక్రయాలు, వినియోగం గురించి సమాచారం తెలిస్తే ఈగల్ టోల్ ఫ్రీ నంబర్ 1972 కు అందించాలని సూచిస్తున్నారు. పాఠశాలలో విద్యార్థినులకు గుడ్ టచ్ %ు% బ్యాడ్ టచ్ మధ్య తేడా, స్వీయ రక్షణ పద్ధతులు, ఈవ్ టీజింగ్, ప్రేమ పేరుతో మోసాలు , మహిళలపై జరిగే నేరాల పై అవగాహన కల్పిస్తున్నారు. 2025 జనవరి నుండి నవంబర్ 28 వ తేదీ వరకు శక్తి యాప్ ను జిల్లాలో 19,846 మంది డౌన్లోడ్ చేసుకున్నారు.

# అణగారిన వర్గాల ఆశాజ్యోతి

### జ్యోతిరావు పూలే
### మాజీ ఎమ్మెల్సీ ఎం సుధాకర్ బాబు



కర్నూలు నవంబర్ 28 వుదయం న్యూస్ ప్రతినిధి :అణగారిన వర్గాల ఆశాజ్యోతి మన జ్యోతిరావు పూలే గారని మాజీ ఎమ్మెల్సీ ఏఐసీసీ సభ్యులు ఎం సుధాకర్ బాబు ఆయన సేవలను కొనియాడారు. శుక్రవారం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జరిగిన మహాత్మ జ్యోతిరావు పూలే 135వ వర్ధంతి సందర్భంగా పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సుధాకర్ బాబు మాట్లాడుతూ సామాజిక కార్యకర్తగా, మేధావిగా, కుల వ్యతిరేక సామాజిక సంస్కర్తగా, రచయితగా, కులం పేరుతో తరతరాలుగా అన్ని రకాలుగా అణచి వేతకుగురెట్కన బడుగు, బలహీన వర్గాల ప్రజలకు ఆత్మస్థైర్యం కల్పించి, వారి హక్కుల కోసం పోరాడి, సాధికారత కల్పనకు కృషి చేసిన మహనీయుడు మన జ్యోతిరావు పూలే అతను భారతదేశంలో కుల వివక్షకు వ్యతిరేకంగా కోట్లాది ప్రజానీకం కోసం, పేద, అణగారిన, అంటరాని ప్రజల హక్కుల కోసం పోరాడాడని మహిళోద్ధరణకు కృషి చేసాడని 1873 సెప్టెంబరు 24న జ్యోతిరావుపూలే తన అనుచరులతో కలిసి, దిగువ కులాల ప్రజలకు సమాన హక్కులను పొందటానికి సత్యశోధక్ సమాజ్ (సొసైటీ ఆఫ్ సీకర్స్ ఆఫ్ ట్రూత్) ను ఏర్పాటు చేశాడని సామాజిక సంస్కరణ ఉద్యమంలో జ్యోతిరావుపూలే ఒక ముఖ్యమైన వ్యక్తిగా పరిగణించబడ్డాడని ఆయన సేవలను కొనియాడారు. ముందుగా జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మహాత్మ జ్యోతిరావు పూలే చిత్రపటమునకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఐఎన్టీయూసీ జిల్లా అధ్యక్షులు బి బతుకన్న, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు ఎస్సీ బజారన్న, మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షులు షేక్ ఖాజా హుస్సేన్, ఐఎన్టియుసి సిటీ అధ్యక్షుడు ఆర్ ప్రతాప్ సిటీ ఎస్సీ సెల్ అధ్యక్షులు డబ్ల్యు సత్యరాజు కాంగ్రెస్ నాయకులు బి సుబ్రహ్మణ్యం, షేక్ మాలిక్ భాష, కేశవరెడ్డి, శివానంద, జాన్ సదానందం, శేఖర్, జమ్మన్న, ఇలియాజ్ భాష మొదలుగు వారు పాల్గొన్నారు.

# మహాత్మ జ్యోతిరావు పూలే గారికి అంబేద్కర్ సేన నాయకుల ఘన నివాళులు

### అంబేద్కర్ సేన రాష్ట్ర కన్వీనర్ దప్పెల్ల దేవదాసు
### అంబేద్కర్ సేన రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ ఎన్. బి సాగర్

ప్రొద్దుటూరు, నవంబర్ 28, (వుదయం ప్రతినిధి) ప్రొద్దుటూరు లో మైదుకూరు రోడ్డు ఆర్టీసీ బస్టాండ్ దగ్గర ఉన్న జ్యోతిరావు పూలే గారి విగ్రహం దగ్గర 135వ వర్ధంతి సందర్భంగా అంబేద్కర్ సేన నాయకులు ఘనంగా నివాళులు అర్పించారు.అంబేద్కర్ సేన రాష్ట్ర కన్వీనర్ దప్పెల్ల దేవదాసు మరియు అంబేద్కర్ సేన రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ ఎన్. బి సాగర్ నాయకులు మాట్లాడుతూ.. మహాత్మ జ్యోతిరావు పూలే సమాజ అభ్యున్నతికి చేసిన అద్భుత సేవలను కొనియాడారు. ముఖ్యంగా వెనుకబడిన వర్గాల విద్య, హక్కుల సాధన, సామాజిక సమానత్వం కోసం ఆయన చేసిన కృషి నేటికీ ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు.

# సమస్యల పరిష్కారానికే ప్రజా దర్బార్

### ఎమ్మెల్యే మద్దులూరి మాల కొండయ్య

చీరాల నవంబర్ 28 ( వుదయం పత్రిక ప్రతినిధి)ప్రజల సమస్యల పరిష్కారం కోసమే కూటమి ప్రభుత్వం ప్రజా దర్బార్ ను ఏర్పాటు చేసినట్లు శాసనసభ్యులు మద్దులూరు మాలకొండయ్య పేర్కొన్నారు. ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని శుక్రవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలకు సంబంధించి అర్హులైన ప్రతి ఒక్కరు తమ సమస్యలను పరిష్కరించుకోవాలని తెలియజేశారు. సమస్యలను సత్వరమే అధికారుల దృష్టిలో పెట్టి వీలైనంత త్వరగా పరిష్కరించడం జరుగుతుందని అన్నారు. ప్రజాదర్బార్ కార్యక్రమానికి ఎమ్మెల్యే హాజరై ప్రజల వద్ద నుండి స్వయంగా అర్జీలను స్వీకరించారు. ఎమ్మెల్యే హాజరైన ప్రజాదర్బార్ కార్యక్రమానికి అధిక సంఖ్యలో ప్రజలు విచ్చేసి అర్జీలను సమర్పించారు. ఈనాటి ప్రజా దర్బార్ లో మొత్తం 261 పైగా అర్జీలు రాగా వీటిలో ఇంటి నిర్మాణాల కోసం %ు% ఇంటి స్థలాల కోసం 220, పింఛన్లకు సంబంధించి 29, ఇతర సమస్యలపై 12 అర్జీలు



వచ్చాయి. కార్యక్రమంలో ఏఎంసి చైర్మన్ కౌతువరపు జనార్ధన్, మున్సిపల్ చైర్మన్ మించాల సాంబశివరావు , కౌన్సిలర్లు అధికారులు ప్రజాప్రతినిధులు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# జ్యోతి రావు పూలే 136 వ వర్ధంతి

ప్రొద్దుటూరు, నవంబర్ 28, (వుదయం ప్రతినిధి) పట్టణంలోని గీతాశ్రమం వీధిలో వున్న బి.సి. ప్రజా చైతన్య సమాఖ్య కార్యాలయంలో శుక్రవారం సమాఖ్య అధ్యక్షులు బొర్రా రామాంజనేయులు ఆధ్వర్యంలో మహాత్మ జ్యోతి రావ్ పూలే చిత్రపటానికి గౌరవ సభ్యులు ఘన నివాళి సమర్పించారు.ఈ సందర్భంగా సమాఖ్య అధ్యక్షులు మాట్లాడుతూ జ్యోతి రావు పూలే సామాజిక కార్యకర్త, సంఘ సంస్కర్త రచయిత అని, ఆయన అణగారిన వర్గాల అభ్యున్నతికి కృషి చేశారని గుర్తు చేశారు. సమాజంలో పేదలు, మహిళలు, మరియు అణగారిన వర్గాల విద్య, సంక్షేమం కోసం కృషి చేశారని కొనియాడారు. పూలే బాలికల కోసం మొదటి పాఠశాలను 1848లోనే పూణేలో ప్రారంభించి, పాఠశాల విద్యను బ్రాహ్మణులకే కాక అణగారిన అన్ని వర్గాల వారికి విద్య నందించే ప్రయత్నం చేశారని వివరించారు. ఈ కార్యక్రమంలో బీసీ ప్రజా చైతన్య సమాఖ్య ప్రధాన కార్యదర్శి దేవేంద్రుడు,



కోశాధికారి మడకా సంటెయ్య, గౌరవ సలహాదారు గుంగుమల్ల నాగయ్య, ఉపాధ్యక్షులు పి. ప్రతాప్ నాయుడు, జి.సి. పుల్లయ్య, కార్యదర్శి దస్తగిరి, సంయుక్త కార్యదర్శులు బత్తల శ్రీనివాసులు, తుపాకుల చౌదయ్య పాల్గొన్నారు.

# ఇస్కాన్ లో గీతా జయంతి ఉత్సవాలు

ప్రొద్దుటూరు, నవంబర్ 28, (వుదయం ప్రతినిధి) స్థానిక కొర్రపాడు రోడ్డులోని రిలయన్స్ మార్ట్ ప్రక్కన వున్న ఇస్కాన్ మందిరంలో భగవద్గీతా జయంతి ఉత్సవాలు నిర్వహిస్తున్నామని ఇస్కాన్ ప్రతినిధులు నిరంజన్ గోవింద దాస్, భక్త నాగ దాస్ తెలిపారు. శుక్రవారం స్థానిక ప్రెస్ క్లబ్ లో వారు విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ నవంబర్ 30 ఆదివారం, డిసెంబర్ 01 సోమవారం ఇస్కాన్ మందిరానికి మొట్టమొదటిసారిగా మన రాయలసీమకు విచ్చేస్తున్న తెలుగువారి దివ్యమైన వెలుగు శ్రీకృష్ణుడు ఇచ్చిన ఒక ఆశాకిరణం, భగవద్గీత సందర్భంగా విచ్చేస్తున్నారని వివరించారు. ఆదివారం శ్రీమాన్ ప్రణవానంద ప్రభువులచే ఆధ్యాత్మిక ప్రవచనాలు, సోమవారం శ్రీమద్భాగవత ప్రవచనము, హరినామ సంకీర్తనము, శ్రీమాన్ ప్రణవానంద ప్రభువులచే భగవద్గీత యదాతథం ప్రత్యేక ప్రవచనాలు వుంటాయన్నారు. అనంతరం గీతా తులాభారం జరగనుందని తెలిపారు. మరిన్ని వివరాలకు 9959810372, 8919048533 నెంబర్లను సంప్రదించాలని సూచించారు.

వుదయం



### మాజీ ఎమ్మెల్యే ప్రతాప్ కుమార్ రెడ్డి క్షేమం కోసం

# అమ్మవారికి పూజలు



కావలి, నవంబర్ 28 ( వుదయం పత్రిక ప్రతినిధి ):కావలి మాజీ శాసన సభ్యులు రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి క్షేమం కోసం కావలి కలుగోలమ్మ శాంభవి ఆలయంలో కుంకుమ పూజ కార్యక్రమం శుక్రవారం చేపట్టారు. వైఎస్ఆర్సిపి పార్టీ నాయకులు చేపట్టిన ఈ కార్యక్రమం మాజీ ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి బైపాస్ సర్జరీ జరిగిన సందర్భంగా వారు క్షేమం కోరి ఆయురారోగ్యాలతో సంపూర్ణ ఆరోగ్యంతో కావలి పట్టణానికి తిరిగి రావాలని, వారి మేలు కోరుతూ, కావలి పట్టణ మరియు నియోజకవర్గ నాయకులు మహిళలు విశేషంగా పాల్గొని ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమం పట్టణ అధ్యక్షుడు కేతిరెడ్డి శివకుమార్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగింది. కార్యక్రమంలో జడ్పిటిసి జంపని రాఘవులు, ఏఎంసీ చైర్మన్ మాజీ సనిపోయిన ప్రసాద్ యాదవ్, షావుల్ చందు చైతన్య యాదవ్, తిరుపతి, పార్థు సునీల్ గవాస్కర్, పరుసు మాల్యాద్రి, చెన్నుపాటి ప్రసాద్ నాయుడు పలువురు సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

### అయ్యా మంత్రిగారు సోమశిల ఆత్మకూరు రోడ్డు

# కొత్త రోడ్డు వేయండి

సిపిఎం పార్టీ నిరసన,రాస్తా రోకో



ఆత్మకూరు రూరల్ అనంతసాగరం నవంబర్ 28 ( వుదయం ప్రతినిధి ):: సోమశిల ఆత్మకూరు రోడ్డు గోతులతో ఉండటంతో కొత్త రోడ్డు వేయాలని కోరుతూ సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో అయ్యా మంత్రి సోమశిల ఆత్మకూరు కొత్త రోడ్డు నిర్మాణం చేయాలని అనంతసాగరం మండల కేంద్రం తాజ్ కేఫ్ సెంటర్ వద్ద నిరసన , రాస్తా రోకో కార్యక్రమం నిర్వహించడం జరిగింది.

ఈ సందర్భంగా సిపిఎం పార్టీ అనంతసాగరం మండల కార్యదర్శి అన్వర్ బాషా మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 15 నెలలు పూర్తి అయిన ఇప్పటివరకు రోడ్ల పై ఉండే గుంతలో ఒక తట్టమట్టి కూడా వేయలేదని అన్నారు.ఎన్నికల గెలవడం కోసం అధికారంలోకి వచ్చిన 6నెలలో రోడ్లు వేస్తామని ఇచ్చిన హామీ అమలుచేయలేదు, సోమశిల ఆత్మకూరు రోడ్డు గోతులతో ఉన్నదని ఆ రోడ్డు మీద ప్రయాణం చేయాలంటే నరకం కనబడుతున్నది అన్నారు. మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి గారు సోమశిల జలాశయం నీటిని విడుదల చేసేటప్పుడు గోతులు లేని హైవే రోడ్లు మీద వచ్చి వెళుతున్నారని ఒక్కసారి మంత్రిగారు ఆత్మకూరు నుండి సోమశిలకు ఈ భయంకరమైన గుంతల రోడ్డు మీద రావాలని మండల ప్రజలు కోరుతున్నారని అన్నారు.వర్షాలకు రోడ్డు మీద ఉండే గుంతలో నీళ్లు నిలబడి ఉండటంతో అనేక ప్రమాదాలు జరుగుతున్నాయని అన్నారు.ఆనం అంటే అభివృధి అంటారు ఈ రోడ్డు చూస్తేనే అభివృద్ధి కనబడుతుందని అన్నారు.మంత్రి గారు తక్షణమే స్పందించి సోమశిల ఆత్మకూరు కొత్త రోడ్డు వేయాలని, అలాగే వర్షాల సమయంలో ముత్తుకూరు, కమ్మవారి పల్లి వాగులలో నీళ్ళు నిలబడి ఉండటం వలన ప్రయాణికులు ఇబ్బందికరంగా, ప్రమాదకరంగా ఉన్నదని వాటిమీద బ్రిడ్జిలు నిర్మించాలని అన్నారు.లేని పక్షంలో అన్ని రాజకీయ పార్టీల ను ఐక్యం చేసి రోడ్ల సమస్య మీద పోరాటం ఉధృతం చేస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఎం అనంతసాగరం కార్యదర్శి జక్రయ్య, సిపిఎం పార్టీ సభ్యులు ఫక్రూసా,నాగులూరు వెంకటేష్, సందాని,లక్ష్మయ్య, నరసింహులు మరియు ఆటో కార్మిక సంఘం CITU అనంతసాగరం మండల అధ్యక్షులు నాయబ్ జానీ, కార్యదర్శి మస్తాన్,ఆటో కార్మికులు పాల్గొన్నారు.

# వొకేషనల్ కళాశాల లో జ్యోతి రావు పూలే వర్ధంతి



కర్నూలు నవంబర్ 28 ( వుదయం పత్రిక ప్రతినిధి ): కర్నూలు, బి క్యాంప్ ప్రభుత్వ వొకేషనల్ జూనియర్ కళాశాల లో మహాత్మా జ్యోతిరావు పూలే వర్ధంతి కార్యక్రమాన్ని శుక్రవారం నాడు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్. నాగస్వామి నాయక్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో ప్రిన్సిపాల్ మరియు లెక్చరర్స్ జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.ప్రిన్సిపాల్ మాట్లాడుతూ జ్యోతిరావు పూలే భారత సమాజంలో చేసిన సేవలు అమూల్యమైనవి అని, ఆయన విద్య, మహిళా సాధికారత, సామాజిక సమానత్వం కోసం చేసిన పోరాటం ప్రతీ తరానికి మార్గదర్శకమని అన్నారు. విద్య అందరికీ అందుబాటులో ఉండాలనేది పూలే ఆశయం అయినందున విద్యార్థులు ఆయన ఆలోచనలను ఆచరణలో పెట్టాలని పేర్కొన్నారు. కళాశాల లెక్చరర్స్ ప్రసంగిస్తూ జ్యోతిరావు పూలే జీవిత విశేషాలు మరియు సేవలను కొనియాడారు. కార్యక్రమంలో లెక్చరర్స్ చిన్న మల్లేశ్వరుడు, ఉల్లోజి రావు, సుజాత, లక్షి , గిరిజారాణి, శ్రీధర్ మరియు విద్యారినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రజల ఆరోగ్యానికి బాసటగా నిలవడమే ప్రభుత్వ లక్ష్యం

: మంత్రి గొట్టిపాటి

మేదరమెట్ల ,నవంబర్ 28 ( వుదయం పత్రిక ప్రతినిధి ): గ్రామ అభివృద్ధికి అండగా, ప్రజల ఆరోగ్యానికి బాసటగా నిలవడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ అన్నారు. బాపట్ల జిల్లా కొరిసపాడు మండలం పి గుడిపాడు గ్రామంలో పలు అభివృద్ధి పనులను ఆయన శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. గ్రామంలో రూ. 2 కోట్లతో తారు రోడ్లు, మురుగు కాలువల నిర్మాణం చేపట్టనున్నట్లు తెలిపారు. అనంతరం మండల స్థాయి అధికారులతో సమీక్ష నిర్వహించారు. మండలంలో అన్నదాత సుఖీభవ ద్వారా డబ్బులు జమకాని రైతులను గుర్తించి, సరిచేసి ఆ రైతులకు కూడా నగదు జమ అయ్యేలా చూడాలని అధికారులను ఆదేశించారు. అభయహస్తం చెల్లించిన మహిళలకు జగన్ మొండి చేయి చూపించారని పేర్కొన్నారు. రూ. 2వేల కోట్లకుపైగా అభయస్తం నిధులను పక్కదారి పట్టించి మహిళలను మోసం చేశారని విమర్శించారు. అనంతరం నియోజకవర్గంలో అనారోగ్యంతో బాధపడుతున్న పలువురికి ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను మంత్రి పంపిణీ చేశారు. సమస్యలకు సంబంధించిన అర్జీలను స్వయంగా స్వీకరించారు. కార్యక్రమంలో అధికారులు, తెదేపా నాయకులు పాల్గొన్నారు. పాల్గొన్నారు.

### ఫ్లెమింగో ఫెస్టివల్–2026 విజయవంత నిర్వహణకు ఏర్పాట్లు

# తక్షణం ప్రారంభించాలి

★ అధికారులకు జిల్లా కలెక్టర్ డా ఎస్ వెంకటేశ్వర్ ఆదేశాలు



తిరుపతి, నవంబర్ 28, వుదయంప్రతినిధి: తిరుపతి జిల్లా పులికాట్ సరస్సు పరిసర ప్రాంతాల్లో ప్రతి సంవత్సరం జరుగుతున్న ఫ్లెమింగ్ ఫెస్టివల్ నేపథ్యంలో 2026 జనవరిలో నిర్వహించబోయే ఫ్లెమింగ్ ఫెస్టివల్‌ను మరింత శాస్త్రబద్ధంగా, ప్రణాళికాబద్ధంగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ డా ఎస్ వెంకటేశ్వర్ తెలిపారు. ఫ్లెమింగో ఫెస్టివల్‌కు సంబంధించిన మైక్రో ప్లాన్ సిద్ధం చేయడం, తేదీలు ఖరారు చేయడం, కార్యక్రమాలు, పర్యాటక సదుపాయాలు, వేదికల ప్రణాళిక, పులికాట్–నేలపట్టు ప్రాంతాల్లో ఏర్పాట్లపై దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఫ్లెమింగో ఫెస్టివల్‌ను రాష్ట్రంలోని ముఖ్య పర్యాటక ఉత్సవంగా నిలబెట్టే విధంగా సంబంధిత విభాగాలు సమన్వయంతో పనిచేయాలని, అన్ని శాఖలు తమ కార్యాచరణ ప్రణాళికలను సిద్ధం చేసి వెంటనే సమర్పించాలని సూచించారు. అలాగే ఫెస్టివల్ ప్రచారార్థం ప్రోమోషనల్ వీడియో/టీజర్ రూపొందించాలని కూడా సూచించారు. ఫ్లెమింగ్ ఫెస్టివల్–2026ను విజయవంతంగా నిర్వహించేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ సూచించారు. తిరుపతి కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ మరియు చైర్మన్, జిల్లా పర్యాటక మండలి అధ్యక్షతన ఫ్లెమింగో ఫెస్టివల్–2026 నిర్వహణపై ఫారెస్ట్ మరియు జూ క్యూరేటర్ సెల్వం, పర్యాటక శాఖ రీజనల్ డైరెక్టర్ డా.రమణ ప్రసాద్, సూళ్లూరుపేట ఆర్డిఓ కిరణ్మయి, జిల్లా అటవీ శాఖ అధికారి సాయిబాబా, సూళ్లూరుపేట డివిజన్ అటవీ శాఖ అధికారి హారిక, సంబంధిత అధికారులతో ఫ్లెమింగ్ ఫెస్టివల్ నిర్వహణపై జిల్లా పర్యాటక మండలి సమీక్షా సమావేశం జరిగింది. ఈ సమావేశానికి జిల్లా పర్యాటక శాఖ అధికారి జనార్ధన్ రెడ్డి, డ్వామా పిడి శ్రీనివాసప్రసాద్,

సంబంధిత మండలాల తాహసిల్దారులు మున్సిపాలిటీ, రెవెన్యూ, వ్యవసాయ, ఫిషరీస్, డి ఆర్ డి ఎ తదితర శాఖల అధికారులు హాజరయ్యారు.

# తడి–పొడి చెత్త వేర్వేరు చేసి ఇవ్వండి

నగర ప్రజలకు కమిషనర్ పి.విశ్వనాథ్ సూచన



కర్నూలు ,నవంబర్ 28 ( వుదయం పత్రిక ప్రతినిధి ): నగర ప్రజలు తమ గృహాలు, వ్యాపార వాణిజ్య సముదాయాల్లో వెలువడే వ్యర్థాల్లో తడి–పొడి చెత్తా వేర్వేరు చేసి, నగరపాలక సిబ్బందికి ఇవ్వాలని నగరపాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ్ సూచించారు. శుక్రవారం గార్గేయపురం డంప్‌యార్డును ఆయన సందర్శించారు. యంత్రాలు, వర్మికంపోస్టు పిట్స్, కంపోస్టు తయారీ యూనిట్, కుక్కల సంతాన నియంత్రణ కేంద్రం, చెత్త వర్గీకరణ ప్రాంతాలను ఆయన పరిశీలించారు. అదేవిధంగా నెహ్రూ రోడ్డున బిటి రహదారి నిర్మాణ ప్రదేశాన్ని పరిశీలించారు.ప్రతిరోజు తడి పొడి చెత్తను వేరు చేసి డంపు యార్డులో చెత్తను తగ్గించాలని సూచించారు. శునకాలకు ఆహారం, శుభ్రత, వాతావరణం తగ్గట్టు పరిసరాలు వంటి చర్యల్లో నిర్లక్ష్యం చేయోద్దని పేర్కొన్నారు. అభివృద్ధి పనుల్లో నాణ్యత ప్రమాణాలు తప్పనిసరిగా పాటించాలని సూచించారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. డంప్ యార్డుకు చేరుతున్న చెత్తలో పెద్ద మొత్తంలో మిశ్రమ వ్యర్థాలు ఉండడం కారణంగా రీసైక్లింగ్ వ్యవస్థపై భారం పెరుగుతోందని పేర్కొన్నారు. తడి చెత్త వ్యర్థాలతో కూడిన పదార్థాలుగా గుర్తించి రోజూ వేరు చేయాలని, పొడి చెత్తను ప్లాస్టిక్, పేపర్, గ్లాస్ వంటి రీసైక్లింగ్‌కు అనువైన వస్తువులుగా విడిగా ఇవ్వాలని సూచించారు. డంప్ యార్డు వద్ద పొడి చెత్తలోని డబ్బాలు, అట్టముక్కలు, ఇతర వస్తువులను డీఆర్‌సీసీకి తరలించాలన్నారు. తడి చెత్తను గార్గేయపురం డంప్ యార్డులో ఉన్న వర్మికంపోస్టు పిట్స్ ద్వారా సేంద్రీయ ఎరువులుగా మార్చాలన్నారు. సెగ్రిగేషన్ ప్రక్రియను సమర్థవంతంగా నిర్వహించి డంపచ యార్డుకు వెళ్లే చెత్తను పూర్తిస్థాయిలో తగ్గించాలన్నారు. నగరవ్యాప్తంగా ప్రతి డివిజన్‌లో పారిశుధ్య పనులు సక్రమంగా నిర్వహించి కాలనీలను పరిశుభ్రంగా ఉంచాలన్నారు. ప్రతి ఇంటి నుంచి చెత్తను కార్మికులు తప్పకుండా సేకరించి వంద శాతం సెగ్రిగేషన్ చేయాలని ఆదేశించారు. మిశ్రమ చెత్త చేరితే యంత్రాలు పనిచేయడంలో ఇబ్బందులు రావడంతోపాటు పరిశుభ్రత వ్యవస్థ మొత్తం ప్రభావితం అవుతుందని ఆయన చెప్పారు. గృహాల దగ్గరే చెత్త వేరు చేయడం ద్వారా డంప్ యార్డులపై ఒత్తిడి తగ్గి, రీసైక్లింగ్ సామర్థ్యం గణనీయంగా పెరుగుతుందన్నారు. పరిశుభ్రమైన కర్నూలు నిర్మాణంలో ప్రతి పౌరుడూ బాధ్యతతో వ్యవహరించాల్సిన అవసరం ఉందన్నారు. తడి చెత్తా 8 టన్నులు వస్తుందని, మిశ్రమ చెత్తా 250 టన్నుల వరకు ఉత్పత్తి అవుతుందని వెల్లడించారు. గత నెల 20 నుండి ప్రారంభమైన మూడో విడత శునకాల సంతాన నిరోధక చికిత్సలు ఇప్పటికీ 550 అయ్యాయని పేర్కొన్నారు. బహిరంగ ప్రదేశాల్లో ప్రమాదకరమైన వీధి శునకాలను గార్గేయపురం డంప్‌యార్డుకు తరలిస్తున్నట్లు తెలిపారు.

కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ సతీష్ కుమార్ రెడ్డి, కార్యదర్శి నాగరాజు, ఇంచార్జీ ఎస్ఈ శేషసాయి, ఎంఈ మనోహర్ రెడ్డి, ప్రజారోగ్య అధికారి డాక్టర్ నాగశివ ప్రసాద్, ఆర్&డి డిఈఈ ఫినిరాం, డిఈఈ క్రిష్ణలత, వెటర్నరీ డాక్టర్ మల్లన్న, తదితరులు

# ఆదోని మండలాన్ని రెండు మండలాలుగా విభజిస్తూ గెజిట్ నోటిఫికేషన్ విడుదల

ఆదోని, పెద్దహరివాణం మండలాలుగా విభజన

జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి



కర్నూలు,నవంబర్ 28 ( వుదయం పత్రిక ప్రతినిధి ): ఆదోని మండలాన్ని రెండు మండలాలుగా విభజిస్తూ రాష్ట్ర ప్రభుత్వం గెజిట్ నోటిఫికేషన్‌ను జారీ చేసినట్లు జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు..ఆదోని మండలాన్ని ఆదోని, పెద్దహరివాణం మండలాలుగా విభజిస్తూ ప్రభుత్వం జీవో ఆర్ టి. నం.1503 తేదీ 27-11-2025 ద్వారా జారీ చేసిన ఉత్తర్వుల మేరకు గెజిట్ నం. 796 తో నోటిఫికేషన్ జారీ చేసిందన్నారు..ఆదోని హెడ్ క్వార్టర్ గా ఆదోని మండలంలో 29 గ్రామాలు, పెద్దహరివాణం హెడ్ క్వార్టర్ గా పెద్ద హరివాణం మండలంలో 17 రెవెన్యూ గ్రామాలను ప్రతిపాదిస్తూ నోటిఫికేషన్ జారీ చేయడం జరిగిందన్నారు.

ఆదోని మండలంలో ఆదోని, కల్లుబావి, వెంగళాపురం, పర్వతాపురం, మండిగిరి, ఎస్.కొండాపురం, ఇస్వీ, గోనబావి, దిబ్బనకల్లు, నెట్టేకల్లు, ఆరెకల్, బైచిగేరి, సలకలకొండ, విరుపాపురం, దొడ్డనకేరి, సాంబగల్లు, హువ్వనూరు, కపటి, బసరకోడు, చిన్న పెండేకల్లు, బల్లేకల్లు, మాంత్రికి, దెయ్యాలగూడెం, పాండవ గల్లు, కుప్పగల్లు, జాలిమంచి, సుల్తానాపురం, పెసలబండ, పెద్దతుంబళం గ్రామాలు, పెద్దహరివాణం మండలం లో పెద్ద హరివాణం, సంతేకూడ్లురు, యడవల్లి, బలదూరు, చిన్నగోనెహాలు, చిన్నహరివాణం, మదిరె, కడితోట, హానవాళు, జి. హోసళ్లి, బసాపురం, వి.కొండాపురం, నాగనాథనహళ్లి, నారాయణపురం, చాగి, ధణాపురం, గణేకల్లు గ్రామాలతో మండలాల ఏర్పాటును ప్రతిపాదిస్తూ నోటిఫికేషన్ జారీ అయిందన్నారు.ఈ నేపథ్యంలో ప్రజలకు ఏవైనా అభ్యంతరాలు ఉంటే, వాటిని 30 రోజుల లోపు కర్నూలు లో ఉన్న జిల్లా కలెక్టర్ కార్యాలయానికి లిఖితపూర్వకంగా సమర్పించవచ్చని జిల్లా కలెక్టర్ విజ్ఞప్తి చేశారు.

## విమానంలో అయ్యప్ప స్వాముల ఇరుముడులు అనుమతి ఇచ్చినందుకు రామ్మోహన్ నాయుడుకి ధన్యవాదములు చెప్పిన యలమంచిలి



విజయవాడ నవంబర్ 28 (వుదయం ప్రతినిధి ) :- అయ్యప్ప మాల ధారణతో చేసిన స్వాములు తమ దీక్షలు విరమించేందుకు పెద్ద ఎత్తున శబరిమల యాత్రకు తరలి వెళుతున్నందున, విమానాల్లో స్వాములు తమ వెంట ఇరుముడులు తీసుకొని వెళ్లేందుకు అనుమతించాలని యలమంచిలి కిషోర్ స్వామి గతంలో అభిప్రాయపడ్డారు. విమాన ప్రయాణంలో ఇరుముడిని వెంట తీసుకెళ్లేందుకు పౌరవిమానయానశాఖ శుక్రవారం నుంచి అనుమతి వచ్చింది ఇరుముడిని' చెక్ ఇన్' లగేజీగా పంపాలన్న నిబంధనలు ఉపసంహరించారు.. ఈ ప్రత్యేక వెసులుబాటు నేడు శుక్రవారం దినము నుండి జనవరి 20 తేదీ వరకు వర్తిస్తుందని వెల్లడించారు.గతంలో ఈ సమస్య పై కంకిపాడు కు చెందిన సామాజిక కార్యకర్త యలమంచిలి కిషోర్ బాబు విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడుకు పిర్యాదు చేసినందుకు అయ్యప్ప స్వాములు యలమంచిలికి ధన్యవాదములు చెప్పారు...

# కానిస్టేబుల్ అభ్యర్థులకు వెంటనే ట్రైనింగ్ ఇచ్చి జాయినింగ్ ఆర్డర్స్ ఇవ్వాలి .డి వై ఎఫ్ ఐ




కర్నూలు ,నవంబర్ 28 ( వుదయం పత్రిక ప్రతినిధి ): పోలీస్ కానిస్టేబుల్ అభ్యర్థులకు ట్రైనింగ్ ఇచ్చి వెంటనే జాయినింగ్ ఆర్డర్స్ ఇవ్వాలని డివైఎఫ్ఐ జిల్లా కార్యాలయంలో పత్రిక విలేకరుల సమావేశం సందర్భంగా డిమాండ్ చేయడం జరిగింది. ఈ సందర్భంగా డివైఎఫ్ఐ రాష్ట్ర కోశాధికారి నాగేష్ డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి అబ్దుల్లా ఉపాధ్యక్షులు మాట్లాడుతూ 2022 నవంబర్లో నోటిఫికేషన్ వచ్చి 60 రోజులకే ప్రిలిమినరీ పరీక్షలు రాసి తర్వాత వైసీపీ ప్రభుత్వం మెయిన్స్ ఈవెంట్స్ పెట్టకుండా నిర్లక్ష్యం చేయడంతో డివైఎఫ్ఐ గా అనేకసార్లు ఆందోళన చేయడంతో టీడీపీ కూడా ప్రభుత్వం వచ్చాక మెయిన్స్ ఫిజికల్ ఈవెంట్స్ నిర్వహించి రిజల్ట్స్ విడుదల చేశారని కానీ ఇంతవరకు సెలెక్ట్ అయిన అభ్యర్థులకు ట్రైనింగ్ ఇవ్వకుండా జాయినింగ్ ఆర్డర్స్ ఇవ్వకుండా కాలయాపన చేస్తుందని ఇప్పటికే మూడు సంవత్సరాల నుండి అభ్యర్థులు ఇబ్బందులకు గురై టిడిపి కూటమి ప్రభుత్వం మీద ఆశలు పెట్టుకున్నారని కూటమి ప్రభుత్వం వచ్చాక వచ్చాక మెయిన్స్ ఫిజికల్ ఈవెంట్స్ నిర్వహించారని ప్రభుత్వం పైన సానుకూలత ఉందని కానీ ట్రైనింగ్ ఇవ్వకుండా జాయినింగ్ ఆర్డర్స్ ఇవ్వకుండా కాలయాపన చేస్తున్నారని అభ్యర్థులలో నిరసన వ్యక్తం చేస్తున్నారని కాబట్టి వెంటనే రాష్ట్ర ప్రభుత్వం అభ్యర్థులకు ట్రైనింగ్ ఇచ్చి వెంటనే జాయినింగ్ లెటర్ ఇవ్వాలని లేదంటే అభ్యర్థులను కలుపుకొని పెద్ద ఎత్తున పోరాటాలు చేస్తామనేసి ప్రభుత్వానికి హెచ్చరించారు...

## ఐ ఎం ఏ నూతన అధ్యక్షులు డాక్టర్ రామస్వామికి ఆత్మీయ సత్కారం



కావలి, ,నవంబర్ 28 ( వుదయం పత్రిక ప్రతినిధి ):కావలి నూతన ఐఎంఏ అధ్యక్షులుగా ఎంపికైన డాక్టర్ రామస్వామిని పలువురు స్వచ్ఛంద సేవా సంస్థల నిర్వాహకులు ఆత్మీయ సత్కారం చేశారు. శుక్రవారం స్వచ్ఛంద సంస్థల గౌరవ అధ్యక్షులు షేక్ బాష ఆధ్వర్యంలో ప్రముఖ ఆర్థో పెడిక్ వైద్య నిపుణులు, సౌమ్యులు, సేవా తత్పరులు, డాక్టర్ మంచికంటి రామస్వామి, కావలి (ఐ ఎం ఏ )ఇండియన్ మెడికల్ అసోసియేషన్ నూతన అధ్యక్షులు గ ఎన్నికయిన శుభ సందర్భముగ స్వచ్ఛంద సంస్థల నిర్వాహకులు, మర్యాద పూర్వకముగ కలుసుకొని, దుస్సాలువ, పూలమాలతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. వైద్య రంగంలో రాణిస్తు సేవాభావంలో మంచి గుర్తింపు పొందు తున్నారని, ఇప్పటి నుండి కావలి ఇండియన్ మెడికల్ అసోసియేషన్ అధ్యక్షులుగ కూడ రాణిస్తూ మరెన్నో సేవలు అందిస్తు, మంచి పేరు ప్రఖ్యాతులు కైవసం చేసుకోవాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో మీకోసం సేవాసంస్థ రాయపాటి దిలీప్ కుమార్, వాయిస్ అఫ్ ముస్లిం మైనారిటీ మొఘల్ సలీం బేగ్, రత్నమ్మ ఫౌండేషన్ ఎంవీ ప్రసాద్ రావు, ఆపద్బాంధవ సేవా ట్రస్ట్ దామ మధుసూదన్ రావు, సంయుక్త సేవా సంస్థ సురేంద్ర, టైమ్ టు హెల్ప్ నంది పాటి రమేష్, హ్యాపీ సేవా సంస్థ సయ్యద్ ఘని బాష, విశ్రాంత ఉప తాసీల్దార్ మొఘల్ శిరాజ్ బేగ్, విశ్రాంత ప్రధానోపాధ్యాయులు యం అజిత్ బాబు, విశ్రాంత లైబ్రేరియన్ చెవూరు ప్రభయ్య, యం నాగరాజు, బాబ్జి, తదితరులు పాల్గొన్నారు

## చిన్నారులకు క్రిస్మస్ గిఫ్ట్ బాక్స్ పంపిణీ చేసిన ఎడ్వర్డ్



ఆత్మకూరు చీరాల ,నవంబర్ 28 ( వుదయం పత్రిక ప్రతినిధి ):ఆత్మకూరు పట్టణానికి చెందిన ఎడ్డమ్మ క్రిస్టియన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆ సంస్థ చైర్మన్ ఎడ్వర్డ్ క్రిస్మస్ పర్వదినాన్ని పురస్కరించుకొని చిన్నారులకు క్రిస్మస్ బహుమతులను అందజేశారు.ముత్తుకూరు మండలం దేవర దిబ్బ మరియు కాకుపల్లి గ్రామాలలో గల గిరిజన కాలనీలో గల పేద పిల్లలకు గ్రామీణ ప్రాంతాల్లో నివసిస్తున్న పేద మరియు నిరుపేద చిన్నారులకు గిఫ్ట్ బాక్స్‌ల పంపిణీ చేయడమైనది గత 17 సంవత్సరాలుగా ఎడ్నమ్మ మెమోరియల్ క్రిస్టియన్ ఫౌండేషన్ ఆత్మకూరు వారి ఆధ్వర్యంలో నిరంతరంగా సేవా కార్యక్రమాలు చేపడుతూ, పేద ప్రజల సంక్షేమానికి పాటుపడుతూ ముఖ్యంగా పండుగల సందర్భంగా చిన్నారుల ముఖాల్లో చిరునవ్వులు తీసుకొచ్చేందుకు ప్రత్యేకంగా కృషి చేస్తున్నామని ఆ సంస్థ చైర్మన్ అఆ సంస్థ చైర్మన్ ఎడ్వర్డ్ తెలిపారు. యధావిధి కార్యక్రమంలో భాగంగా ఈ సంవత్సరం కూడా అదే ఉద్దేశంతో పేద కుటుంబాలకు చెందిన చిన్నారులకు గిఫ్ట్ బాక్స్‌లు, బిస్కెట్లు, చాక్లెట్లు, బొమ్మలు ఆట వస్తువులు సాధారణ ఉపయోగిత వస్తువులు అందించనున్నట్లు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పాస్టర్ జాషువా డానియల్ పాస్టర్ కరుణాకర్ బాబు బ్రదర్ డ్యానీ బాబు బ్రదర్ రవి పాల్గొన్నారు

### మహాత్మ జ్యోతిరావు పూలే వర్ధంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించిన బహుజన సమాజ్ పార్టీ నాయకులు



నెల్లూరు నవంబరు 28 వుదయం ప్రతినిధి మహాత్మ జ్యోతిరావు పూలే వర్ధంతి సందర్భంగా బహుజన సమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షుడు బి. శ్రీరామ్ ఆధ్వర్యంలో ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఆయనకు ఘనంగా నివాళులు అర్పించడం జరిగినది. అలాగే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 50 శాతం రిజర్వేషన్లు కూటమి ప్రభుత్వం అమలు చేయాలని పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగినది. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బీఎస్పీ రాష్ట్ర ఉపాధ్యక్షులు జానకి ప్రసాద్ గారు. బీఎస్పీ రాష్ట్ర మహిళ కన్వీనర్ క్రాకుటూరు పుష్పాంజలి గారు . పాల్గొని కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడడం జరిగినది.అదేవిధంగా ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి కడెంపాటి అశోక్ . జిల్లా అడ్వైజర్ టీ. కృష్ణ గారు . రూరల్ నియోజకవర్గ అధ్యక్షులు ఇండ్ల శివయ్య .రూరల్ నియోజకవర్గ కన్వీనర్ తాటిపర్తి పెంచల ప్రసాద్. రూరల్ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి తాటిపర్తి బద్రి. కోవూరు నియోజకవర్గ అధ్యక్షులు కడింపాటి అనిల్. మరియు బీఎస్పీ నాయకులు . చిరమణ సుధాకర్ ఇనమాల చెంగళరావు గ. కీర్మని అబ్దుల్ గని . ఎల్లు శ్రీనివాసులు . మరియు తదితరులు పాల్గొన్నారు.

# బడుగుల ఆశాజ్యోతి మహాత్మా జ్యోతిరావు పూలే



ఎమ్మెల్యే మద్దులూరి మాల కొండయ్య

చీరాల ,నవంబర్ 28 ( వుదయం పత్రిక ప్రతినిధి ):బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి మహాత్మా జ్యోతిరావు పూలే అని శాసనసభ్యులు మద్దులూరి మాలకొండయ్య అన్నారు. శుక్రవారం పూలే 135వ వర్ధంతి పురస్కరించుకొని స్థానిక గడియార స్తంభం సెంటర్లోని పూలే విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించిన సందర్భంలో ఎమ్మెల్యే మాట్లాడారు. మానవ జాతి వున్నంతవరకు ఆదర్శమూర్తిగా మహాత్మా జ్యోతిరావు పూలే పేరు నిలిచిపోతుందని పేర్కొన్నారు.బడుగు ప్రజల అభ్యున్నతి తో పాటు, మహిళల విద్య కై కృషి చేసిన మహనీయుడు జ్యోతిరావు పూలే అని కొనియాడారు. పూలే ఆశయాల మేరకు పేద ప్రజల అభ్యున్నతికై అందరం పాటుపడాలని సూచించారు. ఈనాటి కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ కౌతరపు జనార్ధన్, మున్సిపల్ చైర్మన్ మించాలా సాంబ శివరావు, చీరాల తెలుగుదేశం పార్టీ పట్టణ అధ్యక్షులు దోగుపర్తి వెంకట సురేష్, పార్టీ సీనియర్ నాయకులు గుదంటి చంద్రమౌళి, వివిధ హోదాల్లోని కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

Printed, Published & Owned by **SIRIKONDA MARIA,** Printed at Sai Sree Offset Printers, # 7-17-166, 3rd line, Srinagar, Guntur - 522002 and Published from : H. No. 25-17-343/18, 60 Feet Road, Srinivasa Thota, Guntur - 522004, Andhra Pradesh. Editor : **SIRIKONDA MARIA, RNI No. APTEL/2014/57702.** E-mail : voodayam2007@gmail.com Cell : 9247698676.